ఈసీ అఫిడవిట్ మోసపూరితం

ఆ సంస్థకే నష్టం చేకూర్చేలా ఉంది : కాంగ్రెస్

న్యూఢిల్లీ : ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై సుప్రీంకోర్టులో ఎన్నికల సంఘం దాఖలు చేసిన అఫిడవిట్‌ను కాంగ్రెస్ తీవ్రంగా తప్పుబట్టింది. ఆ వివరణలో వాస్తవాలను వక్రీకరించే ప్రయత్నం కనిపిస్తోందని తెలిపింది. ఇది ఎన్నికల సంఘం విశ్వసనీయతకే నష్టం కలిగిస్తుందని పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ విమర్శించారు. ఆ అఫిడవిట్ మోసపూరితంగా ఉందని, పరస్పర విరుద్ధమైన వాదనలతో కూడుకున్నదని ఆరోపించారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 2లో

TARAJYOTHI TELUGU DAILY

తారాజ్యోతి

తెలుగుదిన పత్రిక

చీఫ్ ఎడిటర్ : డాక్టర్ జె.బి.ఎల్

బుధవారం, అక్టోబర్ 28, 2026 | సంపుటి - 21 | సంచిక 16 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

ఆర్నబ్ తుఫాన్ వేళ.. రాష్ట్ర ప్రజలకు

సీఎం చంద్రబాబు కీలక సూచనలు

అమరావతి : బంగాళాఖాతంలో ఏర్పడిన 'ఆర్నబ్' తీవ్ర రూపం దాల్చిన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రస్తుత పరిస్థితులను సమీక్షించారు. అనంతరం తుఫాన్ సన్నద్ధతపై ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాను తీవ్ర రూపం దాల్చిందని, దీంతో తీర ప్రాంత ప్రభావిత జిల్లాలకు హెచ్చరికలు జారీ చేశామని తెలిపారు. 'రేపు ఉదయం (సుమారు 8 నుంచి 9 గంటల మధ్య) కోనసీమ - కాకినాడ - యానం మధ్య 'ఆర్నబ్' తీరం దాటే అవకాశముంది. తీరం దాటే సమయంలో గంటకు 140 నుంచి 160 కి.మీ, గరిష్ఠంగా 180 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయి. పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, కోనసీమ, కాకినాడ, విశాఖ, శ్రీకాకుళం జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు నమోదవుతాయి. కాకినాడ, కోనసీమ,

సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేసే వరకు

మా పోరాటం ఆగదు

జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేసే వరకు లేదా ప్రధాని మోదీ ఆయన్ను సీఈసీ పదవి నుంచి తొలగించే వరకు ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు తమ నిరసనలను ఆపబోవని లోక్‌సభలో విపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. దేశంలో కోట్లాది మంది ప్రజలు తమ ఓటు హక్కును కోల్పోతున్నారని ఆరోపించారు. తాము చాలా కాలంగా ఓట్ చోరీ అంశాన్ని లేవనెత్తుతున్నామని అన్నారు. అయితే ఇప్పుడు అత్యున్నత స్థాయిలో ఓట్లు చోరీ అవుతున్నాయని యావత్ దేశం అర్థం చేసుకోవడం ప్రారంభించిందని తెలిపారు. దేశ రాజధానిలోని త్రిలోక్‌పురిలో జరిగిన జన్ సున్వాయి కార్యక్రమంలో పాల్గొన్న రాహుల్ ఈ మేరకు వ్యాఖ్యానించారు. 2లో

వినోదం ముఖ్యమా..

ప్రాణం ముఖ్యమా

యువత అప్రమత్తంగా ఉండాలి: సజ్జనార్

ఇయర్‌ఫోన్స్ వాడకంపై సజ్జనార్ హెచ్చరికలు

హైదరాబాద్‌లో ఇటీవల ఓ విషాదకరమైన ఘటన జరిగింది. చెవిలో ఇయర్?ఫోన్లు పెట్టుకొని, రైలు పట్టాల వెంట నడుచుకుంటూ వెళ్తున్న వ్యక్తిని రైలు ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆ వ్యక్తి దుర్మరణం చెందాడు. ఇయర్‌ఫోన్లు పెట్టుకొని, చుట్టూ ఏం జరుగుతుందో ఏమాత్రం గమనించని ఆ వ్యక్తి రైలు ప్రమాదానికి బలైపోయాడు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోను హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీపీ సజ్జనర్ ఎక్స్? వేదికగా షేర్? చేస్తూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇయర్ ఫోన్లు వినోదాన్ని ఇస్తున్నాయా? 'మీ ప్రాణం కంటే ఒక ఫోన్ కాల్ ముఖ్యమా? ఇంట్లో మీ కోసం ఎదురుచూస్తున్న కుటుంబ సభ్యుల కంటే పాటలే అంత ముఖ్యమా?' అని సోషల్? మీడియా వేదికగా ప్రజలను ప్రశ్నించారు. ఆధునికత పేరుతో వినియోగించే ఇయర్‌ఫోన్లు నిజంగా వినోదాన్ని ఇస్తున్నాయా? లేక అవే ప్రమాదాన్ని, మరణాన్ని కూడా వినపడనీయకుండా చేసి ప్రాణాలను తీసేస్తున్నాయా అని సజ్జనార్ ప్రశ్నించారు. అందుకే ఇలాంటి ఘోర ప్రమాదాలు 'ఫోన్ కాల్‌లో మునిగిపోయి, బయటి ప్రపంచంతో సంబంధం లేకుండా రైలు పట్టాల వెంబడి 2లో

ఆయిల్‌పామ్ సాగు విస్తరణ లక్ష్యంగా

కంపెనీలు పనిచేయాలి

- మంత్రి తుమ్మలను కలిసిన గోద్రెజ్ కంపెనీ ప్రతినిధులు
- అంజనాపురం ఆయిల్‌పామ్ యూనిట్‌కు అదనపు ప్రోత్సాహక ప్యాకేజీ మంజూరుకు విజ్ఞప్తి
- 6వ తరం హైబ్రిడ్ ఆయిల్‌పామ్ సీడ్ గార్డెన్ కోసం మరో 35 ఎకరాల భూమి కేటాయించాలని కోరిన ప్రతినిధులు
- ఆయిల్‌పామ్ సాగు లక్ష్యాన్ని రెట్టింపు చేసి, రైతులకు నాణ్యమైన మొక్కలు అందించాలని మంత్రి సూచన

హైదరాబాద్ : తెలంగాణలో ఆయిల్‌పామ్ సాగు విస్తరణకు, రైతులకు నాణ్యమైన మొక్కలు అందించేలా కంపెనీలు పనిచేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం సచివాలయంలో గోద్రెజ్ కంపెనీ ప్రతినిధులు మంత్రిని కలిసి ఆయిల్‌పామ్ పరిశ్రమ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై విజ్ఞప్తులు చేశారు. ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం అంజనాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన సమీకృత ఆయిల్‌పామ్ యూనిట్‌కు, ఇప్పటికే అమలులో ఉన్న తెలంగాణ ఆహార శుద్ధి మరియు పరిరక్షణ విధానం, తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి మరియు పారిశ్రామికవేత్తల ప్రోత్సాహక విధానం కింద లభించే ప్రయోజనాలకు అదనంగా ప్రత్యేక ప్రోత్సాహక ప్యాకేజీ మంజూరుకు చొరవ తీసుకోవాలని ప్రతినిధులు మంత్రిని కోరారు. మిగతా 2లో

సాంకేతిక రంగంలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలి

సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంలో సరికొత్త ఆలోచనలు, అపారమైన ఆత్మవిశ్వాసంతో భారత్ ముందడుగు వేస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఢిల్లీలోని భారత్ మండపం వేదికగా 'ఎమర్జింగ్ సైన్స్, టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ కాంక్లేవ్‌ను ఆయన ప్రారంభించారు. భవిష్యత్ అవసరాలకు తగ్గట్లుగా కొత్త సాంకేతికతను సృష్టించడమే కాకుండా, ప్రపంచానికి దిశానిర్దేశం చేసే స్థాయికి భారత్ ఎదగాలని ప్రధాని ఆకాంక్షించారు. కీలకమైన టెక్నాలజీల్లో స్వయం సమృద్ధి సాధించాల్సిన అవసరం ఉందన్నారు. నేడు వివిధ రంగాల్లో భారత్ సాధిస్తున్న విజయాలు అపూర్వమన్న మోదీ, మేడ్ ఇన్ ఇండియా చిప్స్ మొదటి షిప్‌మెంట్లు 2లో

బీసీ సంక్షేమ శాఖ పథకాల అమలులో

పారదర్శకత, వేగం పెంచాలి

38 ఆత్మగౌరవ భవనాల జీవోల ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలి

- డిసెంబర్ 9న లబ్ధిదారులకు కుట్టు మిషన్లు అందించేలా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలి
- తెలంగాణ మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలల సొంత భవనాలకు స్థల సేకరణ పూర్తి చేయాలి
- బీసీ స్టడీ సర్కిల్ లో కమిటీ నివేదిక ఆధారంగా నూతన సంస్కరణలు అమలు చేయాలి
- బీసీ సంక్షేమ శాఖ సమీక్షా సమావేశంలో అధికారులకు మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలు

ఎల్‌నినో ప్రభావంతో అన్ని ప్రాజెక్టులు

ఎండిపోయే ప్రమాదం

900 గ్రామాల్లో భూ సర్వే : మంత్రి పొంగులేటి

సంగారెడ్డి : ఎల్‌నినో ప్రభావంతో రాబోయే రోజుల్లో అన్ని ప్రాజెక్టులు ఎండిపోయే ప్రమాదం ఉందని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రైతులు చాలా అనుభవజ్ఞులని.. ఈ కరువుపై దృష్టి పెట్టి రెండో పంటను వేయొద్దని కోరారు. ప్రతిపక్షాలు కూడా ఉన్న వాస్తవాన్ని అన్నదాతలకు చెబితే బాగుంటుందని పేర్కొన్నారు. మంగళవారం సంగారెడ్డిలో మంత్రులు పొంగులేటి, దామోదర రాజనర్సింహ, వివేక్ వెంకటస్వామి పర్యటించారు. ఈ సందర్భంగా సంగారెడ్డిలోని జడ్పీ హాల్లో ఉమ్మడి మెదక్ జిల్లా సమీక్షా సమావేశం నిర్వహించారు. మిగతా 2లో

హైదరాబాద్ : సచివాలయంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బీసీ సంక్షేమ శాఖపై సమీక్షా సమావేశం నిర్వహించారు. బీసీ సంక్షేమ శాఖ పరిధిలో అమలవుతున్న పథకాలు, గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, ఆత్మగౌరవ భవనాలు, నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ, బీసీ వర్గాలకు స్వయం ఉపాధి అవకాశాల కల్పన తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు. మహాత్మా జ్యోతిబా పూలే విదేశీ విద్యా నిధి పథకం అమలుపై మంత్రి సమీక్షించారు. ఈ పథకం ద్వారా అర్హులైన మెరిట్ విద్యార్థులకు పూర్తి పారదర్శకతతో పెండింగ్ లేకుండా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచనల మేరకు 38 ఆత్మగౌరవ భవనాలకు సంబంధించిన జీవోల ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. బీసీ మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపరిచే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇంటింటా కుట్టు మిషన్ల పథకం అమలుపై మంత్రి సమీక్షించారు. మిగతా 2లో

ఈసీ అఫిడవిట్ మోసపూరితం

మరోవైపునవంబర్ 1న ఢిల్లీలోని రాంలీలా మైదానంలో నిర్వహించనున్న ఇండియా కూటమి ర్యాలీకి అనుమతి ఉపసంహరించలేదని పోలీసులు స్పష్టం చేశారు. ఓటర్ల నమోదు కోసం ఉపయోగించే ఫారం-6లో ఎలాంటి మార్పులూ చేయలేదని ఎన్నికల సంఘం తన అఫిడవిట్‌లో పేర్కొంది. అయితే, ఫారంతోపాటు జతచేసిన కొత్త డిక్లరేషన్ విషయంలో ఈసీ తన వైఖరిని మార్చుకుంటోందని జైరాం రమేశ్ ఆరోపించారు. ఆ డిక్లరేషన్‌ను తప్పనిసరిగా పూర్తి చేయనిదే ఆన్‌లైన్‌లో ఫారం-6 సమర్పించడం సాధ్యం కాదని పేర్కొన్నారు. 1960 నాటి ఓటర్ల నమోదు నిబంధనలను ఎన్నికల సంఘం ఉల్లంఘించిందని ఆరోపించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆరోపించారు. ఎస్ఐఆర్‌కు సంబంధించిన కీలక ఉత్తర్వులపై మిగతా ఇద్దరు ఎన్నికల కమిషనర్లు అభ్యంతరాలు వ్యక్తం చేసినప్పటికీ వాటిని పట్టించుకోలేదని పేర్కొన్నారు. ఓటర్ల జాబితాల నిర్వహణలో ఈసీనెట్ వ్యవస్థ ద్వారా అధికారాలను కేంద్రీకరించి, ఎన్నికల నమోదు అధికారులు (ఈఆర్ఓలు) తీసుకున్న నిర్ణయాలను పక్కనపెడుతున్నారని జైరాం రమేశ్ ఆరోపించారు. గోవా, బెంగాల్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ వంటి రాష్ట్రాల్లో ఈఆర్ఓల నిర్ణయాలను అధిగమించిన ఘటనలు వెలుగులోకి వచ్చాయని పేర్కొన్నారు. ఎన్నికల సంఘం ఐటీ విభాగం పనితీరుపైనా ఆయన విమర్శలు చేశారు. ఈ విభాగం పారదర్శకంగా వ్యవహరించడం లేదని, తన పరిధిని దాటి నిర్ణయాలు తీసుకుంటోందని కమిషనర్లు గతంలో ఆందోళన వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఈసీనెట్, ఐటీ విభాగం పనితీరుపై కేబినెట్ కార్యదర్శికి కూడా లేఖ రాసినట్లు పేర్కొన్నారు. పిటిషన్లను కొట్టివేయాలని ఈసీ విజ్ఞప్తి.. ఎస్ఐఆర్ ప్రక్రియలో అక్రమాలు జరుగుతున్నాయన్న ఆరోపణలను కాంగ్రెస్ ప్రస్తావించగా, ఎన్నికల సంఘం వాటిని తోసిపుచ్చింది. పిటిషన్లు అపోహలపై ఆధారపడ్డాయని, ఒక వార్తాపత్రిక కథనాన్ని ఆధారంగా చేసుకుని సంస్థపై ఆరోపణలు చేయడం సమంజసం కాదని పేర్కొంది. ఈ పిటిషన్లను ప్రాథమిక దశలోనే కొట్టివేయాలని సుప్రీంకోర్టును కోరింది. ర్యాలీకి అనుమతి ఉపసంహరించలేదు.. ఇదిలా ఉండగా, రాంలీలా మైదానంలో ఇండియా కూటమి నిర్వహించనున్న ర్యాలీకి అనుమతి ఉపసంహరించారన్న ఆరోపణలను ఢిల్లీ పోలీసులు ఖండించారు. శాంతిభద్రతల పరిరక్షణ కోణంలో ఎన్ఓసీ జారీ చేసినట్లు వెల్లడించారు. అయితే మైదానానికి సంబంధించిన అధికారుల నుంచి ముందస్తు అనుమతి పొందడంతో పాటు నిర్దేశించిన నిబంధనలను పాటించాలని స్పష్టం చేశారు. అక్టోబర్ 17న కాంగ్రెస్ నేత మనీశ్ ఛత్రత్ పంపిన లేఖ ప్రకారం నవంబర్ 1న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ర్యాలీ నిర్వహించేందుకు అనుమతికి సంబంధించిన ప్రక్రియ చేపట్టారు. ర్యాలీ ప్రాంగణంలో కీలక ప్రాంతాల్లో హైడెఫినిషన్ సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయడం, పర్యవేక్షణ కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం, తాగునీరు, మహిళలకు ప్రత్యేక మరుగుదొడ్లు కల్పించడం వంటి నిబంధనలు విధించారు. ర్యాలీ భద్రత కోసం సుమారు 3,500 మంది పోలీసులను మోహరించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఢిల్లీ పోలీసులు తెలిపారు. ప్రాంగణాన్ని 14 జోన్లుగా విభజించి, సీసీటీవీ కెమెరాలు, బాడీ కెమెరాలు, నిఘా వాహనాలతో పర్యవేక్షించనున్నట్లు వెల్లడించారు. రిజర్వ్ బలగాలకు చెందిన 10 కంపెనీలను కూడా సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఎల్‌నినో ప్రభావంతో అన్ని ప్రాజెక్టులు ఎండిపోయే ప్రమాదం

ఈ సమావేశంలో మంత్రులు, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల కలెక్టర్లు, ఎంపీ రఘునందన్ రావు, ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడారు. ధరణిని బంగాళాఖాతంలో వేసి భూ భారతిని తీసుకువచ్చామని వెల్లడించారు. 125 ఏళ్ల క్రితం పూర్తి భూ సర్వే జరిగిందని.. మళ్లీ ఇప్పుడు భూములు రీ సర్వే చేస్తున్నామని మంత్రి పొంగులేటి వివరించారు. 380 గ్రామాల్లో ఇప్పటివరకు పూర్తిగా భూ సర్వే పూర్తి అయిందని తెలిపారు. సర్వే పూర్తయిన గ్రామాల్లో వారికి భూమి హక్కు పత్రాలు ఇచ్చామని స్పష్టం చేశారు. 900 గ్రామాల్లో భూ సర్వే చివరి దశకు వచ్చిందని ప్రస్తావించారు. ఏడాదిన్నరలోపు తెలంగాణలో ఈ భూ సర్వే పూర్తవుతుందని చెప్పుకొచ్చారు. వివాదరహితమైన భూములను రాబోయే తరానికి అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఉద్ఘాటించారు. ఆధార్ ఎలా ఉందో భూధార్ అలా ఉండబోతుందని చెప్పారు. కేంద్రం నుంచి నిధులు రావడం ఆలస్యం.. గ్రామీణ ప్రాంతాల్లో కట్టుకునే ఇళ్లకు కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు రావడం ఆలస్యమైందని మంత్రి పొంగులేటి అన్నారు. తాజాగా కేంద్రం 2 లక్షల ఇళ్లను మంజూరు చేసిందని తెలిపారు. కేసీఆర్ హయాంలో కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు బొమ్మలకు మాత్రమే పరిమితం అయ్యాయని విమర్శించారు. తమది ప్రజాప్రభుత్వమని.. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడికి రక్షణ ఉంటుందని వ్యాఖ్యానించారు. రేపు (బుధవారం) అఖిలపక్ష సమావేశం జరగుతుందని వెల్లడించారు. అఖిలపక్షంతో కలిసి కేంద్ర ప్రభుత్వ పెద్దలను త్వరలోనే కలుస్తామని తెలిపారు. తెలంగాణకు రావాల్సిన నిధులపై ప్రతిపక్షాలను తీసుకుని ఢిల్లీకి వెళ్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు.

లోక్‌తంత్ర బచావో? అరాచకత హటావో

నవంబర్ 2న షా మహాపాదయాత్ర

హైదరాబాద్, అక్టోబకరు 27 : దేశంలో ఎన్నికల వ్యవస్థ విశ్వసనీయతపై రాజకీయ రగడ కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఎన్నికల సంఘం పనితీరును తప్పుపడుతూ కాంగ్రెస్ సారథ్యంలోని 'ఇండీ' కూటమి దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడుతోంది. ఈ నేపథ్యంలో, అధికార బీజేపీ దూకుడు పెంచింది. విపక్షాలు లేవనెత్తుతున్న ఆరోపణలను ప్రజల్లో ఎండగట్టడమే కాకుండా, వాటి వెనుక ఉన్న రాజకీయ ప్రయోజనాలను తిప్పికొట్టేందుకు బీజేపీ అధిష్ఠానం కార్యాచరణ ప్రకటించింది. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా ప్రతిఘటన ర్యాలీలు, సభలు నిర్వహించాలని నిర్ణయించింది.బీజేపీ రూపొందించిన దేశవ్యాప్త ఆందోళనల్లో హైదరాబాద్ కూడా భాగం కానుంది. నవంబర్ 2న నగరంలోని చారిత్రక ట్యాంక్ బండ్ పరిసరాల్లో భారీ 'మహా పాదయాత్ర' చేపట్టేందుకు రాష్ట్ర బీజేపీ సన్నాహాలు చేస్తోంది. "లోక్‌తంత్ర బచావో ? అరాచకత హటావో" అనే నినాదంతో సాగే ఈ పాదయాత్రకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్వయంగా హాజరుకానున్నారు. కేంద్ర నాయకత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ రావడంతో రాష్ట్ర బీజేపీ నాయకత్వం ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది.కేంద్రంలో అధికారం, సంస్థాగత బలం ఉన్న బీజేపీ.. విపక్షాలు లేవనెత్తే అంశాలను తిప్పికొట్టడంలో అమిత్ షా శైలి భిన్నంగా ఉంటుంది. ప్రత్యర్థులు రాజ్యాంగ సంస్థలపై దాడి చేస్తున్నారని ఆరోపించడం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థల రక్షణ పేరిట ప్రజల్లో సానుభూతిని కూడగట్టడం బీజేపీ ప్రధాన వ్యూహం. ఈ పాదయాత్ర ద్వారా కాంగ్రెస్, ఇతర మిత్రపక్షాల ఆరోపణలు ఎన్నికల్లో ఓటమి భయంతో చేస్తున్నవేనని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని బీజేపీ భావిస్తోంది.ట్యాంక్ బండ్ పరిసరాల్లో జరిగే ఈ మహా పాదయాత్రకు కనీసం లక్ష మంది కార్యకర్తలు, మద్దతుదారులను సమీకరించాలని హైకమాండ్ రాష్ట్ర శాఖకు స్పష్టమైన టార్గెట్ విధించింది. తెలంగాణ రాజకీయ సమీకరణల నేపథ్యంలో ఈ జన సమీకరణ బీజేపీకి ఒక లిట్మస్ టెస్ట్ లాంటిది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా, ప్రాంతీయంగా తన ఉనికిని బలోపేతం చేసుకోవడానికి బీజేపీకి ఇదొక శక్తివంతమైన వేదిక కానుంది.ఈ భారీ సమీకరణ ద్వారా అటు జాతీయ స్థాయిలో విపక్షాల కూటమికి గట్టి సందేశం పంపడంతో పాటు, ఇటు రాష్ట్ర స్థాయిలో అధికార కాంగ్రెస్‌పై ఒత్తిడి పెంచవచ్చని బీజేపీ వ్యూహకర్తలు అంచనా వేస్తున్నారు. హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ వంటి కీలక ప్రాంతంలో లక్ష మందితో ప్రదర్శన నిర్వహించడం ద్వారా రాజకీయ మైలేజ్ సాధించవచ్చని పార్టీ భావిస్తోంది. ఇందుకోసం గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు చుట్టుపక్కల జిల్లాల శ్రేణులను సమాయత్తం చేసేందుకు కార్యాచరణ మొదలైంది.ఎన్నికల సంఘం స్వయంప్రతిపత్తిపై విపక్షాలు చేస్తున్న ఆందోళనలు కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయి నిరసనలుగా మారుతుండటంతో, బీజేపీ కూడా ధీటుగా బదులిచ్చేందుకే సిద్ధమైంది. విపక్షాల విమర్శలను రక్షణాత్మక ధోరణిలో కాకుండా, దూకుడైన ఎదురుదాడితో ఎదుర్కోవాలన్నదే అమిత్ షా రాక వెనుక ఉన్న అసలు ఉద్దేశం. మొత్తంగా, ఎన్నికల కమిషన్ అంశం చుట్టూ దేశవ్యాప్తంగా మొదలైన ఈ రాజకీయ ఘర్షణ కేవలం ఢిల్లీకే పరిమితం కాకుండా రాష్ట్రాల రాజధానులకు పాకింది

ఆయిల్‌పామ్ సాగు విస్తరణ లక్ష్యంగా కంపెనీలు పనిచేయాలి

అదేవిధంగా యూనిట్‌కు అవసరమైన రహదారి విస్తరణ పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, ఆరవ తరం హైబ్రిడ్ ఆయిల్‌పామ్ విత్తనాల ఉత్పత్తి కోసం భారతదేశంలోనే మొట్టమొదటి సీడ్ గార్డెన్‌ను ఏర్పాటు చేసేందుకు అదనంగా 35 ఎకరాల భూమిని కేటాయించాలని కోరారు. ఆధునిక ఆయిల్‌పామ్ మిల్లును ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో కంపెనీకి అదనపు జిల్లాలను కేటాయించాలని, ఆయిల్‌పామ్ గెలల ధరలను నిర్ణయించే సమయంలో కంపెనీల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. ఈ అంశాలపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సానుకూలంగా స్పందించారు. అంజనాపురం ఆయిల్‌పామ్ యూనిట్‌కు సంబంధించిన రహదారి విస్తరణ, భూమి కేటాయింపు తదితర అంశాలపై ఖమ్మం జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఇప్పటికే ఆయిల్‌పామ్ సాగు చేపడుతున్న జిల్లాల్లో సాగు లక్ష్యాలను రెట్టింపు చేసి, నిర్దేశించిన లక్ష్యాలను సాధించేలా పనిచేయాలని కంపెనీ ప్రతినిధులకు సూచించారు. ఆయిల్‌పామ్ సాగు విస్తరణతో పాటు రైతులకు నాణ్యమైన మొక్కలను అందించడం అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు. రైతులకు అధిక దిగుబడినిచ్చే నాణ్యమైన మొక్కలు, షార్ట్ వెరైటీ మొక్కలను అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగు అభివృద్ధికి నాణ్యమైన విత్తనాల ఉత్పత్తి కీలకమని పేర్కొన్న మంత్రి, దేశంలోనే మొట్టమొదటి సీడ్ గార్డెన్ ఏర్పాటు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కంపెనీ ప్రతినిధులకు సూచించారు. రాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగు విస్తరణకు ప్రభుత్వం, కంపెనీలు సమన్వయంతో పనిచేస్తూ రైతులకు మరింత ప్రయోజనం చేకూర్చాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆకాంక్షించారు. ఈ సమావేశంలో ఆయిల్ ఫెడ్ ఎండి యాస్మిన్ బాషా, గోద్రెజ్ అగ్రోవెట్ లిమిటెడ్ ఎండి, సీఈఓ సునిల్ కటారియా, గ్రూప్ హెడ్ కార్పోరేట్ అఫైర్స్ రాకేష్ స్వామి, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ శాఖ పథకాల అమలులో పారదర్శకత, వేగం పెంచాలి

ఈ పథకానికి మహిళల నుంచి మంచి స్పందన లభించిందని, సుమారు 4.80 లక్షల దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. నియోజకవర్గానికి వెయ్యి మంది చొప్పున మొత్తం 1.90 లక్షల మంది మహిళలకు లబ్ధి చేకూర్చేలా ప్రణాళిక రూపొందించినట్లు పేర్కొన్నారు. డిసెంబర్ 9న లబ్ధిదారులకు కుట్టు మిషన్లు అందించేలా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని, టెండర్ ప్రక్రియతో పాటు ఇతర అవసరమైన పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. రాజీవ్ యువ వికాసం పథకం కింద వచ్చిన దరఖాస్తుల వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ పథకం ద్వారా లబ్ధి పొందే వారిలో బీసీలకు తగిన ప్రాధాన్యత కల్పించే అంశంపై ప్రభుత్వంతో చర్చిస్తామని తెలిపారు. రాష్ట్రంలోని 327 మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలల్లో ఆర్సీవోలు పర్యటించి మౌలిక సదుపాయాలు, సిబ్బంది, విద్యార్థుల సంఖ్య, ఖాళీలు, సొంత భవనాల స్థితిగతులు తదితర అంశాలపై నివేదికలు అందించినట్లు మంత్రి తెలిపారు. ఈ నివేదికల ఆధారంగా పాఠశాలల్లో ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్రంలోని 327 గురుకుల పాఠశాలల్లో కేవలం 26 పాఠశాలలకు మాత్రమే సొంత భవనాలు ఉండగా, మిగిలిన 301 పాఠశాలలు ప్రైవేట్ భవనాల్లో కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. 37 గురుకులాలకు సొంత స్థలాలు ఉన్నందున వాటిలో భవనాల నిర్మాణానికి అనుమతులు, నిధులు మంజూరు చేసే అంశంపై ప్రభుత్వంతో చర్చిస్తామని తెలిపారు. గురుకులాలకు కూడా సొంత భవనాలు నిర్మించేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. అధికారులు గురుకుల పాఠశాలలను క్రమం తప్పకుండా సందర్శించాలని, జిల్లా కలెక్టర్లు నెలకు ఒక గురుకుల పాఠశాలను సందర్శించి నివేదిక అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గురుకులాలకు అవసరమైన స్థలాల సేకరణను త్వరగా పూర్తి చేయాలని ప్రిన్సిపల్ సెక్రటరీని ఆదేశించారు. నవంబర్ మొదటి వారంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్, జిల్లా కలెక్టర్లు, ఆర్సీవోలు, ప్రిన్సిపాళ్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి గురుకులాల సమస్యల పరిష్కారంపై సమీక్షించనున్నట్లు తెలిపారు. గురుకుల పాఠశాలల ప్రిన్సిపాళ్లు, బీసీ సంక్షేమ శాఖ హాస్టల్ వార్డెన్లకు లేఖలు రాసి విద్యార్థులకు ఎల్ నినో ప్రభావం, నీటి పొదుపు, విద్యుత్ వినియోగంలో మితవ్యయం తదితర అంశాలపై అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు. విద్యార్థులకు అవగాహన కల్పించడం ద్వారా వారు తమ తల్లిదండ్రులకు కూడా ఈ అంశాలను వివరించే అవకాశం ఉంటుందని తెలిపారు. బీసీ స్టడీ సర్కిళ్లలో సంస్కరణలు చేపట్టి నిరుద్యోగులకు ఉద్యోగాలే లక్ష్యంగా నాణ్యమైన శిక్షణ అందించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఈ అంశంపై ఐదుగురు సభ్యుల కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా సమర్థవంతమైన డైరెక్టర్ల నియామకానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. డైరెక్టర్ల ఎంపిక కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి, యూపీఎస్సీ, గ్రూప్-1 వంటి పోటీ పరీక్షల్లో మెరిట్ సాధించిన వారికి అవకాశాలు కల్పించేలా ఎంపిక ప్రక్రియ చేపట్టాలని తెలిపారు. బీసీ కార్పొరేషన్ ద్వారా శిక్షణ పొందిన వారికి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని మంత్రి సూచించారు. మధిర వంటి నియోజకవర్గంలో పైలట్ ప్రాజెక్టుగా పశువుల పంపిణీ తరహా ఉపాధి పథకాన్ని ప్రారంభించి, లబ్ధిదారుల ఆదాయం పెరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎంఎస్ఎంఈ పథకం కింద చిన్న, మధ్యతరహా పరిశ్రమల స్థాపనకు వివిధ కుల సంఘాలకు నైపుణ్య శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు, ఆర్థిక వృద్ధి పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బీసీ వితంతువులు, ఒంటరి మహిళలకు నైపుణ్య శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో రజకుల కోసం ఆధునిక ధోబీఘాట్లు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. ట్యాంక్‌బండ్‌పై బలహీనవర్గాల ఐకాన్‌లుగా నిలిచిన ప్రముఖుల విగ్రహాలకు పేర్లు రాయించే పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కాటమయ్య రక్షణ కవచాల పంపిణీపై సమీక్షిస్తూ, శిక్షణ పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు వాటిని అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నీరా కేఫ్, నందనవనాల నిర్వహణ, అభివృద్ధి అంశాలపై మంత్రి చర్చించారు. వాటిని అధికారులు స్వయంగా సందర్శించి క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించాలని ఆదేశించారు. బీసీ సంక్షేమ శాఖ పరిధిలోని పథకాలు అర్హులైన లబ్ధిదారులకు సమర్థవంతంగా చేరేలా, స్వయం ఉపాధి అవకాశాలు పెరిగేలా, గురుకులాల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేలా సమన్వయంతో పనిచేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్ బొజ్జ, బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బాలమాయాదేవి, మహాత్మా జ్యోతిబా పూలే గురుకులాల కార్యదర్శి సైదులు, అధికారులు మల్లయ్య బట్టు, అలోక్ కుమార్, పద్మ, మామిడి హరికృష్ణ, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వినోదం ముఖ్యమా.. ప్రాణం ముఖ్యమా

నడుస్తున్న వ్యక్తిని, వెనుక నుంచి వేగంగా వచ్చిన రైలు ఢీకొట్టిన ఈ దృశ్యం ఎవరినైనా కలచివేస్తుంది. హైదరాబాద్‌లోని బొల్లారం సమీపంలో ఇటీవల ఈ ప్రమాదం జరిగింది. ఏమరుపాటు లేదా నిర్లక్ష్యం ఎంతటి ప్రమాదానికి దారితీస్తుందో చెప్పడానికి ఇంతకంటే ఉదాహరణ మరొకటి ఉండదు. రైలు వస్తున్నప్పుడు వచ్చే పెద్ద శబ్దాన్ని, దాని హారన్ శబ్దాన్ని కూడా గమనించలేనంతగా ఏకాగ్రత కోల్పోవడం వల్ల ఇలాంటి ఘోర విషాదాలు జరుగుతున్నాయి' అని సోషల్? మీడియా వేదికగా సజ్జనర్ ఆందోళన వ్యక్తం చేశారు. తోటి ప్రయాణికుల ప్రాణాలకు ముప్పు.. కేవలం రైలు పట్టాల దగ్గరే కాదు, రోడ్లపై ప్రయాణించేటప్పుడు కూడా ఇలాంటి నిర్లక్ష్యం ప్రాణాల మీదకు తెస్తుందని హెచ్చరించారు. కొందరు వాహనాలు నడుపుతూ ఇయర్‌ఫోన్లు పెట్టుకుని మాట్లాడటం లేదా పాటలు వినడం చేస్తుంటారని దీనివల్ల చుట్టూ ఉన్న వాహనాల హారన్లు లేదా అంబులెన్స్ సైరన్లు వినిపించవన్నారు. దీంతో తమ ప్రాణాలనే కాకుండా తోటి ప్రయాణికుల ప్రాణాలను కూడా ప్రమాదంలోకి నెట్టేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నిజానికి ప్రాణం కంటే ముఖ్యమైన ఫోన్ కాల్ ఏదీ లేదని, ప్రాణం కంటే విలువైన వినోదం ఏదీ లేదన్నారు. ఫోన్ కాల్‌ను ఆపొచ్చు లేదా పాటను తర్వాత వినొచ్చు కానీ ఒక్క క్షణం నిర్లక్ష్యం వల్ల ప్రాణం పోతే, దాన్ని తిరిగి తీసుకురావడం ఎవరికీ సాధ్యం కాదని గుర్తుచేశారు. బాధిత కుటుంబ సభ్యులకు జీవితాంతం తీరని దుఃఖం, అంతులేని వేదన మాత్రమేనని మిగులుతుందని, ఇదే వాస్తవమన్నారు. ముఖ్యంగా యువత ఇటువంటి భ్రమల నుంచి వెంటనే బయటపడాలని సజ్జనర్? సూచించారు. రోడ్డుపై నడుస్తున్నా, వాహనం నడుపుతున్నా లేదా రైలు పట్టాల దగ్గర ఉన్నా, ఇయర్‌ఫోన్‌లను ఉపయోగించకూడదని సూచించారు. ఈ ప్రాణాంతక అలవాటును పూర్తిగా మానుకోవాలని కోరారు. దయచేసి ఆలోచించాలని, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. నిర్లక్ష్యం వల్ల విలువైన ప్రాణాలను బలి ఇవ్వొద్దని, సురక్షితంగా తిరిగి వస్తారని ఆత్రుతగా ఎదురుచూస్తున్న కుటుంబ సభ్యులను గుర్తుచేసుకోండని కోరారు. ఈ మేరకు సజ్జనర్ తన పోస్ట్‌లో ప్రజలందరికీ విజ్ఞప్తి చేశారు.

సాంకేతిక రంగంలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలి

ఇప్పటికే ప్రపంచ దేశాలకు చేరుకుంటున్నాయని గుర్తుచేశారు. 'భారతదేశంలో తయారైన చిప్స్ మొదటి షిప్మెంట్లు ఇప్పుడు ప్రపంచానికి చేరుకోవడం ప్రారంభించాయి. బ్యాటరీ నిల్వల విషయంలో కూడా, మన దేశంలో దొరికే ముడి పదార్థాలపై ఆధారపడేలా కెపాసిటీని నిర్మించేందుకు మేం పని చేస్తున్నాం. అణు రంగం నుంచి అంతరిక్షం వరకు, ఏఐ నుంచి సెమీ కండక్టర్ల వరకు – ఈ అన్ని రంగాలకు భిన్నమైన అవసరాలు ఉన్నాయి. కానీ వీటన్నిటికీ ఒకే సందేశం ఉంది. భారతీయ అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు వాటి శక్తిని, నమ్మకాన్ని పెంచుకుంటున్నాయి. పరిష్కారాలు, నైపుణ్యం అనే సామర్థ్యాలను కూడా భారతదేశం కలిగి ఉంది. మన దేశంలో ఏదైనా సమస్యకు పరిష్కారం లభిస్తే, అది ప్రపంచంలోని అనేక ఇతర దేశాల సమస్యలను పరిష్కరించగల మార్గాన్ని సృష్టిస్తుంది. మన డిజిటల్ టెక్, 5జీ సాంకేతికత దీనికి గొప్ప ఉదాహరణలు' అని ప్రధాని మోదీ తెలిపారు.

సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేసే వరకు మా పోరాటం ఆగదు

"త్రిలోక్‌పురి ప్రాంతంలో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా కేవలం నాలుగు బూత్‌ల నుంచే 416 మంది ఓటర్ల పేర్లను చట్టవిరుద్ధంగా తొలగించారు. మేము ఈ ఓట్ల తొలగింపుపై సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను ప్రశ్నించాం. కానీ ఆయన సమాధానం చెప్పడానికి నిరాకరించి దాక్కుంటున్నారు. అయినా మేము వెనక్కి తగ్గము. జ్ఞానేశ్ రాజీనామా చేసే వరకు లేదా ప్రధాని మోదీ ఆయన్ను పదవి నుంచి తొలగించే వరకు ప్రతిపక్షం తమ పోరాటాన్ని కొనసాగిస్తుంది. దేశవ్యాప్తంగా కోట్లాది ప్రజలు తమ ఓటు హక్కును కోల్పోతున్నారు. విపక్షాలు చాలా కాలంలో ఓట్ చోరీ అంశాన్ని లేవనెత్తుతున్నాయి. అయితే ఇప్పుడు అత్యున్నత స్థాయిలో ఓట్ చోరీ జరుగుతోందని దేశ ప్రజలు అర్థం చేసుకోవడం ప్రారంభించారు. కేంద్రం, సీఈసీ కలిసి ముఖ్యంగా పేద ప్రజల ఓటు హక్కును కాలరాస్తున్నారు. కొద్ది మంది బిలియనీర్ల ప్రయోజనాల కోసం మాత్రమే పని చేసేలా, సామాన్య పౌరులకు హక్కులు లేని నయా భారత్‌ను సృష్టించేందుకు ఈ ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ నయా భారత్‌లో పేద పౌరులకు హక్కులు ఉండవు. "

ఆర్నబ్ తుఫాన్ వేళ.. రాష్ట్ర ప్రజలకు సీఎం చంద్రబాబు కీలక సూచనలు

అనకాపల్లి జిల్లాల్లోని పలు లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యే ప్రమాదమూ ఉంది.ప్రస్తుతం సముద్రంలో 1 నుంచి 2 మీటర్ల ఎత్తు వరకు కెరటాలు ఎగసిపడుతున్నాయి. బలమైన గాలుల ధాటికి విద్యుత్ స్తంభాలు, హోర్డింగ్‌లు పడిపోయి ప్రమాదాలు జరగొచ్చు. అందుకే ప్రజలు అప్రమత్తంగా ఉండాలి' అని చంద్రబాబు పేర్కొన్నారు. తుఫాను పూర్తి స్థాయిలో తీరం దాటి వర్షాలు తగ్గే వరకు ఎవరూ ఇళ్ల నుంచి బయటకు రావద్దని ఆయన సూచించారు. అన్ని రకాల ప్రయాణాలను రద్దు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన ముందస్తు చర్యలను సీఎం చంద్రబాబు వివరించారు. 'ఆర్నబ్ తుఫాన్ ప్రభావంపై రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉంది. ఎన్నికల పనుల్లో బిజీగా ఉన్నప్పటికీ నిరంతరం తుఫాన్ సన్నద్ధతపై సమీక్ష చేస్తూనే ఉన్నాను. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా మేం ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నాం. ఆర్నబ్ తుఫాను రెడ్ కేటగిరీలో ఉంది. అయినా ప్రజలెవరూ భయపడాల్సిన పనిలేదు. శ్రీకాకుళం నుంచి బాపట్ల వరకూ తుఫాన్ ప్రభావం ఉంటుంది. తుఫాన్ ప్రభావంతో ఈ ఉదయం నుంచి ఉత్తరాంధ్రలో వర్షాలు ప్రారంభమయ్యాయి. ఇవాళ, రేపు కూడా వర్షపాతం తీరప్రాంతాల్లో నమోదు అవుతుంది. కోనసీమ, ఏలూరు, పశ్చిమ గోదావరి, మన్యం, విజయనగరం, శ్రీకాకుళం, కాకినాడ తదితర ప్రాంతాల్లో నష్టం తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. కొన్ని చోట్ల అతి భారీ వర్షాలు కురిసే సూచనలూ ఉన్నాయి. శ్రీకాకుళంలో 30 సెంటీ మీటర్లు, పశ్చిమ గోదావరిలో 28, విశాఖ 23 సెంటీ మీటర్ల మేర వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. చాలా చోట్ల 10 సెంటీ మీటర్ల కంటే ఎక్కువ వర్షాపాతం నమోదు అవుతుంది. తీరప్రాంత ప్రజలు ప్రయాణాలు రద్దు చేసుకుని ఇళ్లలోనే సురక్షితంగా ఉండాలి. సముద్ర తీర గ్రామాలు, లంకలు, లోతట్టు ప్రాంతాల ప్రజలు తుఫాన్ షెల్టర్లకు వెళ్లాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ప్రభుత్వానికి ప్రజల ప్రాణాలే ముఖ్యం. తుఫాన్ ప్రభావంతో ఎక్కడా నష్టం జరగకుండా చర్యలు తీసుకున్నాం. 290 షెల్టర్లను ఏర్పాటు చేశాం. 84,396 మందిని షెల్టర్లకు తరలించాం. రాష్ట్ర, జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్‌లు 24 గంటలూ పని చేస్తున్నాయి. ప్రతి గంటకూ తుఫాన్ హెచ్చరికల బులెటిన్ జారీ చేస్తున్నాం. నిరంతరం తుఫాన్‌పై సమీక్షిస్తున్నాం' అని సీఎం వెల్లడించారు 'తుఫాన్ నేపథ్యంలో వైద్య చికిత్సల కోసం 1,316 అంబులెన్సులు సిద్ధం చేశాం. 5 వేల మంది గర్భిణులను ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాలకు, సమీప ఆస్పత్రులకు తరలించాం. సురక్షితమైన తాగునీరు అందించేలా ట్యాంకర్లు, జనరేటర్లను సిద్ధం చేశాం. విద్యుత్ అంతరాయం వస్తే తక్షణం స్పందించేందుకు 8,400 మంది సిబ్బందిని నియమించాం.. తుఫాను ప్రభావంతో 15 వేల వరకూ స్తంభాలు పడిపోయే అవకాశం ఉందని అంచనా వేసి దానికి అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నాం. కురిసే భారీ వర్షాలకు నాగావళి, వంశధార నదులకు వరద వచ్చే అవకాశం ఉంది. అలాగే వివిధ జిల్లాల్లో వాగులు వంకల్లో వరద నీటి ప్రవాహాలను అంచనా వేయటంతో పాటు చెరువులకు గండ్లు పడినా వెంటనే పునరుద్ధరించేలా చర్యలు చేపట్టాం. ముంపు గ్రామాల్లో ఆహారం, ఔషధాలు సరఫరా చేసేందుకు డ్రోన్లు వినియోగిస్తున్నాం. ఆర్నబ్ కారణంగా 7.16 లక్షల హెక్టార్ల మేర వ్యవసాయ పంటలు, 16 లక్షల ఉద్యాన పంటలు ప్రభావితమయ్యే అవకాశం ఉంది. మరోవైపు అంగన్‌వాడీల నుంచి పిల్లలకు, బాలింతలకు, రేషన్ పంపించేలా కూడా ఏర్పాట్లు చేశాం. క్యాచ్ మెంట్ ఏరియాలో పడే వర్షపు నీటిని రిజర్వాయర్లలో నింపేలా కూడా చర్యలు తీసుకున్నాం. తుఫాను కారణంగా నష్ట ప్రభావాన్ని సాంకేతికత ఆధారంగా అంచనా వేసి నివారణ చర్యలు చేపట్టాం. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నాను. ప్రాణ, ఆస్తినష్టం వీలైనంత మేర తగ్గించటమే లక్ష్యంగా ఈ ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నాం. సముద్ర తీర ప్రాంత గ్రామాల ప్రజలు మరింత సురక్షితంగా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నాను. నీటి ప్రవాహాల వైపు వెళ్లవద్దని హెచ్చరికలు జారీ చేస్తున్నాం. తీవ్ర తుఫానుపై ఇవాళ రాత్రి కూడా నిరంతరం క్షేత్రస్థాయిలో కలెక్టర్లతో సమీక్ష నిర్వహిస్తాం. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, నౌకాదళం, కోస్టుగార్డులను కూడా అప్రమత్తం చేశాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు మీడియా సమావేశంలో తెలిపారు.

కమలంతో ధనుష్

చెన్నై, అక్టోబకరు 27 : హీరో ధనుష్ రాజకీయాల్లో అడుగు పెట్టేందుకు రోడ్ మ్యాప్ రెడీ చేసుకుంటున్నారు. అయితే ఈ క్రమంలో ఆయనపై అనేక రకాల ఊహాగానాలు రావడానికి ఆయనే చాన్స్ ఇస్తున్నారు. ఎక్కడా రాజకీయం గురించి బయట ప్రకటనలు చేయకపోయినా ఆయన చేసే పనుల్లో గుర్తులు వెదికేస్తున్నారు ఫ్యాన్స్.చెన్నై శివారు సెమ్మంచేరిలోని ఓ ప్రైవేట్ కళాశాల వేదికగా తన 'ధనుష్ నర్పణి ఇయక్కం' మహిళా విభాగం సభ్యులతో ధనుష్ భారీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. సుమారు మూడు వేల మందికి పైగా మహిళా అభిమానులు తరలివచ్చిన ఈ వేదికపై ఆయన వారితో ఫొటోలు దిగి, దీపావళి కానుకగా వెండి కామాక్షి దీపాలను అందజేసి అభిమానాన్ని చాటుకున్నారు. అయితే అంతవరకు అంతా సజావుగానే సాగినా.. తీరా ఆ వెండి దీపాలను నిశితంగా పరిశీలించిన తర్వాత అసలు కథ మొదలైంది.ఆ వెండి దీపాల అడుగు భాగంలో స్పష్టంగా కమలం పువ్వు ముద్ర ఉండటమే ఇప్పుడు తమిళనాట పెను తుఫానును రేపింది. ధనుష్ ఇచ్చిన గిఫ్ట్‌పై కమలం గుర్తు కనిపించడంతో ధనుష్ వెనుక బీజేపీ ఉందా? ఆయనను బీజేపీ ఏదైనా ప్లాన్-సి గా తెరపైకి తెస్తోందా? అంటూ ఊహాగానాలు ప్రారంభమయ్యాయి.వివాదం ముదురుతుండటంతో అభిమాన సంఘం ప్రతినిధులు హడావుడిగా రంగంలోకి దిగి వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. వెండి ప్రమిదలపై ఉన్న కమలం ముద్ర కేవలం ఆ ఆభరణాలను తయారు చేసిన జ్యువెలరీ సంస్థ ట్రేడ్‌మార్క్ స్టాంప్ మాత్రమేనని, దీనికి రాజకీయాలకు సంబంధం లేదని తేల్చిచెప్పారు. కావాలనే కొందరు పనిగట్టుకుని రాజకీయ రంగు పులుముతున్నారని కొట్టిపారేశారు. అయితే రాజకీయ అడుగులు వేయాలని భావిస్తున్న ఒక అగ్ర నటుడు ఇంత సున్నితమైన అంశంలో అంతటి నిర్లక్ష్యంగా ఎలా ఉంటారన్న ప్రశ్నే ఇప్పుడు వినిపిస్తోంది.తమిళనాడు రాజకీయాలు అత్యంత సున్నితమైనవి. అక్కడ ఏ చిన్న సంకేతమైనా క్షణాల్లో తుఫానులా మారుతుంది. మూడు వేల మందికి ఇచ్చే వెండి దీపాలు ఆర్డర్ ఇచ్చి తెప్పించినప్పుడు.. ఆ వస్తువులపై ఏ ముద్రలు ఉన్నాయి? అవి ప్రజల్లోకి వెళ్తే ఎలాంటి సంకేతాలు వెళ్తాయి? అని హీరోగానీ, ఆయన తరపు పీఆర్ బృందంగానీ ముందుగా చూసుకోకపోవడం వల్ల బీజేపీ ముద్ర పడిపోతోంది. ఆయన ఢిల్లీలో చర్చలు జరిపి వచ్చిన అంశం కూడా ఇక్కడ హాట్ టాపిక్ అవుతోంది.

డివైడర్‌ను ఢీకొట్టిన కారు..మహిళకు గాయాలు

ఎన్టీఆర్ : కంచికచర్ల మండలం కీసర బిజెటి స్కూల్ వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. కైకలూరు నుంచి హైదరాబాద్ వెళ్తున్న ఏపీ 39 కెఏ 8254 కారు డివైడర్‌ను ఢీకొట్టింది. ఎదురుగా వెళ్తున్న లారీ ఒక్కసారిగా స్లో అవ్వడంతో బ్రేక్ వేయగా కారు అదుపుతప్పి పల్టీ కొట్టిందని డ్రైవర్ తెలిపాడు. కారులో నలుగురు ఉండగా ఒక మహిళకు స్వల్ప గాయాలయ్యాయి. కీసర టోల్ అంబులెన్స్‌లో నందిగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మిగతా ముగ్గురు క్షేమంగా బయటపడ్డారు..

రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీల్లో మెడల్ సాధించిన నాడికుడి శివానిని అభినందించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు.

కూకట్ పల్లి అక్టోబర్ 27 (ది క్రైమ్ న్యూస్): : కూకట్‌పల్లికి చెందిన నారాయణ జూనియర్ కళాశాల విద్యార్థిని నాడికుడి శివాని రాష్ట్ర స్థాయి పాఠశాల క్రీడా పోటీల్లో రెజ్లింగ్ విభాగంలో 57 కేజీల కేటగిరీలో బంగారు పతకం సాధించిన సందర్భంగా, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు ని వారి కార్యాలయంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శివానిని రాజేశ్వరరావు అభినందించి, ఆశీర్వదించారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించి, తన తల్లిదండ్రులతో పాటు కూకట్‌పల్లి ప్రాంతానికి, తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడారంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించి, జాతీయ స్థాయిలోనూ ప్రతిభ చాటాలని ప్రోత్సహించారు. కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి కొడిచర్ల వినోద్ కుమార్, ఖైతలాపూర్ డివిజన్ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎం.ఎల్.సి పట్టభద్రుల ఎన్నికల నిమిత్తం ఉపాధ్యాయులంతా ఓటు నమోదు చేసుకోవాలి

పిఆర్‌టియు నాయకులు

మధిర ప్రతినిధి ది క్రైమ్ న్యూస్ అక్టోబర్ 27 : పి.ఆర్.టి.యు మధిర మండల శాఖ ఆధ్వర్యంలో విస్తృతంగా ఎం.ఎల్.సి పట్టభద్రుల ఓట్ల చేర్పింపు కార్యక్రమం చేపట్టామని పి.ఆర్.టి.యు జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు ఆర్ బ్రహ్మారెడ్డి, మధిర మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చిలుకూరి సత్యనారాయణ రెడ్డి, పోలే సుధాకర్ తెలిపారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు మరియు గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను కలిసి దరఖాస్తు పత్రం – 18 ను అందజేసి ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని కోరామన్నారు. ఖమ్మం – వరంగల్ – నల్గొండ ఉపాధ్యాయ శాసన మండలి స్థానాన్ని పి.ఆర్.టి.యు గెలుచుకుందని, పి.ఆర్.టి.యు శాసన మండలి సభ్యులు పింగిలి శ్రీపాల్ రెడ్డి ప్రభుత్వం వద్ద మరియు మండలిలో ఎప్పటికప్పుడు ఉపాధ్యాయ, విద్యారంగ సంక్షేమం కోసం గళం విప్పుతున్నారని తెలిపారు. పట్టభద్రుల ఎన్నికలలో కూడా పి.ఆర్.టి.యు గణనీయమైన పాత్ర పోషించబోతుందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటుకు ఎంతో విలువ ఉందని, ప్రభుత్వ పాఠశాలలతో పాటు, జూనియర్, డిగ్రీ కళాశాలలు, ఇతర ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల్లో పనిచేస్తున్న ప్రతి ఒక్క ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఓటు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఓట్ల చేర్పింపు కార్యక్రమంలో పి.ఆర్.టి.యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రంగారావు, అనుబంధ అధ్యక్షులు ఆర్ బ్రహ్మారెడ్డి, రాష్ట్ర బాధ్యులు తూమాటి కృష్ణారెడ్డి, మధిర మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చిలుకూరి సత్యనారాయణరెడ్డి, పోలే సుధాకర్, నాయకులు సి.హెచ్.వి రవికుమార్, పిల్లి నరసింహారావు, ఎం.డి జమీర్, ఎం నాగేశ్వరరావు, పి.డి.పి జ్యోతి, జి లలిత కుమారి, మల్లెల శ్రీనివాస్, చేడే సతీష్, శ్యామలరావు, వి.వి.ఎన్ రాజు, కేశవులు, కె నరసింహాచారి, మేడిశెట్టి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

స్కేటింగ్‌లో ర్యాంకు సాధించిన విద్యార్థిని అభినందించిన నారాయణ పాఠశాలల ఏజీఎం చైతన్య రావు



గోదావరిఖని ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) గోదావరిఖని నారాయణ పాఠశాలలో చదువుతున్న మేకల యశస్వి రామ్ స్కేటింగ్ పోటీల్లో ప్రతిభ కనబరిచి డిస్టిక్ మొదటి ర్యాంకు సాధించిన నారాయణ పాఠశాల విద్యార్థినిని పాఠశాల యాజమాన్యం ఘనంగా అభినందించింది. ఈ సందర్భంగా నారాయణ పాఠశాలల ఏజీఎం చైతన్య రావు మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించడం అభినందనీయమని పేర్కొన్నారు. క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధనతో విద్యార్థి ఈ విజయాన్ని సాధించిందని తెలిపారు. తనను ఆదర్శంగా తీసుకుని ఇతర విద్యార్థులు కూడా క్రీడల్లో ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. విద్యార్థి సాధించిన విజయానికి తల్లిదండ్రులు మేకల శ్రీనివాస్, స్వప్న స్కేటింగ్ కోచ్, ఉపాధ్యాయులు అందించిన ప్రోత్సాహం అభినందనీయమని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని విద్యార్థికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణ పాఠశాలల ఏజీఎం చైతన్య రావు తో పాటుగా కోఆర్డినేటర్ రవళి ప్రియా, పాఠశాల ప్రిన్సిపాల్ ఏ. రజిని, ఏవో శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ రమాదేవి, ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొని విజేతను అభినందించారు.

ఇంద్రవెల్లి బహిరంగ సభను విజయవంతం చేయాలి...

సామాజిక న్యాయం, ఉచిత విద్య, వైద్యం టీఆర్ఎస్ లక్ష్యం

కాంగ్రెస్, బీఆర్ఎస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తాం

- తెలంగాణ రక్షణ సేన నాయకుల పిలుపు

పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) : ఆదివాసీ గడ్డ ఇంద్రవెల్లిలో ఈ నెల 30న తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నేతృత్వంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పెద్దపల్లి నియోజకవర్గ నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో సభకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రక్షణ సేన పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ సురేంద్ర కొమురయ్య యాదవ్ మాట్లాడుతూ, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో, సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని విమర్శించారు. మరోవైపు ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించకుండా ప్రజా సమస్యలను విస్మరిస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే ఇంద్రవెల్లి సభ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రతిపాదించిన 'పాంచజన్య' కార్యక్రమం, భూమిలేని నిరుపేదలకు భూ పంపిణీ లక్ష్యంగా రూపొందించిన 'భూ లక్ష్యం' పథకం గురించి ప్రజలకు విస్తృతంగా వివరించనున్నట్లు తెలిపారు. రైతులు, నిరుపేదల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తామని చెప్పారు. పెద్దపల్లి నియోజకవర్గం నుంచి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల ప్రజలు, ఉద్యమకారులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో ఇంద్రవెల్లి సభకు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. తెలంగాణ రక్షణ సేన పెద్దపల్లి జిల్లా అధ్యక్షురాలు సిరివెని స్వప్న మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు సామాజిక న్యాయం అందించడం, ఉచిత విద్య, వైద్యం, ఆరోగ్య సదుపాయాలు కల్పించడం, రైతుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వడం లక్ష్యంగా కవిత 'పాంచజన్యాలు' కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళు_న్నారని తెలిపారు. తెలంగాణ అమరవీరుల ఆశయాలు పూర్తిస్థాయిలో నెరవేరలేదని, యువతకు విద్య, ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వాలు ఆశించిన స్థాయిలో పనిచేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మహిళలు, నిరుపేద పిల్లల భవిష్యత్తు కోసం కవిత పోరాటం చేస్తున్నారని పేర్కొన్నారు. బీసీ వర్గానికి చెందిన తనకు పెద్దపల్లి జిల్లా అధ్యక్షురాలిగా బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మీడియా సమావేశంలో తెలంగాణ రక్షణ సేన సీనియర్ నాయకులు బొంగోని శంకర్ గౌడ్, ఉస్తేమ్ శ్రీనివాస్ ముదిరాజ్, కార్ పాకల రమేష్, రవీందర్, చిట్టి మల్ల హనుమాన్లు, దాసరి అంజలి, సాగర్ల వాసవి, కూన రవళి, మౌటం మల్లికార్జున్, సాగర్ల శ్రీకాంత్, చిలుక ఆనంద్, ఎద్దు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు, యువత, మహిళలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో ఇంద్రవెల్లి బహిరంగ సభకు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని నాయకులు విజ్ఞప్తి చేశారు.

పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు.

కూకట్ పల్లి అక్టోబర్ 26 (ది క్రైమ్ న్యూస్): నిజాంపేట్ లోని కోలన్ రాఘవ రెడ్డి గార్డెన్స్ లో శేరిలింగంపల్లి నియోజకవర్గ పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమం పై బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, మాజీ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నాగేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని నాయకులకు సూచించారు. అర్హులైన పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకునేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని, గతంలో ఓటు వేసిన పట్టభద్రులు సైతం తిరిగి తమ పేర్లను నమోదు చేసుకుని ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రతి నాయకుడు తన ఇంటి నుంచే ఓటరు నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి, తమ కుటుంబ సభ్యులతో పాటు కాలనీలు, డివిజన్ల లోని పట్టభద్రులను గుర్తించి నమోదు చేయించాలని పిలుపునిచ్చారు. నవంబర్ 06న చివరి తేదీ కావడంతో సమయం వృథా చేయకుండా ఓటరు నమోదు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని సూచించారు. నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ అర్హులైన ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించేందుకు కృషి చేయాలని అన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ నాయకత్వాన్ని ప్రజలు తిరిగి కోరుకుంటున్నారని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనా వైఫల్యాలను, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ విధానాలను, యువతకు ఇచ్చిన హామీల అమలులో జరుగుతున్న జాప్యాన్ని ప్రజలకు వివరించాలని నాయకులకు సూచించారు. రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి విజయం సాధించేలా, మంచి మెజారిటీ సాధించేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి.

మహేశ్వరం డిసిపీ నారాయణరెడ్డి.

మహేశ్వరం అక్టోబరు 27 (ది క్రైమ్ న్యూస్), :విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మహేశ్వరం డీసిపి నారాయణ రెడ్డి తెలిపారు. మహేశ్వరం మండల కేంద్రంలో ఓ ప్రైవేట్ కన్వెన్షన్ హాల్లో పోలీసుల అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిసిపి నారాయణరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంప్యూటర్ కాలంలో సైబర్ నేరాలు జరుగుతున్నాయని తప్పని సరిగా సైబర్ నేరాల పట్ల అవగాహన పెంపొందించుకుంటే సైబర్ నేరాలనుండి తప్పించుకోవచ్చన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు విద్యార్థులు తమ తల్లిదండ్రులకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏసిపి జానకి రెడ్డి, సీఐ రాఘవేందర్ రెడ్డి ఎస్ఐ లు మారయ్య, ధనుంజయ్, తదితరులు పాల్గొన్నారు.

ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపునకు ప్రత్యేక డ్రైవ్

సైనిక్‌పురి నుంచి రాధిక క్రాస్‌రోడ్ వరకు ఆక్రమణల తొలగింపు

మేడ్చల్, అక్టోబర్ 27(ది క్రైమ్ న్యూస్) : రోడ్లు, ఫుట్‌పాత్‌లపై ఆక్రమణలతో ప్రజలు, వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించేందుకు కాప్రా మున్సిపల్ ఏసీపీ కళ్యాణి రాణి ఆదేశాల మేరకు టీపీబీఓ తుల్జా సింగ్ ఆధ్వర్యంలో అధికారులు మంగళవారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. సైనిక్‌పురి నుంచి రాధిక క్రాస్‌రోడ్ వరకు రహదారుల వెంట ఉన్న ఆక్రమణలను తొలగించేందుకు చర్యలు చేపట్టారు. ఫుట్‌పాత్‌లు, రహదారులు ఆక్రమణలకు గురికావడంతో పాదచారులు, వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. రహదారులు, ఫుట్‌పాత్‌లు ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడటంతో పాటు ట్రాఫిక్‌కు ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకున్నారు. ఈ డ్రైవ్‌లో టౌన్ ప్లానింగ్ చైన్‌మెన్లు రమేష్, శ్రీధర్, అవుట్‌డోర్ సిబ్బంది యాదగిరి, రాజు పాల్గొన్నారు. రహదారులు, ఫుట్‌పాత్‌లపై మళ్లీ ఆక్రమణలు ఏర్పడకుండా నిరంతర పర్యవేక్షణ చేపడతామని అధికారులు తెలిపారు. ప్రజల రాకపోకలకు ఆటంకం కలిగించే ఆక్రమణలను తొలగిస్తూ, రహదారులు, ఫుట్‌పాత్‌లను ప్రజలు సౌకర్యవంతంగా వినియోగించుకునేలా చర్యలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

వెట్టి చాకిరీ నిర్మూలనకు 'స్వేచ్ఛ రథం'

- కార్మికుల హక్కులపై జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు

మేడ్చల్, అక్టోబర్ 27(ది క్రైమ్ న్యూస్) : అసంఘటిత రంగ కార్మికుల హక్కుల పరిరక్షణ, వెట్టి చాకిరీ నిర్మూలన, కార్మికులపై జరుగుతున్న దోపిడీని అరికట్టడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించేందుకు కార్మిక శాఖ ఆధ్వర్యంలో 'అసంఘటిత రంగ కార్మికుల స్వేచ్ఛ రథం' కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫైజాన్ అహ్మద్ జెండా ఊపి ప్రచార రథాన్ని ప్రారంభించడంతో పాటు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్మిక కమిషనర్ డి. లక్ష్మీపతి, సహాయ కార్మిక అధికారులు రేణుక, గోపిరెడ్డి, సాయి సుమన్, ఆంజనేయులు, ఏహెచ్‌టీయూ అధికారులు ఖలీల్, వీరస్వామి, డీసీపీవో, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ (ఐజేఎం) ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, హమాలీలు, ఇటుక బట్టీల కార్మికులు, చిన్న పరిశ్రమల్లో పనిచేసేవారు, వలస కార్మికులు, గృహ కార్మికులు తదితర అసంఘటిత రంగ కార్మికులకు వారి హక్కులు, చట్టపరమైన రక్షణలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. అప్పుల పేరుతో కార్మికులను బలవంతంగా పనులు చేయించడం, స్వేచ్ఛను హరించడం, బెదిరింపులకు గురిచేయడం, చేసిన పనికి తగిన వేతనం చెల్లించకపోవడం వంటి దోపిడీ విధానాలను అరికట్టడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు. బంధిత కార్మిక వ్యవస్థ నిర్మూలన చట్టం--1976 ప్రకారం వెట్టి చాకిరీ నిషేధితమని, బాధితులను గుర్తించి విముక్తి, రక్షణ, పునరావాసం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కార్మికులకు కనీస వేతనాలు, సకాలంలో వేతన చెల్లింపులు, సురక్షితమైన పని వాతావరణం, సామాజిక భద్రతా ప్రయోజనాలు, పని ప్రదేశాల్లో ప్రమాదాల నివారణ, వేతన బకాయిలపై ఫిర్యాదు చేసే విధానం గురించి అవగాహన కల్పించనున్నారు. ఈ-శ్రమ్ నమోదు, నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ప్రయోజనాలు, ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రచారం నిర్వహించి, అర్హులైన కార్మికులకు దరఖాస్తు ప్రక్రియపై మార్గదర్శకత్వం అందించనున్నారు. స్వేచ్ఛ రథం జిల్లా వ్యాప్తంగా గ్రామాలు, మండల కేంద్రాలు, పట్టణాలు, పారిశ్రామిక ప్రాంతాలు, నిర్మాణ ప్రదేశాలు, మార్కెట్లలో పర్యటిస్తూ ప్రజా సమావేశాలు, కరపత్రాల పంపిణీ ద్వారా చైతన్యం కల్పించనుంది. కార్మికుల సమస్యలను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు చర్యలు చేపట్టనున్నారు. వెట్టి చాకిరీ నిర్మూలన, కార్మికుల స్వేచ్ఛ, హక్కుల పరిరక్షణే లక్ష్యంగా ప్రభుత్వ శాఖలు, యజమానులు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. జిల్లాలో వెట్టి చాకిరీని పూర్తిగా నిర్మూలించేందుకు కృషి చేస్తామని సహాయ కార్మిక కమిషనర్ డి. లక్ష్మీపతి తెలిపారు.

పిల్లల భద్రతపై అవగాహన కల్పించాలి

పోక్సో చట్టంపై ఐదు పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు

మేడ్చల్, అక్టోబర్ 27(ది క్రైమ్ న్యూస్): పిల్లలపై లైంగిక నేరాల నివారణ, బాలల హక్కుల పరిరక్షణే లక్ష్యంగా 'సురక్షిత్ బచ్‌పన్ అభియాన్'లో భాగంగా మంగళవారం జిల్లాలోని ఐదు పాఠశాలల్లో పోక్సో చట్టం--2012పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, సంస్థ చైర్మన్ వి. బాల భాస్కరరావు మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమాలు చేపట్టారు. బోడుప్పల్ జెడ్పీహెచ్ఎస్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి. బాల భాస్కరరావు, సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.ఎస్.ఎల్. ప్రియాంక పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇంటర్నెట్ వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత వివరాలు, ఫొటోలను సామాజిక మాధ్యమాల్లో పంచుకునేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని బాల భాస్కరరావు సూచించారు. ఈ కార్యక్రమంలో 250 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కాప్రా జెడ్పీహెచ్ఎస్‌లో రెండో అదనపు జిల్లా న్యాయమూర్తి ఎన్. అమరావతి పోక్సో చట్టంలోని నిబంధనలు, నేరాలకు విధించే శిక్షలను వివరించారు. ఎవరైనా అనుచితంగా ప్రవర్తించినా, చెడు స్పర్శకు గురిచేసినా భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా నమ్మకమైన పెద్దలకు వెంటనే తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 450 మంది విద్యార్థులు పాల్గొన్నారు. నేరేడ్‌మెట్ జెడ్పీహెచ్ఎస్‌లో పోక్సో కేసుల విచారణకు సంబంధించిన ఫాస్ట్‌ట్రాక్ ప్రత్యేక న్యాయమూర్తి చిట్టిబొమ్మ ఆశాలత పిల్లలకు గౌరవప్రదమైన, అర్థమయ్యే రీతిలో న్యాయ సహాయం అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పీర్జాదిగూడలోని గ్లోబల్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో సీనియర్ సివిల్ జడ్జి జి.ఎస్.ఎల్. ప్రియాంక పాఠశాల పోక్సో కమిటీ సభ్యులతో సమావేశమై పిల్లల భద్రతకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఉప్పల్‌లోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలోనూ ప్రియాంక విద్యార్థులకు బాలల రక్షణపై అవగాహన కల్పించారు. ఎవరైనా అసురక్షిత పరిస్థితులకు గురిచేసినా, అనుచితంగా తాకినా వెంటనే నమ్మకమైన ఉపాధ్యాయులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 250 మంది విద్యార్థులు పాల్గొన్నారు. నాగారంలోని జెడ్పీహెచ్ఎస్‌లో మొదటి తరగతి జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ లాడే రాజు పిల్లల భద్రత, రక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఐదు పాఠశాలల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో న్యాయమూర్తులతో పాటు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్స్, కోర్టు సిబ్బంది, పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంపాదకీయం

ఫెడరల్ ఫ్రంట్ సాధ్యమేనా

జాతీయ రాజకీయాల్లో కాంగ్రెసేతర, బీజేపీయేతర ప్రత్యామ్నాయ శక్తులను ఒకే తాటిపైకి తెచ్చేందుకు భారత రాష్ట్ర సమితి అధినేత కే.చంద్రశేఖర్ రావు మళ్లీ వేగంగా పావులు కదుపుతున్నారని కేటీఆర్ సంకేతాలు ఇచ్చారు. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీయే కూటమి నియంత్రణను, దర్యాప్తు సంస్థల దూకుడును ఎదుర్కొనేందుకు ఒక పటిష్టమైన ఫెడరల్ ఫ్రంట్ లేదా రీజినల్ అలయన్స్ అవసరమనే చర్చను బీఆర్ఎస్ తిరిగి తెరపైకి తెచ్చింది. ముఖ్యంగా ఏపీలో అధికారం కోల్పోయిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డితో పాటు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ , ఉత్తరప్రదేశ్ సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్, ఒడిశా మాజీ సీఎం నవీన్ పట్నాయక్ లాంటి బలమైన ప్రాంతీయ దిగ్గజాలతో మళ్లీ టచ్‌లోకి వెళ్లేందుకు గులాబీ దళపతి గ్రౌండ్ వర్క్ సిద్ధం చేస్తున్నట్లు పొలిటికల్ సర్కిళ్లలో చర్చ సాగుతోంది. ఈ ప్రాంతీయ కూటమి ప్రయత్నంలో కేసీఆర్‌తో కలసి రావడానికి ఏ పార్టీకి ఎంతవరకు సానుకూలత ఉందనేది ఇప్పుడు ఆసక్తికరమైన అంశం. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి, కేసీఆర్‌కు మధ్య మొదటి నుంచి సత్సంబంధాలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్‌సీపీ అధికారం కోల్పోయాక, అలాగే రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ కాంగ్రెస్, బీజేపీల ఉమ్మడి రాజకీయ ఒత్తిడి పెరిగిన తరుణంలో జగన్–కేసీఆర్‌లు ఒకరికొకరు మద్దతుగా నిలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ముఖ్యంగా కేంద్ర దర్యాప్తు సంస్థల నుంచి ఎదురవుతున్న ఒత్తిళ్లను తట్టుకోవడానికి, పార్లమెంట్ పరిధిలోనూ ప్రాంతీయ బలాన్ని ప్రదర్శించడానికి ఈ ఇద్దరు నేతలు ఒకే వేదికపైకి రావడం ఇరు పార్టీలకు రాజకీయంగా ఊరటనిచ్చే అంశం. పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ, ఈ థర్డ్ ఫ్రంట్ మోడల్‌కు ప్రధాన భాగస్వామిగా మారే అవకాశాలు ఉన్నాయి. జాతీయ స్థాయిలో కలస్తున్నా.. రాష్ట్ర స్థాయిలో కాంగ్రెస్ నేతలు మమతా బెనర్జీతో కలిసి పని చేసేందుకు సిద్ధంగా లేరు. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ తన పెద్దన్న పాత్రను రుద్దడాన్ని దీదీ మొదటి నుంచీ వ్యతిరేకిస్తున్నారు. ప్రాంతీయ పార్టీల ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడానికి, అలాగే బెంగాల్ వేదికగా కేంద్ర ప్రభుత్వంతో సాగిస్తున్న పోరాటంలో ప్రాంతీయ మిత్రుల మద్దతు పొందేందుకు మమత–కేసీఆర్‌ల వ్యూహాలు సులువుగా సరిపోతాయి. గతంలో కూడా కేసీఆర్ కలకత్తా వెళ్లి మమతా బెనర్జీతో జరిపిన భేటీలు, ఆ తర్వాత రూపొందించిన ఫెడరల్ ఫ్రంట్ కార్యాచరణ ఇందుకు నిదర్శనంగా నిలుస్తోంది. ఉత్తరప్రదేశ్ మాజీ సీఎం అఖిలేష్ యాదవ్ కూడా కాంగ్రెస్‌పై పూర్తిగా ఆధారపడటానికి సిద్ధంగా లేరు. ఎస్పీకి ఉన్న యాదవ–ముస్లిం ఓటు బ్యాంకును కాపాడుకుంటూనే, జాతీయ స్థాయిలో బీజేపీని ఢీకొట్టేందుకు బలమైన ప్రాంతీయ నాయకత్వాన్ని ఆయన కోరుకుంటున్నారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జాతీయ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించబోతున్నారంటూ కేటీఆర్ చేసిన ప్రకటన తెలుగు రాష్ట్రాల్లో చర్చనీయాంశమైంది. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ బలహీనపడుతోందని, ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ వైఫల్యాలు దేశంలో మరో ప్రత్యామ్నాయ రాజకీయ వేదిక అవసరాన్ని తెస్తున్నాయని ఆయన చెప్పారు. ఈ నేపథ్యంలో కేసీఆర్ జాతీయ స్థాయిలో ప్రాంతీయ పార్టీలను సమన్వయం చేస్తూ కీలక పాత్ర పోషిస్తారన్న సంకేతాలు బీఆర్ఎస్ శ్రేణుల్లో జోష్ నింపుతున్నాయి. కొంతకాలంగా జాతీయ స్థాయిలో రాజకీయ పరిణామాలు మారుతున్నాయి. కేంద్రంలో అధికార బీజేపీ సంకీర్ణ కూటమిపై ఆధారపడాల్సి వస్తోంది. కాంగ్రెస్ నేతృత్వంలోని 'ఇండీ' కూటమిలో సమన్వయ లోపాలు బయటపడుతున్నాయి. దీంతో జాతీయ స్థాయిలో కాంగ్రెసేతర, బీజేపీయేతర ప్రత్యామ్నాయం కోసం ప్రాంతీయ పార్టీలు చూస్తున్నట్లు స్పష్టమవుతోంది. ఈ రాజకీయ శూన్యతను భర్తీ చేసేందుకు కేసీఆర్ తన అనుభవం, జాతీయ రాజకీయాలపై ఉన్న పట్టును ఉపయోగించుకోవాలని వ్యూహం రచిస్తున్నట్లు తెలుస్తోంది. కేంద్ర ప్రభుత్వ విధానాలపై ప్రాంతీయ ఆత్మగౌరవ నినాదంతో ఇతర ప్రాంతీయ పార్టీలను ఏకం చేసే దిశగా తెరవెనుక కసరత్తు జరుగుతున్నట్లు సమాచారం. కేటీఆర్ చేసిన ఈ ప్రకటన వెనుక కేవలం ఢిల్లీ పీఠాన్ని ప్రభావితం చేయడమే కాదు.. తెలంగాణలో రాబోయే స్థానిక సంస్థలు, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలను కూడా ప్రభావితం చేసే అవకాశం ఉంది. రాష్ట్రంలో అధికారం కోల్పోయిన తర్వాత కొంత నైరాశ్యంలో ఉన్న కేడర్‌ను ఉత్తేజపరచడానికి ఇదొక స్ట్రాటజీ అయి ఉండొచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. కేసీఆర్ జాతీయ స్థాయిలో మళ్లీ చక్రం తిప్పుతారనే ప్రచారం మానసిక స్థైర్యాన్ని ఇస్తుందని భావిస్తున్నారు. అలాగే, రాబోయే రోజుల్లో కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారనే నినాదంతో శ్రేణులను ఎన్నికలకు సమాయత్తం చేసే ప్లాన్ ఇది. అఖిలేష్ పాల్గొనడం, రైతు సమస్యలు, ఫెడరలిజంపై ఒకే విధమైన విధానాలను పంచుకోవడం వల్ల కేసీఆర్ పిలుపునిస్తే కలసి నడిచే ప్రధాన నాయకులలో అఖిలేష్ యాదవ్ ముందువరుసలో ఉంటారని భావించవచ్చు. ఒడిశాలో సుదీర్ఘకాలం పాలించి ఇటీవల ప్రతిపక్షంలోకి వచ్చిన బిజూ జనతాదళ్ అధినేత నవీన్ పట్నాయక్ వైఖరి ఇక్కడ చాలా కీలకమైనది. గతంలో సమాన దూరం పాటించిన బీజేడీ, ఇటీవల ఒడిశాలో బీజేపీ అధికారంలోకి వచ్చాక ఎన్డీయేతో సంబంధాలను పూర్తిగా తెంచుకుంది. రాష్ట్ర ప్రయోజనాలు, ప్రాంతీయ నిధుల సాధన కోసం కఠిన వైఖరి అవసరమని భావిస్తున్న నవీన్ పట్నాయక్, కేంద్రానికి కౌంటర్ ఇచ్చేందుకు ఈ ప్రాంతీయ వేదికకు మద్దతిచ్చే అవకాశాలను కొట్టిపారేయలేమని అంటున్నారు. ప్రాంతీయ పార్టీలన్నింటినీ ఒకే గొడుగు కిందకు తేవడం వెనుక ఉన్న ముఖ్య ప్రణాళిక రాజకీయ రక్షణ . నిధుల పంపిణీలో కేంద్ర ప్రభుత్వ వివక్షను ప్రశ్నించడం, సీబీఐ, ఈడీ వంటి దర్యాప్తు సంస్థల వాడకంపై ఉమ్మడిగా పార్లమెంట్ లోపల, బయటా నిరసనలు తెలపడం ద్వారా కేంద్రంపై తీవ్ర రాజకీయ ఒత్తిడి తేవచ్చని వీరు లెక్కలు వేస్తున్నారు. ఒకవేళ కేసీఆర్ అనుకున్నట్లుగా ఈ ప్రాంతీయ దిగ్గజాలందరినీ ఒకే వేదికపైకి తీసుకురాగలిగితే, జాతీయ స్థాయిలో మూడో కూటమి మళ్లీ కీలకమైన శక్తిగా అవతరించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

'అరుణాచల్ ప్రదేశ్'కు అగ్నిపరీక్ష

అరుణాచల్ ప్రదేశ్‌లోని తూర్పు సియాంగ్ జిల్లాలో 11,200 మెగావాట్ల జలవిద్యుత్ ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వం ప్రతిపాదించడం స్థానిక ప్రజల్లో తీవ్ర ఆందోళనలకు దారి తీస్తోంది. టిబెట్ లోని ఎగువ ప్రాంతంలో 60,000 మెగావాట్ల సామర్థం కలిగిన భారీ జలవిద్యుత్ ప్రాజెక్టును చైనా నిర్మిస్తోంది. ఇది నదీ తీరప్రాంత దేశమైన భారత్‌కు సవాలు విసురుతోంది. వరదలు ముంచుకు రావడంతోపాటు అనేక ప్రాంతాలు జలమయ మవుతాయి. అందుకనే అరుణాచల్‌ప్రదేశ్ సియాంగ్ ప్రాజెక్టును తలపెట్టింది. గత సెప్టెంబర్‌లో అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్గం ఈ ప్రాజెక్టు చేపట్టాలని తీర్మానించింది. ఈ మేరకు ప్రాజెక్టు ప్రాథమిక సాధ్యాసాధ్యాల నివేదిక రూపకల్పనకు సంబంధించిన కార్యకలాపాలు స్థానిక ప్రజల్లో ఆందోళనలను రేకెత్తించాయి. ఈ ప్రాజెక్టు వల్ల 27 గ్రామాలు మునిగిపోతాయని, సుమారు 1.5 లక్షల మంది తమ ఇళు వాకిళ్లు, పంటపొలాలు, చారిత్రక ప్రదేశాలు సర్వం జలమయమవుతాయని ప్రజలు అభ్యంతరాలను లేవదీస్తున్నారు. కానీ ప్రభుత్వం ప్రజల ఆందోళనలను పరిష్కరించడానికి బదులు సైనిక బలగాలను మోహరించడం, కొందరిని అరెస్టు చేయడంతో ఆందోళనలు మిన్నుముట్టాయి. ఇటీవలి కాలంలో టిబెట్‌లో సంభవించిన ప్రకృతి వైపరీత్యాలను ఉదాహరణగా చూపిస్తూ ప్రాజెక్టు వల్ల అభవృద్ధి సంగతి ఎలా ఉన్నా ప్రకృతి వైపరీత్యాలు తప్పవని ప్రజలు భయపడుతున్నారు. పర్యావరణ పరంగా అరుణాచల్ ప్రదేశ్ అత్యంత సున్నితమైన ప్రదేశం. అందువల్ల భారీ ప్రాజెక్టులు చేపట్టేటప్పుడు పర్యావరణ పరిరక్షణ అంశాలను తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవలసి ఉంటుంది. కానీ ఇలాంటి అంశాలను పట్టించుకోకుండా ప్రజల అభిప్రాయాలను తెలుసుకోకుండా ఏకపక్ష ధోరణిలో తన ఆనకట్ట నిర్మాణం సాగిస్తోంది. వాస్తవాధీన రేఖ వెంబడి చైనా తన గ్రే జోన్ వ్యూహాలను ఇంకా కొనసాగిస్తోంది. ల్నినో.. సామాన్యుడిపైనే భారం అంటే పూర్తిస్థాయి యుద్ధానికి దారితీయకుండా ఒత్తిడి పెంచే చర్యల ద్వారా భారత్‌కు సవాలు విసురుతోంది. అరుణాచల్‌ప్రదేశ్‌లోని అనేక ప్రాంతాల్లో భారత్, చైనా సైనికుల మధ్య తరచుగా ముఖాముఖి సంఘర్షణలు, ప్రతిష్టంభనలు చోటు చేసుకుంటున్నాయని, ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ (ఐటిబిపి) డైరెక్టర్ జనరల్ ఇటీవల ధ్రువీకరించిన సంగతి తెలిసిందే. అంతేకాకుండా అరుణాచల్ ప్రదేశ్‌ను తన భూభాగంగా చైనా పేర్కొంటూ దానిని దక్షిణ టిబెట్‌గా పిలుస్తోంది. ఈ నేపథ్యంలో భారత్ తన మౌలిక సదుపాయాల అభివృద్ధిని, ముఖ్యంగా సరిహద్దు ప్రాంతాల్లో రహదారులు, వంతెనలు, రవాణా వ్యవస్థలు, ఇతర వ్యూహాత్మక నిర్మాణాలను మరింత వేగంగా పూర్తి చేయడం తప్పనిసరి. అయితే అరుణాచల్ ప్రదేశ్ లోని సరిహద్దు ప్రాంతాల్లో నివసించే ప్రజలను విశ్వాసంలోకి తీసుకోవడం, వారి ఆందోళనలను పరిష్కరించడం, ప్రాజెక్టు ఎందుకు చేపట్టవలసి వచ్చిందో ప్రజలకు వివరించడం, ఎలాంటి నష్టాలు సంభవించవని భరోసా ఇవ్వడం ఇవన్నీ ప్రభుత్వ బాధ్యతలు. సరిహద్దునున్న ప్రజలు దేశానికి మొదటి రక్షణ కవచంగా ఉండడమే కాకుండా, తమ భూమికి సంరక్షకులు. సాయుధ దళాలకు వీరి మద్దతు చాలా అవసరం. కానీ ప్రజలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ప్రాజెక్టు నిర్మాణాన్ని వ్యతిరేకిస్తున్న కార్యకర్తలను అరెస్టు చేయడం మరింత ఉద్రిక్తతలకు దారితీసింది. గత రెండు మూడు రోజులుగా నిరసనలు హింసాకాండకు దారితీశాయి. హింస ప్రభావిత జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో ఆదివారం కూడా భారతీయ నాగరిక్ సురక్షా సంహిత లోని సెక్షన్ 163 కింద నిషేధాజ్ఞలు విధించారు. కేంద్ర హోం మంత్రిత్వశాఖ సుమారు 250 మంది ర్యాపిడ్ యాక్షన్ ఫోర్సు (ఆర్ఎఎఫ్) సిబ్బందిని విమానం ద్వారా ముంబై నుంచి అరుణాచల్ ప్రదేశ్‌కు తరలించింది. తూర్పు సియాంగ్ జిల్లా ప్రధాన కేంద్రం పాసీఘాట్‌లో ఆర్‌పిఎఫ్ సిబ్బందిని మోహరింప చేశారు. ఇప్పటికే హింస ప్రభావిత ప్రాంతాల్లో కేంద్ర రిజర్వు పోలీస్ ఫోర్సుకు చెందిన అనేక బృందాలు మోహరించి ఉన్నాయి. శుక్రవారం రాత్రంతా నిరసనకారులు విధ్వంసకాండ సాగించారు. మరిన్ని కనుగొనండి వార్తాపత్రిక యాక్సెస్ ప్రాంతీయ వార్తలు సేవ రాష్ట్ర వార్తలు సేవ-చాశ్రీంశీ =ఘుఃు – ఏది అనుమానాస్పదం? జాతీయ జలవిద్యుత్ సంస్థ (ఎన్‌హెచ్‌పి) కార్యాలయానికి, పోలీస్ స్టేషన్‌లో పార్కు చేసిన అనేక వాహనాలను తగుల బెట్టారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కాలింగ్ మోయాంగ్, మరో ఇద్దరు ఎంఎల్ఎల ఇళ్లను ధ్వంసం చేశారు. భద్రతాధికారులతో సంఘర్షణకు పాల్పడ్డారు. ఈ నేపథ్యంలో అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి పెమాఖండ్ ప్రాంతీయ గిరిజనవర్గాల తోను, ఇతర సామాజిక వర్గా లతోను ఆదివారం చర్చలు జరిపారు. ప్రాజెక్టుపై తప్పుడు సమాచారం, దురభిప్రాయాలు వ్యాప్తి చెందుతున్నాయని, వాటిని నమ్మవద్దని సూచించారు. సియాంగ్‌లోయ ప్రజల ఆకాంక్షలకు, హక్కులకు ఎలాంటి నష్టం జరగదని, అలాగే జాతీయ ప్రయోజనాలను కూడా దృష్టిలో పెట్టకోవాలని సూచించారు. కానీ నిరసనకారులు తమ డిమాండ్లను నెరవేర్చాలని పట్టుపడుతున్నారు. జలవిద్యుత్ ప్రాజెక్టును రద్దు చేయాలని, మోహరించి ఉన్న సాయుధ దళాలను తిరిగి వెనక్కు పంపాలని, అరెస్టయిన పదిమంది నిరసనకారులను తక్షణం విడుదల చేయాలని, సస్పెండైన విలేజీ చీఫ్‌లను తిరిగి నియమించాలని డిమాండ్ చేస్తున్నారు. సియాంగ్ ప్రాంత ప్రజల ఆందోళనలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైతే ఇది ఇతర సమస్యలకు దారి తీస్తుంది. ప్రజల్లో పెల్లుబుకుతున్న నిరసనను తమ ప్రయోజనాలకు అనువుగా ఉపయోగించుకోవడానికి వ్యతిరేక శక్తులకు అవకాశం కల్పించినట్టు అవుతుంది.

టీడీపీకి అస్త్రంగా యలహంక ప్యాలెస్

విజయవాడ, అక్టోబరు 27 : ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మరోసారి కుటుంబ వివాదం చర్చనీయాంశంగా మారింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన 'కంస మామ' వ్యాఖ్యలు రాజకీయంగా తీవ్ర చర్చకు దారితీశాయి. బెంగళూరులోని యలహంక ప్యాలెస్‌లో తన కుమార్తె అంజలి రెడ్డి వివాహం నిర్వహించుకోవడానికి అనుమతి ఇవ్వలేదంటూ జగన్‌పై వస్తున్న కథనాల నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఇప్పటికే రాజకీయ ప్రత్యర్థుల విమర్శలను ఎదుర్కొంటున్న జగన్‌కు, కుటుంబ వ్యవహారాలు మరో కొత్త ఇబ్బందిగా మారుతున్నాయనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. వైఎస్ షర్మిల తన కుమార్తె వివాహాన్ని బెంగళూరులోని కుటుంబానికి చెందిన యలహంక ప్యాలెస్‌లో నిర్వహించాలని భావించినట్లు వార్తలు వెలువడ్డాయి. అయితే, ఆ భవనాన్ని ఉపయోగించుకునేందుకు జగన్ అనుమతి నిరాకరించినట్లు పలు కథనాలు పేర్కొంటున్నాయి. భద్రత, వ్యక్తిగత గోప్యత వంటి అంశాలను ఇందుకు కారణాలుగా చూపినట్లు సమాచారం. ఈ వ్యవహారంలో వైఎస్ విజయమ్మ కూడా జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నించినట్లు వార్తలు రావడంతో వివాదం మరింత విస్తృతమైంది. అయితే, ఈ పరిణామాలపై కుటుంబ సభ్యుల నుంచి వెలువడే అధికారిక వివరణలు, వాస్తవ పరిస్థితులు పూర్తిగా స్పష్టమయ్యే వరకు ప్రచారంలో ఉన్న అంశాలను నిర్ధారిత వాస్తవాలుగా చూడలేం. అయినప్పటికీ, ఈ వివాదం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ముఖ్యంగా చంద్రబాబు చేసిన 'కంస మామ' వ్యాఖ్య ఈ వ్యవహారానికి రాజకీయ రంగు పులిమింది. జగన్‌ను వ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకున్న ఈ వ్యాఖ్య సామాజిక మాధ్యమాల్లోనూ చర్చనీయాంశమైంది. జగన్ రాజకీయ ప్రస్థానంలో షర్మిల పాత్రను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రారంభ దశలో కీలకంగా భావిస్తారు. పార్టీ బలోపేతం కోసం ఆమె రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేపట్టి ప్రజల్లోకి వెళ్లారు. జగన్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తూ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపారు. కుటుంబం, రాజకీయాలు రెండింటిలోనూ ఒకప్పుడు కనిపించిన ఈ అనుబంధం ఇప్పుడు తీవ్ర విభేదాల కారణంగా చర్చకు వస్తోంది. కాలక్రమేణా జగన్, షర్మిల మధ్య రాజకీయ విభేదాలు పెరిగాయి. షర్మిల కాంగ్రెస్ పార్టీలో కీలక బాధ్యతలు చేపట్టడం, ఏపీ రాజకీయాల్లో జగన్‌కు వ్యతిరేకంగా తన స్వరాన్ని వినిపించడం ఈ దూరాన్ని మరింత పెంచిన పరిణామాలుగా రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఇప్పుడు కుటుంబ ఆస్తులు, వాటి వినియోగం వంటి అంశాలు కూడా వివాదంలోకి రావడంతో ఈ వ్యవహారం రాజకీయాలకు అతీతంగా కుటుంబ సంబంధాలపైనా ప్రభావం చూపుతోంది. ఆస్తులకు సంబంధించిన వివాదాలు న్యాయపరమైన వేదికలకు చేరినట్లు వచ్చిన వార్తలు ఈ సమస్య ఎంత సంక్లిష్టంగా మారిందో తెలియజేస్తున్నాయి. ప్రజల కోసం పోరాడే నాయకుడిగా, రాజకీయ ప్రత్యర్థులను ధీటుగా ఎదుర్కొనే వ్యక్తిగా జగన్ తన రాజకీయ ప్రతిష్ఠను నిర్మించుకున్నారు. అయితే, వ్యక్తిగత జీవితానికి సంబంధించిన వివాదాలు పదేపదే బహిరంగ చర్చకు రావడం ఆయన ప్రత్యర్థులకు విమర్శలు చేసేందుకు అవకాశం కల్పిస్తోంది. ముఖ్యంగా కుటుంబ సభ్యుల మధ్య విభేదాలు రాజకీయ వేదికలపై ప్రస్తావనకు రావడం ప్రజల్లో భిన్నమైన అభిప్రాయాలకు దారితీయవచ్చు. చంద్రబాబు నాయుడు ఈ వివాదాన్ని జగన్‌పై రాజకీయ విమర్శలకు ఉపయోగించుకునే ప్రయత్నం చేస్తున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సాధారణంగా రాజకీయాల్లో విధానాలు, పాలన, అభివృద్ధి, ప్రజా సమస్యలే ప్రధాన చర్చాంశాలుగా ఉండాలి. కానీ వ్యక్తిగత, కుటుంబ వివాదాలు తెరపైకి వచ్చినప్పుడు రాజకీయ చర్చ దిశ మారే అవకాశం ఉంటుంది. జగన్‌పై ఇప్పటికే పలు రాజకీయ అంశాల్లో విమర్శలు చేస్తున్న కూటమి నేతలకు తాజా వివాదం మరో అస్త్రంగా మారే అవకాశం ఉంది. కుటుంబ సభ్యుల మధ్య విభేదాలను ప్రస్తావిస్తూ జగన్ రాజకీయ ప్రతిష్ఠను ప్రశ్నించే ప్రయత్నాలు మరింత పెరగవచ్చు. అయితే, ఈ వివాదం వల్ల జగన్‌కు రాజకీయంగా ఎంత నష్టం జరుగుతుందన్నది ప్రజల స్పందన, తదుపరి పరిణామాలపై ఆధారపడి ఉంటుంది.

నెతన్యాహుకు మరోసారి మద్దతు ప్రకటించిన డొనాల్డ్ ట్రంప్

గెలిస్తే ఇరాన్‌పై చర్యలు కొనసాగిస్తామని నెతన్యాహు సంకేతాలు

నవంబర్ 3లోపు ఇరాన్‌పై దాడి ఉండదని స్పష్టం చేసిన వైట్‌హౌస్

నెతన్యాహు భయానక ప్రచారం చేస్తున్నారని ప్రత్యర్థి విమర్శలు ఇజ్రాయెల్‌లో మంగళవారం జరగనున్న ఎన్నికలకు ముందు ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తన ప్రచారాన్ని ఉద్ధృతం చేశారు. అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తనకు మద్దతు ప్రకటించడాన్ని ప్రముఖంగా ప్రస్తావిస్తూ, తాను తిరిగి అధికారంలోకి వస్తే ఇరాన్‌పై సైనిక చర్యను పునఃప్రారంభించే అవకాశం ఉందని సంకేతాలిచ్చారు. ఆదివారం ట్రంప్ సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ, "మనం ప్రారంభించిన పనిని పూర్తి చేయాలి! ప్రధానిగా బీబీ నెతన్యాహుకే ఓటు వేయండి!" అని పిలుపునిచ్చారు. ఫిబ్రవరిలో ఇరాన్‌కు వ్యతిరేకంగా అమెరికా–ఇజ్రాయెల్ ప్రారంభించిన ఉమ్మడి ప్రచారాన్ని ఉద్దేశించి ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ట్రంప్‌తో తనకున్న సంబంధం అపూర్వమైనదని నెతన్యాహు ఒక టెలివిజన్ కార్యక్రమంలో అన్నారు. తనకు ఓటు వేయాలని ఇజ్రాయెల్ ప్రజలను ట్రంప్ కోరారని తెలిపారు. ఇరాన్ పాలనను కూలదోయడానికి కృషి చేయాలని మొస్సాద్, ఇజ్రాయెల్ రక్షణ దళాలను (ఐడీఎఫ్) ఆదేశించినట్లు ఆయన వెల్లడించారు. ఇరాన్ నుంచి ముప్పును అంతం చేయడానికి ఇదొక్కటే మార్గమని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే, ఈ వ్యాఖ్యలపై వైట్‌హౌస్ స్పందించింది. ఇరాన్ ప్రస్తుతం ఆర్థికంగా, సైనికంగా చాలా బలహీన స్థితిలో ఉందని, ఆంక్షలు కొనసాగుతాయని స్పష్టం చేసింది. నవంబర్ 3న జరగనున్న అమెరికా మధ్యంతర ఎన్నికలకు ముందు ఇరాన్‌పై దాడి చేసే ప్రసక్తే లేదని వైట్‌హౌస్ డిప్యూటీ ప్రెస్ సెక్రటరీ అన్నా కెల్లీ తెలిపారు. మరోవైపు, నెతన్యాహు ప్రధాన ప్రత్యర్థి, మాజీ సైన్యాధిపతి గాడీ ఐసెన్‌కోట్... నెతన్యాహు తీరుపై విమర్శలు గుప్పించారు. ట్రంప్‌ను "ఇజ్రాయెల్ నిజమైన స్నేహితుడు" అని అభివర్ణించిన ఆయన, ఎన్నికల్లో ప్రజలను భయపెట్టి లబ్ధి పొందాలని నెతన్యాహు చూస్తున్నారని ఆరోపించారు.

కష్టే ఫలి అన్నదే ఆదర్శ సూత్రం !

తిరుమల : సోమరితనం మనిషిని మరింత నాశనం చేస్తుంది. ఎదుటి వారిని చూసి ఏడవడం కాదు. ఆ విధంగా పైకి ఎదగడానికి కష్టపడి పని చేయాలి. అటువంటి ఆలోచన మనసులో బలంగా ఉండాలి..మంచి ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి. అంతే తప్ప కస్టపడడానికి సిగ్గు పడితేజీవితం నాశనం అవుతుంది. సోమరితనం మనిషిని మరింత చెడ్డ వ్యక్తిగా మారుస్తుంది... జీవితంలో గొప్ప వ్యక్తి గా ఎదగడానికి కృషి చేయాలి. అలాగే సంతోషంగా ఉండేవాడిలో కక్షలు, కార్పణ్యాలు కనిపించవు. ఇతర ఏ పట్టింపులూ ఉండవు. డబ్బుతో అధికారంతో ప్రమేయం ఉండదు. నిజానికి వారికి శత్రువులే ఉండరు. కొందరు ఎన్ని కష్టాలనైనా అవలీలగా భరిస్తారు. అనారోగ్యం సంసార బాధ్యతలు ఒంటరితనం లాంటి ఎన్నో సమస్యలను ఎదుర్కొంటూనే ఉల్లాసంగా కనిపిస్తారు. మంచి అలవాట్లు జీవనశైలి సైతం సంతోషాన్నిస్తాయి. భూటాన్ రాజ్యం ధనిక దేశం కాదు. కానీ, అక్కడి ప్రజలు ఎప్పుడూ ఆనందంగా ఉంటారట. చాలావరకు వారంతా వజ్రయాన బౌద్ధులు. తొలి శతాబ్దంలో భారతదేశం నుంచి భూటాన్ వెళ్ళిన బౌద్ధ సన్యాసి పద్మసంభవుడు వారికి గురువు. ఆనందంగా జీవించడంలో దైవత్వం ఇమిడి ఉందని ఆయన చెప్పిన సూత్రాన్ని అక్కడి ప్రజలు ఇప్పటికీ నమ్ముతారు. అలాంటి జీవన విధానాలనే పాటిస్తారు. ఆనంద స్థితిని అందుకోవడం కష్టతరం కాదని బుద్ధుడి తొలి శిష్యుల్లో ఒకడైన ఆనందుడు రాసిన దమ్మమార్గం చెబుతోంది. ఆనందం అంతరాంతరాళాల్లోంచి ఉబికి వచ్చేది. అనుభవానికి మరే ఇతర లౌకిక ఊరటకు సంబంధం లేదు.



ఆధ్యాత్మికం

ఖమ్మం జిల్లా వ్యాప్తంగా నేడు ఐఎఫ్‌డబ్ల్యూజే

76వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

ఖమ్మం ప్రతి నిధి, (ది క్రైమ్ న్యూస్) అక్టోబర్ 27: దేశవ్యాప్తంగా జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడుతున్న జాతీయ జర్నలిస్టుల సంఘం ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐఎఫ్‌డబ్ల్యూజే) 76వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను అక్టోబర్ 28న ఖమ్మంలో ఘనంగా నిర్వహించనున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నానాబాల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి అరవపల్లి నగేష్ తెలిపారు. 1950 అక్టోబర్ 28న ఢిల్లీలో స్థాపించబడిన ఐఎఫ్‌డబ్ల్యూజే వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఖమ్మం జిల్లాలోనూ వేడుకలను సామాజిక సేవా కార్యక్రమాలతో నిర్వహించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఖమ్మంలోని అన్నం ఫౌండేషన్‌లో ఉదయం 11 గంటలకు పేదలకు, రోగులకు పండ్ల పంపిణీ, కేక్ కటింగ్, మొక్కలు నాటే కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణతో పాటు సమాజ సేవకు ప్రాధాన్యతనిస్తూ ఈ కార్యక్రమాలను చేపడుతున్నట్లు పేర్కొన్నారు. జర్నలిస్టులు, ఫెడరేషన్ నాయకులు, సభ్యులు, ప్రజాసేవపై ఆసక్తి ఉన్నవారు. ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని నానబాల రామకృష్ణ, అరవపల్లి నగేష్ పిలుపునిచ్చారు.

డాడీ లంబాడీ ప్రజలకు సంక్షేమ పథకాలు అందించాలి

- ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించిన డుంగ్రోత్ శేఖర్ నాయక్

ఖమ్మం ప్రతి నిధి, (ది క్రైమ్ న్యూస్) అక్టోబర్ 27: డాడీ లంబాడి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు రుడావత్ రఘునాయక్ ఆదేశాల మేరకు ఖమ్మం నగరంలో నివసిస్తున్న డాడీ లంబాడీ ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని డాడీ లంబాడీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యదర్శి డుంగ్రోత్ శేఖర్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాడీ లంబాడీ ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన పెండింగ్ చివరి బిల్లులను వెంటనే విడుదల చేయాలని, అర్హులైన వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించాలని, ఎస్టీ రుణాలు మంజూరు చేసి ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. డాడీ లంబాడీ ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు డాడీ లంబాడీ హక్కుల సాధన సమితి తరపున మంగళవారం ఖమ్మం ఆర్డీఓ కార్యాలయంలో ఇన్‌చార్జి అధికారికి వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. ప్రభుత్వం స్పందించి డాడీ లంబాడీ ప్రజల సమస్యలను పరిష్కరించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డుంగ్రోత్ శేఖర్ నాయక్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డుంగ్రోత్ కిషోర్ నాయక్, ధోణవాన్ శ్రీను (టోపీ), ధోణవాన్ నాగరాజు, ధోణవాన్ కీర్తి, డుంగ్రోత్ రమేష్, డి పుష్ప, సరిత, డి రాజేష్, దేవత్ కాళిదాస్, రత్నావత్ ఉపేందర్, డి.మోతి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి శ్రీ కేసీఆర్ గారితో ఎమ్మెల్యే జిఎంఆర్ భేటీ

సోదరుడి కుమారుడి నిశ్చితార్థానికి ఆహ్వానం.

సంగారెడ్డి జిల్లా(ది క్రైమ్ న్యూస్)పటాన్ చేరు : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు (కెసిఆర్) పటాన్ చేరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి (జిఎంఆర్) మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం సాయంత్రం ఎర్రవల్లి లోని కెసిఆర్ గారి ఫామ్ హౌస్ లో రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, సిద్దిపేట శాసనసభ్యులు శ్రీ తన్నీరు హరీష్ రావు గారితో కలిసి కేసీఆర్ ని కలిశారు. ఈ సందర్భంగా ఈ నెల 30వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించనున్న తన సోదరుడు శ్రీ గూడెం మధుసూదన్ రెడ్డి కుమారుడు శ్రీ గూడెం సందీప్ రెడ్డి నిశ్చితార్థ వేడుకకు హాజరు కావాలని కేసీఆర్ ని ఎమ్మెల్యే జిఎంఆర్ గారు ఆహ్వానించారు. అనంతరం విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ కెసిఆర్ కి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

అక్రమ బోర్లపై ఉక్కుపాదం ఎక్కడ? ఒక్కచోటే సీజ్..

మరోచోట అధికారుల మౌనం!

- పద్మశాలి టౌన్‌షిప్‌లో విచ్చలవిడిగా బోర్ల తవ్వకాలపై ఆరోపణలు

- ఒక వ్యక్తి వరుసగా బోర్లు వేస్తున్నా పట్టించుకోవడం లేదా? అధికారుల అండదండలు ఉన్నాయన్న అనుమానాలు

- ఇప్పటివరకు ఎన్ని బోర్లు సీజ్ చేశారు? లెక్కలతో సహా వివరాలు వెల్లడించాలని ఆర్టీఐ కార్యకర్త తాడూరి గగన్ కుమార్ డిమాండ్

మేడ్చల్, అక్టోబర్ 27(ది క్రైమ్ న్యూస్) : అక్రమ బోర్ల తవ్వకాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రకటిస్తున్న కాప్రా రెవెన్యూ అధికారులు ఆచరణలోనూ అదే స్థాయిలో వ్యవహరిస్తున్నారా? నిబంధనలు ఉల్లంఘించే వారిపై ఉక్కుపాదం మోపుతున్నామని చెబుతున్న అధికారులు, మండలంలోని అన్ని ప్రాంతాల్లోనూ సమానంగా తనిఖీలు నిర్వహిస్తున్నారా? ఒకచోట అక్రమ బోరును సీజ్ చేసిన అధికారులు, మరోచోట వరుసగా బోర్లు వేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నా ఎందుకు స్పందించడం లేదనే ప్రశ్నలు ఇప్పుడు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాప్రా మండల పరిధిలోని చర్లపల్లి ప్రాంతం ఈసీ నగర్‌లో ఇటీవల అర్ధరాత్రి అనుమతులు లేకుండా వేసిన బోరును రెవెన్యూ అధికారులు సీజ్ చేయడం ఒకవైపు హర్షణీయం కాగా, మరోవైపు పద్మశాలి టౌన్‌షిప్‌లో జరుగుతున్నాయని ఆరోపణలు వస్తున్న బోర్ల తవ్వకాలపై అధికారుల వైఖరి విమర్శలకు తావిస్తోంది. ఈసీ నగర్‌లో అక్రమంగా బోర్ వేసినట్లు గుర్తించిన రెవెన్యూ అధికారులు సీజ్ చర్యలు చేపట్టారు. అనుమతులు లేకుండా బోర్లు వేస్తే ఎంతటివారినైనా ఉపేక్షించబోమని, నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు. అయితే కాప్రా మండల పరిధిలోని పద్మశాలి టౌన్‌షిప్‌లో శని, ఆది, సోమవారాల్లో వరుసగా బోర్లు వేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక వ్యక్తి విచ్చలవిడిగా బోర్లు వేస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఇతర బోర్ల యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. ఈ వ్యవహారంలో అధికారుల అండదండలు ఉన్నాయా? అనే అనుమానాలను సైతం వారు వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ ఆరోపణలు ఇంకా అధికారికంగా నిర్ధారణ కాలేదు. వీటిపై రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాల్సిన అవసరం ఉంది. నిబంధనలు అందరికీ సమానంగా వర్తించాల్సినప్పుడు, ఒక ప్రాంతంలో అక్రమ బోరును సీజ్ చేసి మరో ప్రాంతంలో జరుగుతున్నాయని ఆరోపణలు వస్తున్న తవ్వకాలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అనుమతులు తీసుకొని నిబంధనల ప్రకారం బోర్లు వేయాలనుకునే వారు ఒకవైపు ఉంటే, ఎలాంటి అనుమతులు లేకుండా బోర్లు వేస్తున్నారనే ఆరోపణలు మరోవైపు రావడం ఆందోళన కలిగిస్తోంది. పద్మశాలి టౌన్‌షిప్‌లో జరుగుతున్న తవ్వకాలపై అధికారులు తక్షణమే దృష్టి సారించి, అనుమతులు ఉన్నాయా లేదా పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు. ఎవరికైనా ప్రత్యేక వెసులుబాటు కల్పిస్తున్నారనే అనుమానాలకు తావులేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని డిమాండ్ చేస్తున్నారు. కాప్రా మండల పరిధిలో అక్రమ బోర్లపై అధికారులు ఇప్పటివరకు ఎన్ని తనిఖీలు నిర్వహించారు? ఎన్ని బోర్లను అక్రమంగా గుర్తించారు? వాటిలో ఎన్ని బోర్లను సీజ్ చేశారు? ఏయే కాలనీల్లో చర్యలు చేపట్టారు? నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు? అనే వివరాలను అధికారులు ప్రజలకు వెల్లడించాల్సిన అవసరం ఉంది. ఒక్క ఈసీ నగర్‌లో బోరును సీజ్ చేసి చేతులు దులుపుకుంటే సరిపోదని, మండలవ్యాప్తంగా జరిగిన తవ్వకాలపై సమగ్ర వివరాలు వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు. సీజ్ చేసిన బోర్ల సంఖ్య, తనిఖీలు నిర్వహించిన ప్రాంతాలు, తీసుకున్న చర్యల వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచితేనే అధికారుల చర్యలపై స్పష్టత వస్తుందని పేర్కొంటున్నారు. బోర్ల తవ్వకాలకు సంబంధించి వర్తించే నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంది. భూగర్భ జలాల వినియోగం, నీటి వనరుల పరిరక్షణ దృష్ట్యా బోర్ల తవ్వకాలపై నిరంతర పర్యవేక్షణ అవసరం. పద్మశాలి టౌన్‌షిప్‌లో బోర్లు వేస్తున్నారనే ఆరోపణలపై క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించి, అనుమతుల వివరాలను తనిఖీ చేయాలని ప్రజలు కోరుతున్నారు. అక్రమ తవ్వకాలకు ఎవరైనా సహకరిస్తున్నారనే ఆరోపణల్లో వాస్తవాలు ఉంటే వాటిని కూడా విచారణ ద్వారా తేల్చాలని డిమాండ్ చేస్తున్నారు. ఈసీ నగర్‌లో రెవెన్యూ అధికారులు చేపట్టిన సీజ్ చర్యలను స్వాగతిస్తూనే, పద్మశాలి టౌన్‌షిప్‌లో జరుగుతున్నాయని ఆరోపణలు వస్తున్న బోర్ల తవ్వకాలపై కూడా అదే కఠిన వైఖరి అవలంబించాలని ఆర్టీఐ కార్యకర్త తాడూరి గగన్ కుమార్ కోరుతున్నారు. ఇప్పటివరకు ఎన్ని అక్రమ బోర్లను సీజ్ చేశారో, ఎన్ని ఫిర్యాదులు అందాయో, వాటిపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో స్పష్టమైన వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేస్తున్నారు. అక్రమ బోర్లపై చర్యలు తీసుకుంటున్నామని చెప్పడమే కాకుండా, ఆ చర్యలకు సంబంధించిన లెక్కలను కూడా ప్రజలకు తెలియజేయాలని కోరుతున్నారు. పద్మశాలి టౌన్‌షిప్‌లోని ఆరోపణలపై అధికారులు ఎప్పుడు స్పందిస్తారు? ఇప్పటివరకు ఎన్ని బోర్లు సీజ్ చేశారనే వివరాలు ఎప్పుడు వెల్లడిస్తారు? అనే ప్రశ్నలకు కాప్రా రెవెన్యూ అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు దృష్టి సారించి సమగ్ర విచారణ చేపడతారా లేదా అనేది వేచి చూడాలి.

రైతులు దళారుల బారిన పడకుండా ఐకేపీ, సింగిల్ విండో కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

సుల్తానాబాద్ , అక్టోబర్ 27(ది క్రైమ్ న్యూస్): రైతులు కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడంలో సాగునీరు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడా రాజీ పడకుండా పనిచేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు స్పష్టం చేశారు. మంగళవారం సుల్తానాబాద్ మండలం కనుకుల గ్రామంలో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ... వర్షాకాలం పంటల విషయంలో రైతులు దళారుల చేతుల్లో మోసపోకుండా ఉండేందుకు ఐకేపీ సింగిల్ విండో సొసైటీల ద్వారా కొనుగోలు కేంద్రాలను అందుబాటులోకి తెస్తున్నట్లు తెలిపారు. రైతులకు బయట మార్కెట్‌లో ఎక్కువ ధర వస్తే అక్కడ అమ్ముకోవచ్చునని, లేదా ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనైనా అమ్ముకోవచ్చని, ఇది పూర్తిగా రైతు ఇష్టమని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించే రైతులకు క్వింటాలుకు రూ. 2,462 మద్దతు ధర లభిస్తుందని, ధాన్యం అమ్ముకున్న 48 గంటల్లోనే నేరుగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని తెలిపారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లకు క్వింటాలుకు రూ. 500 బోనస్ అందిస్తోందని, దీంతో బోనస్‌తో కలిపి రైతుకు క్వింటాలుకు రూ. 2,962 లభిస్తుందని వివరించారు. ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీ శ్రీధర్ బాబుల సహకారంతో పెద్దపల్లి నియోజకవర్గంలో ఒక్క గుంట పొలం కూడా ఎండకుండా సాగునీరు అందించినట్లు గుర్తుచేశారు. రైతులకు ఎమ్మెల్యే సూచనలు: తూకంలో మోసాలకు చెక్: కొనుగోలు కేంద్రాల్లో తూకం విషయంలో ఇన్చార్జులు ఎవరైనా రైతులను ఇబ్బంది పెడితే, వారిని తక్షణమే విధుల్లోంచి తొలగిస్తామని హెచ్చరించారు. తుఫాను జాగ్రత్తలు: ప్రస్తుత తుఫాను ప్రభావం ఉన్నందున, రైతులు పంట కోసిన తర్వాత ధాన్యం తడవకుండా పాలిథిన్ కవర్లు కప్పుకోవాలని సూచించారు. ఆరుతడి పంటల వైపు మొగ్గు: 'సూపర్ ఎల్ నినో' ప్రభావం ఉన్నందున వేసవిలో వరికి బదులు ఆరుతడి పంటలు వేసుకోవాలని, బావి నీటితో ఒక ఎకరం వరి వేసే బదులు రెండున్నర ఎకరాల ఆరుతడి పంటలు సాగు చేసుకోవచ్చని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్, కనుకుల సింగిల్ విండో చైర్మన్, సుల్తానాబాద్ మండల పార్టీ అధ్యక్షులు, సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

ఏఐఎంఐఎం టౌన్ నూతన కమిటీ ఏర్పాటు...

మైనారిటీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం: అధ్యక్షుడు సయ్యద్ ఉమైర్ అహ్మద్, ఉపాధ్యక్షుడు మొహమ్మద్ ఇమ్రాన్

పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) : ఆల్ ఇండియా మజ్లిస్-ఎ-ఇత్తెహాదుల్ ముస్లిమీన్ (ఏఐఎంఐఎం) పార్టీ అధ్యక్షుడు బ్యారిస్టర్ అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాల మేరకు పెద్దపల్లి టౌన్ నూతన కమిటీని ఏర్పాటు చేసినట్లు పార్టీ నాయకులు తెలిపారు. నూతన కమిటీ సభ్యుల పరిచయంతో పాటు పార్టీ విధివిధానాలు, భవిష్యత్ కార్యాచరణను వివరించేందుకు మంగళవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన టౌన్ అధ్యక్షుడు సయ్యద్ ఉమైర్ అహ్మద్ మాట్లాడుతూ, పార్టీ నాయకత్వం తమపై ఉంచిన నమ్మకానికి అనుగుణంగా పెద్దపల్లి పట్టణంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకొని, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. మైనారిటీల సంక్షేమం, ప్రజా సమస్యల పరిష్కారం, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం తమ కమిటీ ప్రధాన లక్ష్యాలని స్పష్టం చేశారు. నూతన కార్యవర్గ సభ్యులందరినీ సమన్వయం చేసుకుంటూ ఐకమత్యంతో ముందుకు సాగుతామని తెలిపారు. నూతన టౌన్ కమిటీ ఉపాధ్యక్షుడు, లీగల్ అడ్వైజర్ మొహమ్మద్ ఇమ్రాన్ అడ్వకేట్ మాట్లాడుతూ, పెద్దపల్లి పట్టణంలోని మైనారిటీల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ప్రజలకు ఏవైనా సమస్యలు ఎదురైతే కలెక్టర్, తహసీల్దార్, పోలీసు అధికారులతో పాటు సంబంధిత శాఖల అధికారులను సంప్రదించి న్యాయం జరిగేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. పెద్దపల్లిలో మైనారిటీలకు ఉపయోగపడేలా ఫంక్షన్ హాల్, షాదీఖానా నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఉందని మొహమ్మద్ ఇమ్రాన్ తెలిపారు. గతంలో ఈ అంశంపై హామీలు ఇచ్చినప్పటికీ పనులు ఆశించిన స్థాయిలో ముందుకు సాగడం లేదన్నారు. ఇప్పటికే స్థలం కేటాయించినట్లు చెబుతున్న మైనారిటీ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని, ప్రహరీ గోడ నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారులను కోరారు. అదేవిధంగా, పెద్దపల్లిలోని కమాన్ సమస్యను సంబంధిత శాఖల సమన్వయంతో, నిబంధనలకు అనుగుణంగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఈ సమస్యపై అధికారులు చొరవ చూపాలని కోరారు. పార్టీ కార్యకలాపాల నిర్వహణ కోసం పెద్దపల్లిలో ప్రత్యేక కార్యాలయాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని, త్వరలోనే కార్యాలయాన్ని అందుబాటులోకి తీసుకువస్తామని వెల్లడించారు. పెద్దపల్లి టౌన్ నూతన కమిటీ అధ్యక్షుడిగా సయ్యద్ ఉమైర్ అహ్మద్, ఉపాధ్యక్షుడు, లీగల్ అడ్వైజర్‌గా మొహమ్మద్ ఇమ్రాన్ అడ్వకేట్, ప్రధాన కార్యదర్శిగా మొహమ్మద్ కలీమ్ ఎన్నికైనట్లు నాయకులు తెలిపారు. జాయింట్ సెక్రటరీలుగా మొహమ్మద్ ఇర్ఫాన్ అలీ, ఖాజా మోహినుద్దీన్, సయ్యద్ ముజాహిద్, షేక్ బర్కత్, కోశాధికారిగా ముఫ్తి ఇంతియాజ్ ఖాన్‌ను ఎంపిక చేశారు. కార్యవర్గ సభ్యులుగా షేక్ పర్వేజ్, సయ్యద్ ఇమ్రానుద్దీన్, మొహమ్మద్ ముజీబుద్దీన్, మొహమ్మద్ అబ్దుల్ ఫర్హాన్, షోయబ్ ఖాన్, మొహమ్మద్ ముజీబ్ ఖాన్‌లను నియమించినట్లు వెల్లడించారు. ఈ విలేకరుల సమావేశంలో మొహమ్మద్ జియావుద్దీన్, మొహమ్మద్ అస్లాం, మొహమ్మద్ ఫర్హాన్, అఫ్జల్, షేక్ హజ్, అయ్మాన్ ఖాన్, మొహమ్మద్ గయాజ్, సబీర్ పాషా, అయాన్ పాషా, సయ్యద్ తౌఫీక్ తదితరులు పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో 17 మందికి జైలు శిక్ష, జరిమానా.

కూకట్ పల్లి అక్టోబర్ 26 (ది క్రైమ్ న్యూస్) : మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై మేడ్చల్ ట్రాఫిక్ పోలీసులు చేపడుతున్న తనిఖీల్లో భాగంగా నమోదైన కేసుల్లో న్యాయస్థానం కఠిన నిర్ణయం తీసుకుంది. మంగళవారం మేడ్చల్ లోని ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి-కమ్-ఎ×× అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ న్యాయస్థానంలో మొత్తం 24 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు విచారణకు వచ్చాయి. విచారణ అనంతరం న్యాయస్థానం 24 కేసులను పరిష్కరించగా, అందులో 17 మందికి జైలు శిక్ష తో పాటు జరిమానా విధించింది. 11 మందికి: 02 రోజుల జైలు శిక్ష, నలుగురికి 03 రోజుల జైలు శిక్ష, ఇద్దరికి 05 రోజుల జైలు శిక్ష. న్యాయస్థానం నిందితులందరికీ కలిపి మొత్తం 22,500/- జరిమానా విధించింది. మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల వారి ప్రాణాలకే కాకుండా, రోడ్డు పై వెళ్లే ఇతర అమాయకుల ప్రాణాలకు కూడా ప్రమాదమని, నిబంధనలు ఉల్లంఘిస్తే జైలు శిక్ష తప్పదని, వాహనదారులు విధిగా ట్రాఫిక్ నియమాలను పాటించి సహకరించాలని ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

న్యాయం కోసం బాధితుడి ఆవేదన

- విచారణ జరపాలని వినతి

రామగిరి ,అక్టోబర్ 27(ది క్రైమ్ న్యూస్):- తనకు న్యాయం చేయాలని కోరుతూ మంథనికి చెందిన బండం చంద్రశేఖర్ అనే వ్యక్తి ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన తన భార్యతో కలిసి మాట్లాడుతూ తాను 2015-2017 మధ్య ముత్యాల గ్రామము లోని సోలార్ కంపెనీలో పనిచేశానని, అక్కడ పీఎఫ్ విషయంలో జరిగిన వివాదంలో తనకు సంబంధం లేకపోయినా తనపై కేసు నమోదైందని తెలిపారు. ఆ తర్వాత పెద్దల సమక్షంలో పంచాయతీ జరిగి 2018లో రూ. 5 లక్షలు చెల్లించానని, అయినా కేసు కొనసాగిందని, తర్వాత ఆ కేసు డిస్మిస్ అయ్యిందని ఆయన పేర్కొన్నారు. 2021లో సూరయ్యపల్లి గ్రామ పంచాయతీలో ఇంటి స్థలం కొని ఇల్లు నిర్మించుకున్నానని, ఆ ఇంటికి నంబర్ ఇవ్వడంలో ఇబ్బందులు ఎదురయ్యాయని ఆరోపించారు. తన నూతన ఇంటిపై తీసుకున్న లోన్ కు సంబంధించి 3 ఈఎంఐలు చెల్లించలేకపోవడంతో ఫైనాన్స్ సంస్థ ఇంటిని సీజ్ చేసిందని, ఆ క్రమంలో తన ఇంటిని తక్కువ ధరకు విక్రయించాలని తనను బెదిరింపులకు గురిచేస్తున్నారని ఆయన ఆరోపణ. ఇంటి విక్రయానికి సంబంధించి 2025 జనవరిలో అగ్రిమెంట్ రాయించుకుని, అడ్వాన్స్ ఇచ్చినట్లుగా చూపి, మిగతా డబ్బులు ఇవ్వకుండా, ఇప్పుడు అదే ఇంటిని బ్యాంకు అధికారులతో మాట్లాడుకుని మంథని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల కిరణ్ తన తమ్ముడి పేరుపై ఆన్‌లైన్ బిడ్ ద్వారా రూ. 39 లక్షలకు కొనుగోలు చేసే ప్రయత్నం చేస్తున్నారని బాధితుడు ఆరోపిస్తున్నారు. ఈ విషయాన్ని తాను మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి కూడా తీసుకెళ్లానని, తనకు న్యాయం జరగలేదని బండం చంద్రశేఖర్ ఆవేదన వ్యక్తం చేశారు. తనకు న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేస్తున్నారు.

రామగుండంలో గులాబీ జెండా ఎగరాలి

- బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ దిశానిర్దేశం

గోదావరి ఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్) : రామగుండం నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసి, రానున్న రోజుల్లో గులాబీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. మంగళవారం కేటీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డిని, రామగుండంలో ఇటీవల నిర్వహించిన సింగరేణి కార్మిక గర్జన కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు కేటీఆర్ ప్రత్యేకంగా అభినందించారు. సింగరేణి కార్మికుల సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, వారి హక్కుల పరిరక్షణ కోసం నిర్వహించిన కార్యక్రమంలో హరీష్ రెడ్డి పోషించిన పాత్రను ప్రశంసించారు. ఈ సందర్భంగా రామగుండం నియోజకవర్గంలోని రాజకీయ పరిస్థితులు, పార్టీ భవిష్యత్తు కార్యాచరణ, సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు తదితర అంశాలపై ఇరువురు చర్చించారు. రానున్న రోజుల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు మరింత చేరువ కావాలని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహించాలని కేటీఆర్ సూచించారు. బీఆర్ఎస్ పార్టీపై ప్రజల్లో విశ్వాసాన్ని మరింత పెంచేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు.

వైనాల సాంబయ్య నేత్రాలు ఇద్దరికీ కంటి చూపు

సదాశయ ఫౌండేషన్ సేవలు అమోఘం - మంత్రి శ్రీధర్ బాబు

రామగిరి,అక్టోబర్ 27 (ది క్రైమ్ న్యూస్):-మరణం తర్వాత కూడా ఇతరుల జీవితాల్లో వెలుగులు నింపవచ్చని నిరూపించారు వైనాల సాంబయ్య. ఆయన చేసిన నేత్రదానం ఇద్దరు అంధులకు నూతన కంటి చూపును ప్రసాదించింది అని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు.మంగళవారం రోజున కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామంలో వైనాల సాంబయ్య సంతాప సభ నిర్వహించి సాంబయ్య కుటుంబ సభ్యులకు సత్కరించి ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పందించారు. "సాంబయ్య అమరజీవి. ఒకరి మరణం ఇద్దరికి చూపునివ్వడం గొప్ప విషయం. వారి కుటుంబ సభ్యుల ఔదార్యం అభినందనీయం. నేత్రదానాన్ని ప్రోత్సహిస్తున్న సదాశయ ఫౌండేషన్ సేవలు అమోఘం" అని మంత్రి కొనియాడారు.ప్రతి ఒక్కరూ నేత్రదానం చేయడానికి ముందుకు రావాలని, చూపులేని వారికి అండగా నిలవాలని మంత్రి శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. నేత్రదానంలో కుటుంబ సభ్యులు వైనాల రాజు, వైనాల వినోద్ ముందుకు రావడం మంచి పరిణామమని అన్నారు. అలాగే కమాన్ పూర్ లైన్స్ క్లబ్ వారు సైతం నేత్రదానం, అవయవ దానంపై మంచి అవగాహన కల్పించి ప్రజలకే మన్ననలు పొందుతున్నారని పేర్కొన్నారు. అలాగా ప్రతి ఒక్కరూ అవయవదానానికి ముందుకు రావాలని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సదాశివ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి,నూక రమేష్, లైన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు సాన రామకృష్ణారెడ్డి, నల్లవెల్లి శంకర్, కోలేటి మారుతి, ఇనగంటి భాస్కరరావు, జబ్బార్ ఖాన్, అనంత రాములు, కవిత తోపాటు సాంబయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఫుట్‌బాల్ నేషనల్ పోటీలకు ఎంపికైన ట్రినిటీ విద్యార్థి

అభినందనలు తెలియజేసిన ట్రినిటీ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ డైరెక్టర్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి

పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) : ట్రినిటీ స్కూల్ ఆఫ్ లెర్నింగ్, సీ బీ ఎస్ ఈ లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థి జడల ఆర్య ఫుట్‌బాల్ నేషనల్ పోటీలకు ఎంపిక కావడం అభినందనీయమని ట్రినిటీ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ డైరెక్టర్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి పేర్కొన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి జాతీయ స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైన ఆర్యను ఆమె ప్రత్యేకంగా అభినందించారు.ఉత్తరప్రదేశ్‌లో జరగనున్న జాతీయ స్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో ఆర్య ప్రతిభ కనబరిచి విజయం సాధించాలని డాక్టర్ దాసరి మమతా రెడ్డి గారు ఆకాంక్షించారు. క్రీడలతో పాటు విద్యలోనూ విద్యార్థులు రాణించేలా ప్రోత్సహించడం ఎంతో ముఖ్యమని తెలిపారు.ఈ సందర్భంగా ఆర్య తండ్రి జడల సురేందర్ గారిని, విద్యార్థికి శిక్షణనిస్తూ ప్రోత్సహించిన పీ.ఈ.టీ. (ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్)ను డాక్టర్ దాసరి మమతా రెడ్డి అభినందించారు. విద్యార్థి జాతీయ స్థాయికి ఎదగడంలో తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల కృషి ఎంతో కీలకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ట్రినిటీ స్కూల్ ఆఫ్ లెర్నింగ్ ప్రిన్సిపల్ ముఖర్జీ జడల ఆర్యకు అభినందనలు తెలియజేశారు. ఆర్య భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు, ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

ధంసలాపురం చెరువులో గుర్రపుడెక్క

తొలగింపునకు ప్రత్యేక యంత్రంతో చర్యలు

-జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

ఖమ్మం ప్రతి నిధి, (ది క్రైమ్ న్యూస్) అక్టోబర్ 27: స్థానిక ధంసలాపురం చెరువులో విస్తరించిన గుర్రపుడెక్క మొక్కలను ప్రత్యేక యంత్రం ద్వారా తొలగింపును జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ మంగళవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ చెరువులో నీటి ఉపరితలంపై పెద్దఎత్తున విస్తరించిన గుర్రపుడెక్క, ఇతర జలకలుపు మొక్కలను తొలగించేందుకు అక్వాటిక్ వీడ్ హార్వెస్టర్ అనే ప్రత్యేక యంత్రాన్ని వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఈ యంత్రం ద్వారా గుర్రపుడెక్క తొలగింపు ప్రక్రియ వేగవంతంగా సాగడంతో పాటు, మానవ శ్రమ కూడా తగ్గుతుందని తెలిపారు. చెరువుల్లో గుర్రపుడెక్క అధికంగా విస్తరించడం వల్ల నీటి ఉపరితలంపై సూర్యరశ్మి ప్రసరణ తగ్గుతుందని, నీటిలో ఆక్సిజన్ స్థాయులపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. చెరువుల్లో గుర్రపుడెక్కను తొలగించడం ద్వారా నీటి పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు, జలవనరులను పరిశుభ్రంగా ఉంచేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. అధికారులు పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, గుర్రపుడెక్క తొలగింపు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా మత్స్యశాఖ సహాయ సంచాలకులు ఏ. మల్లేశం, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ జయచందర్, మున్సిపల్ కార్పొరేషన్ డీఈ నవ్యజ్యోతి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

చెత్తతో మంథని గోదావరి... భక్తికి, శుభ్రతకు మధ్య చెత్త అడ్డుగోడ..

-పవిత్ర గౌతమీ గంగకు పట్టిన చెత్త గండం... దక్షిణ గంగ ఏమైంది?

-పితృ దేవతలకు మోక్షం... గోదావరికి మాత్రం దుఃఖం

-పట్టించుకోని మున్సిపల్, దేవాదాయ శాక అధికారులు...

- డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గొర్రెంకల సురేష్

రామగిరి, అక్టోబర్ 27(ది క్రైమ్ న్యూస్):- తెలంగాణలోని ఆధ్యాత్మిక, చారిత్రక పట్టణమైన మంథనిలో ప్రవహించే పవిత్ర గోదావరి నది (దక్షిణ గంగ, గౌతమీ గంగ) ప్రస్తుతం చెత్తా చెదారంతో జలకళను కోల్పోయిందనీ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గొర్రెంకల సురేష్ అన్నారు.మంథని వద్ద గోదావరి నదికి ఉన్న ప్రధాన ప్రత్యేకత "ఉత్తరవాహిని" లేదా తూర్పుముఖ ప్రవాహం. హిందూ శాస్త్రాల ప్రకారం ఇలాంటి ఉత్తరవాహిని తీరాలలో స్నానం చేస్తే, పితృకార్యాలు చేస్తే అత్యంత పుణ్యఫలం లభిస్తుందని భక్తుల నమ్మకం. కాశీ తర్వాత అంతటి ప్రాముఖ్యత ఉన్న మంథని ఘాట్ కు పుష్కరాల సందర్భంగా రాష్ట్రం నలుమూలల నుండి భక్తులు రానున్నారు.కానీ ప్రస్తుతం మంథని గోదావరి ఘాట్ పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. భక్తులు స్నానం చేసే ఒడ్డు మొత్తం పూజా సామాగ్రి వ్యర్థాలు, ప్లాస్టిక్ కవర్లు, పాత బట్టలు, పూల దండలు, చితాభస్మంతో నిండిపోయి చెత్తకుప్పలా మారింది.పుష్కరాల పేరుతో కోట్లు ఖర్చు చేసే అధికారులు ఇప్పుడు మాత్రం కనీసం శుభ్రం చేయడం లేదు. నిత్యం పితృకార్యాలు జరిగే చోట కనీసం డస్ట్ బిన్లు, బూడిద వేయడానికి ప్రత్యేక స్థలం ఏర్పాటు చేయడం లేదు. మున్సిపల్ సిబ్బంది రోజూ గంగ ఒడ్డున శుభ్రం చేయాల్సి ఉండగా, కనీసం అటువైపు తొంగి చూడటం లేదు.ఇంత పవిత్రమైన గోదావరి పరిసరాలను విగ్రహాలతో నింపి వదిలేశారు తప్ప, మున్సిపల్ సిబ్బంది శుభ్రం చేయడం లేదని,ఇప్పుడే ఇలా ఉంటే పుష్కరాల నాటికి గోదావరిలో నీరు తప్ప చెత్తే నిండి ఉంటుందని, అధికారులు స్పందించి శాశ్వత ప్రక్షాళన చర్యలు చేపట్టాలని భక్తులు,స్థానికుల పక్షాన డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గొర్రెంకల సురేష్ డిమాండ్ చేస్తున్నారు.

రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి సంపూర్ణ సహకారం

ప్రభుత్వం స్పందించకపోతే లక్ష మందితో హైదరాబాద్ లో భారీ నిరసన

పటాన్ చేరు శాసనసభ్యులు, రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గూడెం మహిపాల్ రెడ్డి

సంగారెడ్డి జిల్లా(ది క్రైమ్ న్యూస్)పటాన్ చేరు, గజ్వేల్ లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో వేతన సాధన సభ నూతన రాష్ట్ర కమిటీ ప్రమాణస్వీకారం మహోత్సవం ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ మంత్రివర్యులు హరీష్ రావు, పటాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డ. పల్లె నుండి పట్నం వరకు నిత్యం ప్రజలతో సంబంధాలు కలిగి ఉండే రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని సమస్యల పరిష్కారం కోసం అవసరమైతే రాష్ట్ర రాజధాని లో భారీ నిరసన కార్యక్రమం చేపడతామని పటాన్ చేరు శాసన సభ్యులు, రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రాష్ట్ర స్థాయి గౌరవ వేతన సాధన సభ, రాష్ట్ర కమిటీ ప్రమాణస్వీకారం మహోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావుతో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి విపత్తుల సంభవించిన, కరోనా లాంటి మహమ్మారి మూలంగా లక్షలాదిమంది చనిపోయిన సమయంలోనూ ప్రాణాలకు తెగించి ప్రజలకు నిత్యవసర వస్తువులు అందించడంలో రేషన్ డీలర్ల పాత్ర శ్లాగనీయమన్నారు. క్షేత్రస్థాయిలో రేషన్ డీలర్లు వివిధ సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ రేషన్ డీలర్లకు ఇచ్చిన ప్రధాన హామీలను వెంటనే అమలుపరచాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో డీలర్ల సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో లక్ష మందితో కలిసి రాష్ట్ర రాజధానిలో భారీ నిరసన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. అమలుకు సాధ్యం కానీ హామీలు ప్రకటించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వాటిని అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని విమర్శించారు. రేషన్ డీలర్ల సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్చర్ల శాసనసభ్యులు అనిరుద్ రెడ్డి, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, మాజీ శాసనసభ్యులు ప్రతాప్ రెడ్డి, రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాయికోటి రాజు, సంఘం ప్రతినిధులు, రేషన్ డీలర్లు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలుపై మార్కెట్ ఫీజు వ్యాపారులే చెల్లించాలి

రైతుల నుంచి మార్కెట్ ఫీజు వసూలు చేయరు

లైసెన్సులు పొందకుండా వ్యాపారం నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు

కామారెడ్డి జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి రమ్య

కామారెడ్డి జిల్లా ది క్రైమ్ న్యూస్ (ప్రతినిధి) : కామారెడ్డి జిల్లాలోని పది వ్యవసాయ మార్కెట్ కమిటీల పరిధిలో రైతులు తాము పండించిన వ్యవసాయ ఉత్పత్తులను బహిరంగ మార్కెట్లో ఎక్కడైనా విక్రయించుకోవచ్చని జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి రమ్య తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావంతో దేశంలోని పలు రాష్ట్రాల్లో వ్యవసాయ ఉత్పత్తుల దిగుబడులు తగ్గడంతో తెలంగాణలో పండిన వ్యవసాయ ఉత్పత్తులకు ఇతర రాష్ట్రాల నుంచి డిమాండ్ పెరిగిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన కనీస మద్దతు ధరల కంటే కొన్ని వ్యవసాయ ఉత్పత్తులకు బహిరంగ మార్కెట్లో అధిక ధరలు లభిస్తున్న నేపథ్యంలో వివిధ రాష్ట్రాల వ్యాపారులు కామారెడ్డి జిల్లాకు వచ్చి రైతుల నుంచి నేరుగా లేదా మధ్యవర్తుల ద్వారా వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేస్తున్నారని తెలిపారు.జిల్లాలోని కామారెడ్డి, భిక్కనూరు, గాంధారి, సదాశివనగర్, ఎల్లారెడ్డి, పిట్లం, బాన్సువాడ, బీర్కూర్, బిచ్కుంద, మద్నూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీల పరిధిలో జరిగే కొనుగోళ్లకు సంబంధించి నిబంధనల ప్రకారం మార్కెట్ ఫీజు చెల్లించాల్సిన బాధ్యత కొనుగోలు చేసే వ్యాపారులదేనని స్పష్టం చేశారు. కొనుగోలు చేసిన వ్యవసాయ ఉత్పత్తుల విలువపై ఒక శాతం మార్కెట్ ఫీజును సంబంధిత వ్యాపారులు మార్కెట్ కమిటీలకు చెల్లించాల్సి ఉంటుందని వివరించారు.రైతుల నుంచి మార్కెట్ ఫీజు వసూలు చేయరు మార్కెట్ ఫీజు చెల్లింపు విషయంలో కొందరు మధ్యవర్తులు, దళారులు రైతులకు తప్పుడు సమాచారం అందిస్తూ అపోహలు సృష్టిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఆమె పేర్కొన్నారు. కనీస మద్దతు ధరఆధారంగానే మార్కెట్ ఫీజు చెల్లిస్తామంటూ తనిఖీ కేంద్రాలు, తనిఖీ పాయింట్ల వద్ద మార్కెటింగ్ శాఖసిబ్బందితో వాగ్వాదానికి దిగడం సరికాదన్నారు. రైతులు ముఖ్యంగా గమనించాల్సిన విషయం ఏమిటంటే, మార్కెట్ ఫీజును రైతుల నుంచి వసూలచేయరని, నిబంధనల ప్రకారం వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేసే వ్యాపారులే చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ విషయంపై రైతులు ఎలాంటి అపోహలకు గురికావద్దని సూచించారు. లైసెన్సులు తప్పనిసరిగా పొందాలి మార్కెట్ కమిటీల నుంచి అవసరమైన లైసెన్సులు పొందకుండా వ్యాపారం నిర్వహిస్తున్న మధ్యవర్తులు, దళారులు తప్పనిసరిగా మార్కెటింగ్ శాఖ లేదా సంబంధిత మార్కెట్ కమిటీల ద్వారా లైసెన్సులు పొంది నిబంధనలకు అనుగుణంగా వ్యాపారం నిర్వహించాలని జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి రమ్య సూచించారు. నిబంధనలు పాటించకుండా, అవసరమైన లైసెన్సులు లేకుండా వ్యాపారం కొనసాగించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు దళారులు, మధ్యవర్తులు చెప్పే అవాస్తవ సమాచారాన్ని నమ్మకుండా, మార్కెట్ ఫీజు చెల్లింపు విషయంలో వాస్తవాలను తెలుసుకోవాలని కోరారు. వ్యవసాయ మార్కెట్లలో పారదర్శకమైన వ్యాపార లావాదేవీలు జరిగేలా మార్కెటింగ్ శాఖకు సహకరించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.

విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి పెంపొందించాలి

పెద్దపల్లి జిల్లా ఏఎంవో డా. షేక్, డీవైఎస్ఓ సురేష్

సుల్తానాబాద్‌లో పీఎం శ్రీ పాఠశాలల జిల్లా స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

సుల్తానాబాద్, అక్టోబర్ 27 (ది క్రైమ్ న్యూస్) : విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయాలని పెద్దపల్లి జిల్లా ఏఎంవో డా. షేక్, డీవైఎస్ఓ సురేష్ సూచించారు. మంగళవారం సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహించిన పీఎం శ్రీ పాఠశాలల జిల్లా స్థాయి క్రీడా పోటీలకు వారు ముఖ్య అతిథులుగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా క్రీడలపైనా ప్రత్యేక శ్రద్ధ చూపాలని పిలుపునిచ్చారు. క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందించడంతో పాటు క్రమశిక్షణ, సమయపాలన, పట్టుదల, జట్టుగా పనిచేసే లక్షణాలను అలవర్చుతాయని పేర్కొన్నారు. గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాల స్థాయి నుంచే క్రీడలపై ఆసక్తి పెంపొందించుకుంటే భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో రాణించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కూడా విద్యార్థులను క్రీడల్లో ఎంతగానో ప్రోత్సహించాలన్నారు. ఉత్సాహంగా సాగిన పోటీలు : పోటీల్లో భాగంగా మొదటి రోజు బాలికలకు అథ్లెటిక్స్, వాలీబాల్, కబడ్డీ క్రీడలను నిర్వహించారు. పెద్దపల్లి జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి కనుకుంట్ల లక్ష్మణ్, నోడల్ ఆఫీసర్ టీ. శోభారాణి, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్, పేట రాష్ట్ర ఉపాధ్యక్షులు కొమ్ము రోజు శ్రీనివాస్, పేట అధ్యక్ష కార్యదర్శులు దాసరి రమేష్, సురేందర్, పీడీలు ప్రణయ్, జావీద్, వెంకటేష్, సదయ్య, డా.రవి, ప్రసాద్, శైలజ, ఖాజాబీ, అజ్జు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళలు స్వయం ఉపాధి వైపు మొగ్గు చూపాలి

- మిరపలో విలువ జోడింపుపై శిక్షణ

- సర్పంచ్ ప్రతిమ, కేవీకే హెడ్ వెంకట రమేష్,

రామగిరి, అక్టోబర్ 27(ది క్రైమ్ న్యూస్):- మహిళలు స్వయం ఉపాధి వైపు మొగ్గు చూపాలని రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు, రామగిరి జిల్లా కృషి విజ్ఞాన కేంద్రం కో ఆర్డినేటర్ కోట వెంకట రమేష్, ఐకెపి డీపీఎం కానిగంటి. రవికుమార్ అన్నారు. రామగిరి మండలం రత్నాపూర్ పరిధిలోని రామగిరి ఖిల్లా శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం, కృషి విజ్ఞాన కేంద్రం, నిఫ్టం, (చీ× ఖీజువీ) తమిళనాడు వారి సంయుక్తంగా మహిళల స్వయం ఉపాధి సంఘాలకు మిరపలో విలువ జోడింపు అనే అంశం మీద వృత్తి పరమైన శిక్షణ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. రామగిరి ఖిల్లా కృషి విజ్ఞాన కేంద్రం లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రత్నాపూర్ గ్రామ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు విచ్చేసి మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు, గవర్నమెంట్ మహిళల అభివృద్ధికి అందిస్తున్న వివిధ స్కీమ్స్ గురించి తెలుపుతూ మహిళలు అభివృద్ధి చెందాలంటే స్వయం ఉపాధి వైపు మొగ్గు చూపాలని, వ్యవసాయ, ఉద్యాన రంగాలలో మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు చాలా మెండు గా ఉన్నాయని కావున మహిళ రైతులు ఈ అవకాశం ను వినియోగించుకోవాలని తెలిపారు. డిపిఎం రవికుమార్ విచ్చేసి విలువ జోడింపు శిక్షణ కార్యక్రమాలు మహిళలకు చాలా రకాలుగా ఉపయోగపడతాయని ప్రస్తుతం నిర్వహిస్తున్న మిరపలో విలువ జోడింపు శిక్షణ కార్యక్రమం మహిళలకు స్వయం ఉపాధి కల్పించే ఉపాధిగా మహిళలకు తోడ్పడుతుందని కావున మహిళలు ఈ శిక్షణా కార్యక్రమం పూర్తిగా వినియోగించుకోవాలని ఇందులో నేర్చుకున్న అంశాలను ఉపాధి మార్గంగా అలవర్చుకోవాలని తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం, సీనియర్ శాస్త్రవేత్త డా. వెంకట రమేష్ మాట్లాడుతూ కృషి విజ్ఞాన కేంద్రం మహిళల అభివృద్ధి కోసం వివిధ కార్యక్రమాలను గ్రామాలలోని మహిళలకు నిర్వహిస్తున్నామని అదేవిధంగా వారి ఆసక్తికి అనుగుణంగా వివిధ వృత్తిపరమైన శిక్షణ కార్యక్రమాలను చేపడుతూ వారికి స్వయం ఉపాధి కల్పించే విధంగా ఇతర సంస్థలతో అనుసంధానం చేస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం మిరపలో విలువ జోడింపు అనే శిక్షణ కార్యక్రమంను మహిళా రైతులు ఉపయోగించుకొని ఉపాధి మార్గంగా ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మిరపలో విలువ జోడింపుకి కావలసిన యంత్రాలు వాటి పనితీరు అవి ఏ విధంగా పనిచేస్తాయో తెలుపుతూ వాటిని ఉపయోగించి మిరపలో వివిధ పదార్థాలు అనగా చిల్లి పౌడర్ చిల్లి ఫ్లెక్స్ తయారీ విధానం గురించి, బంతిపూల నుండి కలర్ ఎక్స్ట్రాక్షన్ గురించి దానివల్ల కలిగే లాభాల గురించి మహిళా రైతులకి శాస్త్రవేత్తలు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం తదానంతరం కృషి విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటుచేసిన మిరప ప్రాసెసింగ్ సెంటర్ ని మహిళా రైతులు సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కెవికె సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ వెంకట రమేష్, డాక్టర్ శ్రీనివాస్ డిపిఎం రవికుమార్ , డాక్టర్ బి నవ్య, డాక్టర్ భీమిశెట్టి భాస్కర్ రావు , ఏపిఎం పద్మ, 50 మంది మహిళల రైతుల పాల్గొన్నారు.

రమేష్ నగర్‌లో 'వారసుడు' షార్ట్ ఫిల్మ్

గోదావరి ఖని రమేష్ నగర్ లో స్థానిక కళాకారుల తో హెచ్ ఆర్ ఎస్ క్రియేషన్స్ జిడికె వారు వారసుడు అనే సందేశాత్మక షార్ట్ ఫిల్మ్ ను చిత్రీకరించారు. ఈ షార్ట్ ఫిల్మ్ లో అందరూ స్థానిక కళాకారులు కావడం, చిన్న చిన్న పరికారలతో వారు చిత్రించిన విధానం చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది ఈ షార్ట్ ఫిల్మ్ చిత్ర బృందానికి స్థానికులు ఎంతగానో సహకరించి ప్రోత్సహించిన విధానం చాలా బాగుంది అందరి సహకారంతో చిత్ర యూనిట్ వారసుడు అనే షార్ట్ ఫిల్మ్ ను పూర్తి చేసి కాలనీ వాసులకు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ షార్ట్ ఫిల్మ్ లో నటించిన నటీనటులు రేఖా రెడ్డి, స్వరూప (నూతన పరిచయం) మంద రవీందర్, నక్క శీను తదితరులు నటించారు. ఈచిత్రానికి నిర్మాతగా మహ్మద్ రఫీ, కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం కుమార్ పటేల్ హెచ్ ఆర్ ఎస్ క్రియేషన్స్ జిడికె వారి నిర్మాణం

సిద్దిపల్లి అభివృద్ధికి సహకరించండి మంత్రిని కోరిన సర్పంచ్.

రామగిరి,అక్టోబర్ 27 (ది క్రైమ్ న్యూస్):- కమాన్ పూర్ మండలం సిద్దిపల్లి అభివృద్ధికి సహకరించాలని గ్రామ సర్పంచ్ బంగారు కళ్యాణి మహేష్ కోరారు. ఈ మేరకు మంత్రి శ్రీధర్ బాబు మంగళవారం సిద్ది పల్లెకురాగా ఆయనను సర్పంచ్ మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలను వివరించారు. గ్రామంలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని అంతర్గత రోడ్లకు నిధులు లేక రోడ్లన్నీ గుంతల మయంగా మారాయని వాటికి గాను నిధులు కేటాయించాలని ఆమె కోరారు. వీటితో పాటు పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించి పరిష్కారం చేద్దామని పేర్కొన్నారు. ఆమె వెంట ఉప సర్పంచ్ కొత్తపల్లి సతీష్ రఫిక్ సోహెల్, కాంగ్రెస్ నాయకులు రెబల్ రాజ్ కుమార్, గడ్డం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గ్రామంలో రోజుకు కనీసం 60 మంది కూలీలకు ఉపాధి కల్పించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెండింగ్‌లో ఉన్న ఇంకుడు గుంతలు, ఫామ్ పాండ్లు, బోర్‌వెల్ రీఛార్జ్ పిట్ల పనులను నవంబర్‌లోగా పూర్తి చేయాలి

ఎల్‌నినో నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలి

పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) : జిల్లాలో వీబీ జీ రామ్ జీ పథకం అమలు తీరుపై ప్రత్యేక దృష్టి సారించి, నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో వీబీ జీ రామ్ జీ పథకం అమలుపై సంబంధిత అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ వీబీ జీ రామ్ జీ పథకం కింద ప్రతి గ్రామంలో రోజుకు కనీసం 60 మంది కూలీలకు ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి ఇంటికీ తప్పనిసరిగా ఇంకుడు గుంత ఏర్పాటు చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాకు కేటాయించిన లక్ష్యాలకు అనుగుణంగా పెండింగ్‌లో ఉన్న ఇంకుడు గుంతలు, ఫామ్ పాండ్లు, బోర్‌వెల్ రీఛార్జ్ పిట్ల నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించి నవంబర్ నెలాఖరులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు.పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని సూచించారు.ఎల్‌నినో నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు.తాగునీటి సరఫరాలో ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని, నీటి లీకేజీలను అరికట్టి ప్రజలకు నిరంతరాయంగా తాగునీరు అందేలా అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ నరేందర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రామగిరిలో పలు కుటుంబాలకు మంత్రి శ్రీధర్ పరామర్శ

-మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు

-బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి

రామగిరి, అక్టోబర్ 27 (ది క్రైమ్ న్యూస్):- రామగిరి మండలంలోని నాగేపల్లి గ్రామంతో పాటు బేగంపేట గ్రామంలో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన పలువురి కుటుంబాలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పరామర్శించారు. నాగేపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన మంథని మండలం సూరయ్యపల్లి గ్రామ కార్యదర్శి శనివారపు జైపాల్,తాటి శ్రీనివాస్ గౌడ్, దూడం వెంకటస్వామి, పొన్నం. మధు గౌడ్ల చిత్రపటాలకు మంత్రి పూలమాలలు వేసి మనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిధంగా బేగంపేట గ్రామానికి చెందిన ముత్తే ఆరవింద్ కళ్యాణ్ ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులను మంత్రి ఓదార్చి సానుభూతి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మృతుల కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన మంత్రి శ్రీధర్ బాబు, వారి బాధలో పాలుపంచుకున్నారు. ప్రజాప్రతినిధిగా ప్రజలకు కష్టసుఖాల్లో అండగా ఉంటూ, బాధిత కుటుంబాలకు మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, రామగిరి మండల అధ్యక్షుడు తులసిరాంగౌడ్, నాగేపల్లి మాజీ సర్పంచులు ఎల్లే రామ్మూర్తి, తీగల సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎల్పి గనిని సందర్శించిన సీఎంపీడీఐ బృందం

రామగిరి, అక్టోబర్ 27(ది క్రైమ్ న్యూస్):- సింగరేణి అడ్రియాల లాంగ్ వాల్ గనిని మంగళవారం సెంట్రల్ మైన్ ప్లానింగ్ అండ్ డిజైన్ ఇన్స్టిట్యూట్ (సీఎంపీడీఐ) జనరల్ మేనేజర్ శంభుశరణ్ నేతృత్వంలో పమేంద్ర కుమార్ సింగ్, పవన్ కుమార్, రాఘవేంద్ర ప్రతాప్ సింగ్, అధికారుల బృందం సందర్శించింది.ఈ సందర్భంగా అడ్రియాల లాంగ్ వాల్ గని లోని నాలుగో ప్యానెల్ లో ఏర్పాటు చేసిన, ఏర్పాటు చేస్తున్న సపోర్టింగ్ చాక్ లను బృందం క్షుణ్ణంగా పరిశీలించింది.నాలుగో ప్యానెల్‌కు అనుమతుల మంజూరు ప్రక్రియలో భాగంగా ఈ తనిఖీ బృందం గనిని సందర్శించి, అక్కడి ఏర్పాట్లను పరిశీలించింది.గనిలో భద్రతా ప్రమాణాలు, సాంకేతిక ఏర్పాట్లు, సపోర్టింగ్ వ్యవస్థలను పరిశీలించడం ఈ తనిఖీలో భాగంగా నిర్వహించారు.వారితోపాటు అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, భూగర్భ గనుల విభాగం జనరల్ మేనేజర్ కె.యాదయ్య, ఎస్ఓటుజిఎం బండి సత్యనారాయణ, ఏరియా ఇంజనీర్ దూప్ సింగ్, ప్రాజెక్టు ఆఫీసర్ కె.జనార్ధన్, ప్రాజెక్టు ఇంజనీర్ బాలరాజు, మేనేజర్ పెంచలయ్య, వి.వో సమద్, జెంకో అధికారులు నరసింహం, బల్ల శ్రీధర్, రంజిత్, ఇతర అధికారులు ఉన్నారు.

లో వోల్టేజ్ సమస్య తీర్చిన విద్యుత్ అధికారులు.

రామగిరి,అక్టోబర్ 27(ది క్రైమ్ న్యూస్):- కమాన్ పూర్ మండలం పెంచికల పేట గ్రామంలో పలు వార్డుల్లో నెలకొన్న విద్యుత్ లో వోల్టేజ్ సమస్యను విద్యుత్ అధికారులు తీర్చారు. కమాన్‌పూర్ మండలం పెంచికల్ పేట్ గ్రామంలోని 1వ, 2వ వార్డుల్లో నెలకొన్న లొ వోల్టేజ్ సమస్యను గ్రామ సర్పంచ్ పల్లె మాధవి నారాయణ విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సమస్యను పరిష్కరించేందుకు అధికారులతో మాట్లాడి నూతన డీటీఆర్‌ను ఏర్పాటు చేయించారు.దీంతో ఆయా వార్డుల్లో విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా విద్యుత్ సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా సర్పంచ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో 1వ వార్డు సభ్యురాలు పిడుగు స్వప్న, 2వ వార్డు సభ్యుడు దొంతుల అఖిల్‌తో పాటు విద్యుత్ శాఖ ఏఈ స్వామి, ఎస్ఎల్ఐ కృష్ణ, ఎల్ఐ సత్యనారాయణ రావు, లైన్‌మెన్ నాగరాజు, ఏఎల్ఎం చంద్రమౌళి, అన్‌మన్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

సుల్తానాబాద్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ పరామర్శ

సుల్తానాబాద్, అక్టోబర్ 27(ది క్రైమ్ న్యూస్): పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండల కేంద్రంలో విషాదం చోటుచేసుకుంది. పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది భూసారపు బాలకిషన్ ప్రసాద్ తండ్రి భూసారపు రాజలింగం ఇటీవల కాలంచేశారు. ఈ విషయం తెలుసుకున్న బిజెపి కేంద్ర హోం సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మంగళవారం సుల్తానాబాద్‌లోని వారి నివాసానికి చేరుకుని, దివంగత రాజలింగం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం తీవ్ర దుఃఖంలో ఉన్న న్యాయవాది బాలకిషన్ ప్రసాద్ ని, వారి కుటుంబ సభ్యులను కేంద్ర మంత్రి ఓదార్చారు. రాజలింగం తో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ, వారి ఆత్మకు సద్గతులు కలగాలని ప్రార్థించారు. ఈ క్లిష్ట సమయంలో కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో కేంద్ర మంత్రితో పాటు బిజెపి జిల్లా, మండల స్థాయి ముఖ్య నాయకులు, న్యాయవాదులు , స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

స్పోర్ట్స్

వాళ్లు ప్రేమగా కేన్ మామ అని
పిలుస్తుంటే భలే బాగుండేది!

కేన్ విలియంసన్ కీలక వ్యాఖ్యలు

తెలుగువాళ్లకు అంత ఈజీగా ఎవ్వరూ నచ్చరు, ఒక్కసారి నచ్చితే మాత్రం అస్సలు వదలరు. తెలుగువాళ్ల అభిమానం చురగొన్న క్రికెటర్లలో డేవిడ్ వార్నర్, కేన్ విలియంసన్ ముందు వరుసలో ఉంటారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకి కెప్టెన్సీ చేసిన ఈ ఇద్దరూ, తెలుగువాళ్లకు ఎంతో చేరువయ్యారు. అయితే టీమ్ మేనేజ్‌మెంట్‌తో గొడవల కారణంగా డేవిడ్ వార్నర్, సన్‌రైజర్స్ హైదరాబాద్ టీమ్‌కి దూరం కాగా, ఫామ్ కోల్పోయిన కేన్ విలియంసన్‌ని ఆరెంజ్ ఆర్మీ రిటైన్ చేసుకోలేదు.. 2025 మెగా వేలంలో డేవిడ్ వార్నర్‌తో పాటు కేన్ విలియంసన్ కూడా అమ్ముడుపోని ప్లేయర్ల లిస్టులో చేరాడు. అలాగే సన్‌రైజర్స్ హైదరాబాద్ టీమ్‌కి ఆడిన జానీ బెయిర్‌స్టో కూడా ఐపీఎల్ 2025 సీజన్ మెగా వేలంలో అమ్ముడుపోలేదు. ప్రస్తుతం కేన్ విలియంసన్, సౌతాఫ్రికా20 లీగ్‌లో దర్బన్ సూపర్ జెయింట్స్ టీమ్ తరుపున ఆడుతున్నాడు. ఈ టీమ్‌లో సభ్యుడిగా ఉన్న హెన్రిచ్ క్లాసిన్, కేన్ విలియంసన్‌ని ఇంటర్వ్యూ చేశాడు. 'నీకు బాగా నచ్చిన, ఇష్టమైన నిక్ నేమ్ ఏంటి?' అని కేన్ విలియంసన్‌ని ప్రశ్నించాడు హెన్రీచ్ క్లాసిన్.. దానికి కేన్ విలియంసన్... 'నేను ఇండియాలో ఐపీఎల్ ఆడేటప్పుడు అందరూ నన్ను కేన్ మామ, కేన్ మామ అని పిలిచేవాళ్లు. అప్పట్లో నాకు దాని అర్థం ఏంటో

తెలుసుకోవడానికి కొంత సమయం పట్టింది. కానీ ఓ ప్లేయర్‌ని సొంత మనిషిలా అనుకుంటున్నారని తెలిశాక ఆ నిక్ నేమ్ నాకు చాలా నచ్చింది..' అంటూ చెప్పుకొచ్చాడు... హెన్రిచ్ క్లాసిన్, ప్రస్తుతం సన్‌రైజర్స్ హైదరాబాద్ తరుపున ఆడుతున్నాడు. ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు రూ.23 కోట్లకు రిటైన్ చేసుకుంది సన్‌రైజర్స్ హైదరాబాద్. ఐపీఎల్ 2025 రిటెన్షన్స్‌లో అత్యధిక ధర దక్కించుకున్న ప్లేయర్‌గా నిలిచాడు హెన్రిచ్ క్లాసిన్.. సౌతాఫ్రికా20 2025 సీజన్‌లో ఎంఐ కేప్ టౌన్ జట్టు ఫైనల్ చేరింది. పరల్ రాయల్స్, సన్‌రైజర్స్ ఈస్టరన్ కేప్ జట్ల మధ్య జరిగే రెండో క్వాలిఫైయర్‌లో గెలిచిన జట్టు, ఎంఐ కేప్ టౌన్‌తో ఫిబ్రవరి 8న ఫైనల్ మ్యాచ్ ఆడుతుంది. గత రెండు సీజన్లలో ఎస్ఏ20 టైటిల్‌ని సన్‌రైజర్స్ ఈస్టరన్ కేప్ గెలిచిన విషయం తెలిసిందే.

జాతీయ క్రీడల్లో తెలుగు అథ్లెట్ల జోరు..

ఆంధ్రప్రదేశ్ బీచ్ వాలీబాల్ టీమ్ గోల్డ్ మెడల్ సొంతం

ఉత్తరాఖండ్ వేదికగా ప్రతిష్టాత్మక 38వ జాతీయ క్రీడలు జరుగుతోన్న సంగతి తెలిసిందే. ఈ క్రీడల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన అథ్లెట్లు మంచి ప్రదర్శన చేస్తున్నారు. తమ అద్భుత ప్రదర్శనలతో పతకాలను ఖాతాలో వేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే తాజాగా ఈ క్రీడల్లో ఆంధ్ర, తెలంగాణ, ఖాతాల్లో మరిన్ని పతకాలు వచ్చి చేరాయి. ఆంధ్రప్రదేశ్ బీచ్ వాలీబాల్ టీమ్ గోల్డ్ మెడల్ ను సొంతం చేసుకుంది.ఈ తుది పోరులో ఆంధ్రప్రదేశ్ జట్టుకు ప్రాతినిథ్యం వహించిన కె.మణికంఠరాజు, ఎల్.దివ్యసాయి ద్వయం.. 25-23, 21-19 తేడాతో తమిళనాడు జోడీపై విజయాన్ని అందుకుంది. తద్వారా పసిడి పతకాన్ని ముద్దాడింది. ఇక బాక్సింగ్ 91 ప్లస్ కిలోల విభాగంలో తెలంగాణకు చెందిన బాక్సర్ అబ్దుల్ జావేద్ కాంస్యం పతకాన్ని గెలుచుకున్నాడు. ఈ జాతీయ క్రీడల్లో ఆర్చరీ విభాగంలో సీనియర్ దీపిక కుమారి, 18 ఏళ్ల జుయెల్ సర్కార్ విజయం సాధించారు. మహిళల రికర్వ్ సింగిల్స్ ఫైనల్ లో దీపిక 6-4 తేడాతో అంకిత (బిహార్)పై పోరాడి గెలిచింది. అయితే పురుషుల రికర్వ్ సింగిల్స్‌లో స్టార్ ఆర్చర్ తరుణ్ దీప్ రాయ్‌కు మాత్రం నిరాశే ఎదురైంది. సెమీ ఫైనల్లో తరుణ్ 2-6 తేడాతో 18 ఏళ్ల జుయెల్‌పై పరాజయం పొందాడు. అయినప్పటికీ అతడు బ్రాంజ్ మెడల్ ను సంపాదించుకున్నాడు. కంచు పోరులో ఇంద్ర చంద్‌ను తరుణ్ దీప్ 6-4 తేడాతో ఓడించి కాంస్య పతకాన్ని అందుకున్నాడు. ఇక రికర్వ్ టీమ్ విభాగంలో ఝార?ండ్ జట్టు విజేతగా నిలిచింది. దీపిక, అంకిత భాకత్, కోమలిక, తమన్నాతో కూడిన మహిళల జట్టు 0-6 తేడాతో మహారాష్ట్ర జట్టును ఓడించింది.

వన్డేలకు రోహిత్ శర్మ రిటైర్మెంట్ పలకనున్నాడా?

ఇదివరకే టెస్టులు, టీ20ల నుంచి రిటైరైన రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ కూడా వన్డేల నుండి రిటైర్మెంట్ తీసుకోబోతున్నారా? తాజా నివేదికలో విషయాలు అభిమానుల్లో ప్రశ్నల్ని రేకెత్తించాయి. ఇద్దరు దిగ్గజ ఆటగాళ్లు మూడు ఫార్మాట్లలో భారత జట్టుకు కెప్టెన్లుగా వ్యవహరించారు, ఇప్పుడు వారు కేవలం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్నారు. టీ20, టెస్టుల తర్వాత ఇక వన్డే జట్టు పగ్గాలు కూడా యువ ఆటగాళ్ల చేతుల్లోకి వెళ్తాయని రిపోర్ట్ చెబుతోంది. రోహిత్- కోహ్లీ 2027 వన్డే ప్రపంచ కప్ తరువాత రిటైర్మెంట్ ప్రకటిస్తారని ఇప్పటివరకూ అంతా భావించారు. టీ20 ప్రపంచ కప్ 2024 గెలిచిన తర్వాత రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఈ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికారు. ఇంగ్లాండ్ పర్యటనకు ముందు, రోహిత్- విరాట్ కోహ్లీ ఒక వారం వ్యవధిలోనే సుదీర్ఘ ఫార్మాట్ టెస్టులకు వీడ్కోలు పలికారు. దాంతో యువ జట్టు శుభ్‌మాన్ గిల్ సారథ్యంలో ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లి సత్తా చాటింది. అంతగా అనుభవం లేని ఆటగాళ్లు జట్టులో ఉన్నా సిరీస్ ను 2-2తో డ్రా చేసుకుంది. భారత తదుపరి టోర్నమెంట్ ఆసియా కప్, కాగా సెప్టెంబర్‌లో టీ20 ఫార్మాట్‌లో ఇది నిర్వహిసస్తారు. టీమిండియా తదుపరి వన్డేలు ఆస్ట్రేలియాతో ఉన్నాయి. ఇది అక్టోబర్‌లో షెడ్యూల్ చేశారు. తాజా ఓ మీడియా నివేదిక ప్రకారం, ఈ సిరీస్ వీరిద్దరికీ చివరి వన్డే సిరీస్ అవుతుంది. .మీడియా నివేదికలో, %దీజజ×% వర్గాల సమాచారం ప్రకారం, ప్రస్తుత కెప్టెన్ రోహిత్ శర్మ, మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ ఆస్ట్రేలియా పర్యటన తర్వాత కూడా జట్టులో కొనసాగాలనుకుంటే, వీరిద్దరూ విజయ్ హజారే ట్రోఫీలో ఆడాల్సి ఉంటుంది. డిసెంబర్ చివరిలో ఈ ట్రోఫీ ప్రారంభమవుతుంది.ఇద్దరూ ఈ సంవత్సరం ప్రారంభంలో రంజీ ట్రోఫీ మిగిలిన మ్యాచ్‌లలో ఆడారు. టెస్ట్‌లో పేలవమైన ప్రదర్శన తర్వాత, %దీజజ×% అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడని సమయంలో ఆటగాళ్లు దేశవాళీ టోర్నమెంట్‌లను మిస్ చేయకూడదని నిర్ణయించడమే అందుకు కారణం. ఇందులో కూడా రోహిత్ శర్మ, కోహ్లీలు అంతగా రాణించలేదు. ఈ క్రమంలో ఇద్దరూ కీలకమైన ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌కు కొన్ని రోజుల ముందు వారం రోజుల వ్యవధిలో రిటైర్మెంట్ తీసుకున్నారు.ఆ నివేదికలో పేర్కొన్న సమాచారం ప్రకారం, ఈ ఇద్దరు దిగ్గజ ఆటగాళ్లు భారత క్రికెట్‌కు రెండు దశాబ్దాలుగా ఎంతో చేశారు. కానీ ఇప్పుడు యువ ఆటగాళ్లకు అవకాశం కల్పించడం, అదే సమయంలో వయసు మీద పడిన.. ప్రదర్శన బాగోలేని వారిని జట్టు నుంచి తప్పించడమై సరైన నిర్ణయమని సెలెక్టర్లు భావిస్తున్నారు. 2027 వన్డే ప్రపంచ కప్‌ను దృష్టిలో ఉంచుకుని జట్టును సిద్ధం చేయాలంటే ఇలాంటి నిర్ణయాలు తప్పవని సన్నాహాలు చేస్తున్నారు. ఈ నివేదిక ప్రకారం, రోహిత్ శర్మ, కోహ్లీ రెండేళ్ల తరువాత జరగనున్న వన్డే ప్రపంచ కప్ జట్టు కూర్పులో సెట్ అవ్వరు. అంటే వారు ఆస్ట్రేలియాతో సిరీస్ తో పాటు దేశవాలీలో ఆడి రాణిస్తేనే వన్డే వరల్డ్ కప్ జట్టులో చోటు దక్కించుకుంటారు. లేనిపక్షంలో రిటైర్మెంట్ ప్రకటించాలని మేనేజ్ మెంట్ నుంచి వారికి సంకేతాలు వెళ్లినట్లు సమాచారం. నివేదికలో, వర్గాల సమాచారం ప్రకారం, రోహిత్ శర్మ కోరుకుంటే, అతను కెప్టెన్‌గా ఆస్ట్రేలియాలో తన వన్డే కెరీర్‌ను ముగించవచ్చు. ఇద్దరూ టెస్ట్, టీ20లలో కూడా తమ చివరి మ్యాచ్‌ను కలిసి ఆడారు. ఇద్దరూ చివరిసారిగా ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో ఆడారు, ఇందులో భారత్ విజయం సాధించింది.వన్డే క్రికెట్ ప్రపంచ కప్ 2027 అక్టోబర్ నుండి నవంబర్ మధ్య దక్షిణాఫ్రికా, నమీబియా మరియు జింబాబ్వేలలో నిర్వహించబడుతుంది. విరాట్ నవంబర్ 5న 37 సంవత్సరాలు పూర్తి చేసుకుంటాడు. 2027 ప్రపంచ కప్ నాటికి అతనికి 39 ఏళ్లు వస్తాయి. రోహిత్ శర్మ గత ఏప్రిల్ 30న తన 38వ పుట్టినరోజు జరుపుకున్నాడు, అతను 2027 నాటికి 40 సంవత్సరాలు పైబడతాడు.



ఆసియా కప్ కు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్!

ఆసియా కప్ 2025 ప్రారంభం కావడానికి ఒక నెల కంటే తక్కువ సమయం ఉంది. సెప్టెంబర్ 9 నుండి 28 వరకు యూఏఈలో జరగనున్న ఈ టోర్నమెంట్ కోసం బీసీసీఐ ఇంకా భారత జట్టును ప్రకటించలేదు. దీనికి ప్రధాన కారణం.. టీమ్ కెప్టెన్సీపై ఇంకా స్పష్టత లేకపోవడం. సూర్యకుమార్ యాదవ్ ఫిట్‌నెస్ సరిగ్గా లేకపోవడంతో, కెప్టెన్ ఎవరు అవుతారనే దానిపై అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ సస్పెన్స్‌కు ఇప్పుడు తెర పడింది. ఆసియా కప్ కోసం టీమ్ ఇండియా కెప్టెన్‌గా సూర్యకుమార్ యాదవ్ ఉండనున్నారని, శుభ్‌మన్ గిల్‌కు ఈ టోర్నమెంట్‌లో చోటు దక్కడం కష్టమేనని నివేదికలు చెబుతున్నాయి. భవిష్యత్తులో శుభ్‌మన్ గిల్ భారత జట్టుకు కెప్టెన్‌గా ఉంటాడనడంలో సందేహం లేదు, కానీ టీ20 కెప్టెన్సీ మాత్రం 2026 టీ20 ప్రపంచ కప్ తర్వాతే అతనికి దక్కే అవకాశం ఉంది. ప్రస్తుతం అందిన నివేదికల ప్రకారం, సూర్యకుమార్ యాదవ్ తన గాయం నుంచి పూర్తిగా కోలుకున్నారు. ఇప్పటికే అతను నేషనల్ క్రికెట్ అకాడమీలో బ్యాటింగ్ ప్రాక్టీస్ కూడా ప్రారంభించారు. త్వరలోనే అతని ఫిట్‌నెస్ గురించి అధికారిక ప్రకటన రానుంది. ఈ నేపథ్యంలో ఆసియా కప్‌లో టీమ్ ఇండియాకు కెప్టెన్‌గా సూర్యకుమార్ యాదవ్ ఉండనున్నారని దాదాపుగా ఖరారైంది. మీడియా నివేదికల ప్రకారం, ఆగస్టు 19 లేదా 20న బీసీసీఐ ఆసియా కప్ కోసం భారత జట్టును ప్రకటించనుంది. టీ20 ఫార్మాట్‌లో భారత్ గత ఏడాది కాలంగా ఒక నిర్దిష్ట జట్టుతో ఆడుతోంది. ఆ జట్టులోని ఆటగాళ్లు అద్భుతమైన ప్రదర్శన కనబరిచారు. కాబట్టి, ఆసియా కప్‌లో కూడా మేనేజ్‌మెంట్ అదే జట్టుపై నమ్మకం ఉంచే అవకాశం ఉంది. దీంతో శుభ్‌మన్ గిల్‌కు 15 మంది సభ్యుల జట్టులో చోటు దక్కడం కష్టమేనని తెలుస్తోంది. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ వంటి సీనియర్ ఆటగాళ్లను టీ20 ఫార్మాట్‌కు దూరంగా ఉంచే అవకాశం ఉంది.

గుట్టుగా సచిన్ కుమారుడి నిశ్చితార్థం..!

భారత మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ కుమారుడు అర్జున్ ఓ ఇంటివాడు కాబోతున్నాడా..? ఇన్ ఫాక్ట్ ఆ దిశగా తొలి అడుగు వేసేశాడా..? మీడియాలో ఇందుకు సంబంధించిన ఒక అంశం హల్చల్ చేస్తోంది. తాజాగా ఒక ప్రైవేట్ కార్యక్రమంలో అర్జున్ నిశ్చితార్థం జరిగిందని కథనాలు వెలువడ్డాయి. వ్యాపారవేత్తల కుటుంబానికి చెందిన సానియా చందోక్ అనే యువతితో అర్జున్ ఎంగేజ్మెంట్ జరిగిందని సోషల్ మీడియాలో కోడై కూస్తోంది. సానియాతో అర్జున్ ఉన్న ఫోటోలను షేర్ చేస్తూ పలువురు కంగ్రాట్స్ చెబుతున్నారు. అయితే దీనికి సంబంధించి అటు టెండూల్కర్ ఫ్యామిలీ కానీ, ఇటు చందోక్ ఫ్యామిలీ గానీ ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. దీంతో ఈ అంశం హాట్ టాపిక్ గా మారింది. ముంబైకి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త రవి ఘాయ్ మనవరాలే ఈ సానియా.. వీళ్లకు చాలా వ్యాపారాలు ఉన్నాయి. హాస్పిటాలిటీ, ఫుడ్ ఇండస్ట్రీలో సంస్థలు ఉన్నాయి. ప్రముఖ కాంటినేంటల్ హెూటల్, బ్రూక్లీన్ క్రీమరీ సంస్థలను ఈ కుటుంబమే నిర్వహిస్తోంది. ఇక అర్జున్ తోపాటు అతని సోదరి సారాతో సానియా కలిసి ఉన్న ఫోటోలను నెటిజన్లు సోషల్ మీడియాలో విపరీతంగా షేర్ చేస్తూ, కంగ్రాట్స్ చెబుతున్నారు. ఏదేమైనా త్వరలోనే దీనిపై స్పష్టత వచ్చే అవకాశముంది. ది గ్రేట్ సచిన్ కొడుకైనప్పటికీ, అర్జున్ కెరీర్ అంతంతమాత్రంగానే నడుస్తోంది. 26వ పడిలో ఉన్నప్పటికీ, ఇప్పటివరకు అంతర్జాతీయంగా అరంగేట్రం చేయలేదు. నిజానికి ఐపీఎల్లోనే తను ఏమీ నిరూపించుకోలేదు. మెగా టోర్నీలో ముంబై ఇండియన్స్ తరపున ఆడుతున్నాడు. బేసిగ్గా లెఫ్టార్మ్ పేసర్ అయినప్పటికీ, బ్యాటింగ్ కూడా చేయగలడు. 2023లో ముంబై తరపున అరంగేట్రం చేసిన అర్జున్.. ఆ సీజన్ లో నాలుగు మ్యాచ్ లే ఆడి నిరాశపర్చాడు. ఆ తర్వాత సీజన్ కు తనను ముంబై రిటైన్ చేసుకోగా, కేవలం ఒక్క మ్యాచ్ లోనే ఆడి వికెట్ లెస్ గా నిలిచాడు. ఇక 2025లో తనను తిరిగి ముంబై జట్టే రూ.30 లక్షలకు కొనుగోలు చేసింది. ముంబై టీమ్ మెంటార్ గా సచిన్ ఉండటంతోనే అర్జున్ ను ఆ జట్టు కొనుగోలు చేసిందనే చర్చ కూడా ప్రచారంలో ఉంది. ఇక డొమెస్టిక్ క్రికెట్ లో గోవాకు ఆడే అర్జున్.. 17 ఫస్ట్ క్లాస్ మ్యాచ్ ల్లో 37 వికెట్లు తీశాడు. 532 పరుగులు కూడా సాధించాడు. అలాగే 24 టీ20లు ఆడి 27 వికెట్లతో పాటు 119 పరుగులు కూడా చేశాడు. అలాగే 18 లిస్ట్ ఏ (వన్డే)లు ఆడి, 25 వికెట్లు తీశాడు. 102 పరుగులు చేశాడు. తన ఆటను చూస్తే, సమీప భవిష్యత్తులో టీమిండియాకు ఆడే అవకాశం లేదని పలువురు విశ్లేషకులు పేర్కొంటున్నారు.

కేఎల్ రాహుల్‌పై సునీల్ గవాస్కర్ విమర్శలు

జట్టు కోసం ఆడాలని హితవు

కేఎల్ రాహుల్ మరోసారి వార్తల్లో నిలిచాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి వన్డేలో అతను కేవలం 2 పరుగులు మాత్రమే చేశాడు. అప్పటి నుంచి ఈ ఆటగాడిపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. భారత మాజీ కెప్టెన్ సునీల్ గవాస్కర్ కూడా రాహుల్ పై ఇలాంటి ప్రశ్ననే లేవనెత్తారు. క్రికెట్ అనేది జట్టు ఆట అని, ఇక్కడ మీరు మీ కోసం ఆడాల్సిన అవసరం లేదంటూ గవాస్కర్ కేఎల్ రాహుల్‌కు సలహా ఇచ్చాడు. గవాస్కర్ ప్రకటనను బట్టి చూస్తే, కేఎల్ రాహుల్ జట్టు కోసం కాకుండా తన కోసమే బ్యాటింగ్ చేస్తున్నట్లు అనిపిస్తుంది. రాహుల్ వచ్చిన వెంటనే డిఫెన్సివ్ క్రికెట్ ఆడటం ప్రారంభించాడని గవాస్కర్ కామెంట్రీ సందర్భంగా చెప్పుకొచ్చాడు. 'నువ్వు మరీ రక్షణాత్మకంగా ఉండాల్సిన అవసరం లేదు.' ఇది జట్టు ఆట. నువ్వు అనవసరంగా షాట్ ఆడి అవుట్ అయ్యావు' అంటూ చెప్పుకొచ్చాడు. క్రీజులోకి వచ్చిన తర్వాత రాహుల్ చాలా సమయం తీసుకుంటున్నట్లు కనిపించింది. కానీ, 9వ బంతికి ఆదిల్ రషీద్ బౌలింగ్‌లో అతను ఔటయ్యాడు. రాహుల్ గిల్ తన సెంచరీ పూర్తి

చేయాలని కోరుకున్నట్లు అనిపించింది. కానీ, ముందే రాహుల్

ఔటయ్యాడు. తరువాత గిల్ కూడా సెంచరీ సాధించలేకపోయాడు. 87 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద అతని వికెట్ కోల్పోయింది. నాగ్‌పూర్ వన్డేలో కేఎల్ రాహుల్‌కు ప్లేయింగ్ ఎలెవన్‌లో స్థానం ఇవ్వడంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. టీం ఇండియా చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ, జట్టులో ప్రధాన వికెట్ కీపర్-బ్యాట్స్‌మన్ రిషబ్ పంత్. కానీ, కెప్టెన్ రోహిత్, కోచ్ గంభీర్ రాహుల్‌ను వికెట్ కీపర్‌గా ఆడించారంటూ విమర్శలు గుప్పించారు. రాహుల్‌ను ఆరో స్థానంలో బ్యాటింగ్‌కు పంపారు. అతను విఫలమయ్యాడు. రాహుల్ వైఫల్యం టీం ఇండియాపై పెద్దగా ప్రభావం చూపలేదు. భారత జట్టు ఇంగ్లాండ్‌ను 4 వికెట్ల తేడాతో ఓడించింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 1-0తో ఆధిక్యంలో ఉంది. తదుపరి మ్యాచ్ ఆదివారం జరుగుతుంది.

విశ్వజి

జిమ్ అవసరం లేదు, కఠినమైన డైట్ వద్దు..
దీంతో షాకయ్యేలా వెయిట్ లాస్!

ఊబకాయం.. ప్రస్తుతం సమాజంలో ఇది అతి పెద్ద సమస్య. ఊబకాయంతో బాధపడుతూ బరువు తగ్గడం కోసం చాలామంది రకరకాల ప్రయత్నాలు చేస్తూ ఉంటారు. బరువు తగ్గడం లేదని తెగ బాధ పడుతూ ఉంటారు. బరువు తగ్గడం కోసం జిమ్ లకు వెళుతూ ఉంటారు. కఠినమైన డైట్ లను చేస్తూ ఉంటారు. కానీ ఎటువంటి ఫలితము రాదు. ఇంట్లోని పదార్థాలతోనే మంచి ఆయుర్వేదిక్ మెడిసిన్ అయితే బరువు తగ్గాలని భావించే వారికి చాలా తక్కువ ఖర్చుతో, ఇంట్లోనే ఉండే పదార్థాలతో, బరువును తగ్గించుకోవడానికి ఒక మంచి ఆయుర్వేదిక్ మెడిసిన్ మనమే తయారు చేసుకోవచ్చని చెబుతున్నారు.నేచురల్ పద్ధతిలో మనం మన బరువు తగ్గడానికి ఉదయం లేవగానే పరగడుపున, మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాత, రాత్రి పడుకునే ముందు ఒక డిటాక్స్ డ్రింక్ ని తాగితే మంచిదని సలహా ఇస్తున్నారు. మరి అదేమిటో ప్రస్తుతం చూద్దాం. ఈ పొడితో అద్భుతం 100గ్రాముల జీలకర్రను, 100గ్రాముల వాము, 100గ్రాముల మెంతులు, మూడు సమపాళ్లల్లో తీసుకుని లైట్ గా వేయించి, అందులో 25గ్రాముల యాలుకలు, 100గ్రాముల సోంపును కలిపి మిక్సీలో వేసి మెత్తని పొడిగా చేసి దానిని ఎయిర్ టైట్ బాటిల్లో పెట్టుకొని, ప్రతిరోజు ఉదయం పరగడుపున నీళ్లలో వేసి మరిగించి తాగితే, అలాగే మధ్యాహ్నం భోజనం తర్వాత, రాత్రి పడుకునే ముందు దీనిని తీసుకుంటే బరువు తగ్గే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. దీంతో బరువుకు చెక్, షుగర్ నియంత్రణ ఈ పానీయం కడుపు ఉబ్బరాన్ని తగ్గించడమే కాకుండా జీర్ణ ప్రక్రియను అద్భుతంగా మెరుగుపరుస్తుందని, ఇది శరీరంలో మలినాలను బయటకు పంపడానికి ఎంతో బాగా దోహదం చేస్తుందని చెబుతున్నారు. ఇది మన శరీరంలో మెటబాలిక్ రేట్ ను పెంచుతుందని, దీంతో చాలా ప్రభావవంతంగా శరీరంలోని ఫ్యాట్ బర్న్ అవుతుందని చెబుతున్నారు. ఇది బ్లడ్ షుగర్ లెవల్స్ ను తగ్గిస్తుందని, బరువు తగ్గడానికి ఎంతగానో సహకరిస్తుందని చెబుతున్నారు. %ూశీషవతీవం దీఎ౯ూశ్రీంశీ =ముం% కాళ్ళలో నీరు.. నొక్కితే సొట్టలు పడితే ఆందోళనకరమా? ఈ పొడితో ఆరోగ్యం, నొప్పులు మాయం ప్రతిరోజు ఈ పొడిని తాగడం వల్ల శరీరంలోని టాక్సిన్స్ తొలగిపోతాయి. కీళ్ల నొప్పులు, మోకాళ్ళ నొప్పులు తగ్గి, ఎముకలు బలోపేతం అవుతాయి. కంటి చూపు మెరుగు పడుతుంది. పళ్ళు, చిగుళ్ళు బలంగా ఆరోగ్యంగా మారుతాయి. జుట్టు పెరుగుదల మెరుగుపడుతుంది. మలబద్ధకం తగ్గుతుంది. రక్త ప్రసరణ మెరుగుపడుతుంది.

అండర్ ఆర్మ్స్ క్లీన్‌గా ఉండాలంటే ఇలా చేయండి..!

చంకలు పరిశుభ్రంగా, తాజాగా ఉండటం మన వ్యక్తిగత పరిశుభ్రతలో చాలా ముఖ్యం. ఇది కేవలం మంచి వాసన కోసమే కాదు, ఆరోగ్యానికీ అవసరం. అండర్ ఆర్మ్స్ క్లీన్‌గా, వాసన రాకుండా ఉండటానికి కొన్ని సులభమైన, ఆచరణీయమైన చిట్కాలు ఇక్కడ ఉన్నాయి.ప్రతిరోజూ స్నానం చేసేటప్పుడు, యాంటీబ్యాక్టీరియల్ సబ్బు లేదా బాడీ వాష్‌తో చంకలను బాగా శుభ్రం చేసుకోండి. వాసన రావడానికి కారణం బ్యాక్టీరియా వృద్ధి చెందడమే, కాబట్టి వాటిని తొలగించడం ముఖ్యం. బాగా రుద్ది కడగడం వల్ల పేరుకుపోయిన చెమట, మృతకణాలు, బ్యాక్టీరియా తొలగిపోతాయి. చంకలలో వెంట్రుకలు ఉండటం వల్ల చెమట, బ్యాక్టీరియా పేరుకుపోయి దుర్వాసన వస్తుంది. రెగ్యులర్‌గా షేవింగ్ చేసుకోవడం లేదా హెయిర్ రిమూవల్ క్రీమ్ వాడటం వల్ల చంకలు పొడిగా, శుభ్రంగా ఉంటాయి. ఇది దుర్వాసనను తగ్గిస్తుంది. " కాంగ్రెస్ గూటికి కవిత – హైకమాండ్ చర్చలు, తేల్చి చెప్పిన రేవంత్..!?" ఇది చెమటను తగ్గించడంలో సహాయపడుతుంది. మీ చర్మతత్వానికి సరిపడే మంచి యాంటీపెర్స్పిరెంట్‌ను ఎంచుకోండి. ఇది రాత్రిపూట లేదా స్నానం చేసిన వెంటనే పొడి చంకలపై రాస్తే మంచి ఫలితాలు ఉంటాయి.ఇది చెమట వాసనను అరికడుతుంది కానీ చెమటను తగ్గించదు. మీకు తక్కువ చెమట పడితే, మంచి సువాసన గల డియోడరెంట్ సరిపోతుంది.రోజుకు రెండుసార్లు, ఉదయం మరియు అవసరమైతే సాయంత్రం, డియోడరెంట్ లేదా యాంటీపెర్స్పిరెంట్ వాడండి. స్నానం చేసిన తర్వాత లేదా చంకలు తడిగా ఉన్నప్పుడు, వాటిని పూర్తిగా పొడిగా తుడవండి. తేమ బ్యాక్టీరియా వృద్ధికి అనుకూల వాతావరణం. కాటన్ టవల్‌తో మెల్లగా అద్దండి. కాటన్, నూలు వంటి సహజ వస్త్రాలు ధరించండి. ఇవి గాలిని బాగా ప్రసరింపజేసి, చెమటను పీల్చుకుంటాయి. సింథటిక్ దుస్తులు (నైలాన్, పాలిస్టర్) చెమటను పట్టేసి, వాసనను పెంచుతాయి. వదులుగా ఉండే దుస్తులు ధరించడం వల్ల కూడా గాలి తగిలి చంకలు పొడిగా ఉంటాయి.కొన్ని రకాల ఆహార పదార్థాలు, ముఖ్యంగా వెల్లుల్లి, ఉల్లిపాయలు, కారంగా ఉండే ఆహారాలు, మరియు అధికంగా కెఫిన్ ఉండే పానీయాలు శరీర దుర్వాసనను పెంచుతాయి. వీటిని తగ్గించడం వల్ల కొంతవరకు ఫలితం ఉంటుంది. తగినంత నీరు తాగడం వల్ల శరీరం డిటాక్స్ అయి, దుర్వాసన తగ్గుతుంది. 5 5 00:00 / 01:59 సహజమైన మార్గాలను ఇష్టపడేవారు నిమ్మరసం లేదా పలుచటి ఆపిల్ సైడర్ వెనిగర్‌ను దూదితో చంకలపై అద్దవచ్చు. ఇవి బ్యాక్టీరియాను చంపడంలో సహాయపడతాయి. అయితే, షేవింగ్ చేసుకున్న వెంటనే వీటిని వాడకూడదు, చికాకు కలగవచ్చు.ఈ చిట్కాలు పాటించడం ద్వారా మీరు రోజంతా తాజాగా, ఆత్మవిశ్వాసంతో ఉండగలరు! ఏమైనా తీవ్రమైన వాసన సమస్యలుంటే వైద్యుడిని సంప్రదించడం మంచిది.

చిరుధాన్యాలు కాదు ఆరోగ్యాన్నిచ్చే సిరిధాన్యాలు.. వదిలిపెట్టకండి

మన ఆరోగ్యం ఎవరి చేతులలోనూ ఉండదు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుంది. ముఖ్యంగా మనం తినే ఆహారంలోనే ఉంటుంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఎంత సంపద ఉన్న ఆరోగ్యంగా లేకుంటే ఏం చేసినా, ఎంత సంపాదించినా వేస్ట్. ఆరోగ్యం లేకుంటే జీవితమే వృధా అవుతుంది. చిరు ధాన్యాలపై ప్రజలలో పెరిగిన అవగాహన మరి మనకు ఆహారం అనగానే పండ్లు ,కూరగాయలు,ఆకు కూరలే గుర్తొస్తాయి. కానీ ఈ మధ్య కాలంలో ఎక్కువగా ప్రాచుర్యం పొందుతున్న ఆహారం చిరు ధాన్యాలు. ఇటీవల కాలంలో జనాలకు వీటిపైన చాలా అవగాహన పెరిగింది. చాలా చోట్ల చిరుదాన్యాలతో తయారు చేసిన ఆహార ఉత్పత్తులు లభిస్తున్నాయి. చిరు ధాన్యాల టిఫిన్ సెంటర్లు వెలుస్తున్నాయి. ఇక చిరు ధాన్యాలతో పిండి వంటలు కూడా తయారు చేస్తున్నారు. చిరు ధాన్యాలలో వేటికవే స్పెషల్ ఇక ఎలాంటి చిరు ధాన్యాలతో మనం ఆరోగ్యంగా ఉంటామో తెలుసుకుందాం. చిరు ధాన్యాలలో కొర్రలు, రాగులు, సజ్జలు, జొన్నలు, అండ్రు కొర్రలు ఇలా చాలానే ఉన్నాయి. ఈ చిరు దాన్యాలన్నీ వేటికవే స్పెషల్. చిరు ధాన్యాలను ఆహారంగా తీసుకోవాలని భావించే వారు వీటిని ఒక టైం టేబుల్ ప్రకారం ఆహారంలో భాగంగా చేసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. చిరుధాన్యాలతో ఆరోగ్యం చిరు ధాన్యాలలో మన శరీరానికి కావలసిన బోలెడు మిటమిన్లు, పోషకాలు ఉంటాయి. చిరు ధాన్యాలు ముఖ్యంగా మన శరీరానికి కావాల్సిన పోషకాలను ఇవ్వటంతో పాటు మన శరీర బరువును తగ్గించటానికి చాలా బాగా ఉపయోగపడతాయి. అలాంటి ఆరోగ్యానిచ్చే వాటిలో రాగులు ఒకటి . ఇవి ఎముకలను బలంగా మారుస్తాయి. జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి, అనీమియాను నివారిస్తాయి. రాగులు ఆహారంలో చేర్చుకుంటే ఆరోగ్యం రాగులను నానబెట్టి మొలకలు వచ్చాకా తినవచ్చు ఇలా తినడం వలన శరీరానికి మెరుగైన పోషకాలు అందుతాయి. ఆహారంలో రాగులను వివిధ రూపాల్లో

చేర్చుకోవచ్చు . రాగులను పిండిగా చేసుకుని రాగి జావ చేసుకోవచ్చు రాగిజావ మంచి పౌష్టికాహారం. రాగి పిండితో దోశ,ఇడ్లీలు కూడా చేసుకోవచ్చు. రాగి సంకటి చేసుకుని తిన్నా మంచిదే. గుండె సమస్యరాకుండా చేసే జొన్నలు ఇక చిరుదాన్యాలలో మరొక ముఖ్యమైన సిరి ధాన్యం జొన్నలు, ఈ చిరు ధాన్యాలు తినడం వలన హార్ట్ ను హెల్దీగా ఉంచుతాయి. మన శరీరంలో గుండె ప్రాధాన్యత అందరికీ తెలిసిందే. ఈ మధ్యకాలంలో చాలా మందిని హార్ట్ సమస్య వెంటాడుతుంది. ఇక హార్ట్ సమస్యను అరికట్టడానికి తృణ ధాన్యాలలో మేలైనవి జొన్నలు. శరీరంలో ఇమ్యూనిటీ నీ పెంచుతుంది. శరీరంలో అనేక మంచి మార్పులను తెస్తుంది. బరువు తగ్గించటంలో జొన్నల పాత్ర జొన్నలు అధిక బరువును నియంత్రిస్తాయి. బరువు తగ్గించటంలో జొన్నల పాత్ర చాలా కీలకం. చెడు కొలెస్ట్రాల్ ను కరిగిస్తుంది. షుగర్ లెవల్ ను పెరగకుండా అరికడుతుంది. జొన్నలని నానబెట్టి మొలకలుగా తినవచ్చు,లేదా జొన్నలను పిండిగా చేసి జొన్నరొట్టెల రూపంలో ఆహారంగా తినవచ్చు. జొన్న ఇడ్లీ, జొన్న దోశ వంటివి కూడా చేసుకుని తినవచ్చు. ఈ జొన్నలలో మాంసకృతులు అధికంగా ఉంటాయి. రక్తం పెరగటానికి తోడ్పడే ఇనుము ,క్యాల్షియం బి మిటమిన్లు ఉంటాయి. ఆరోగ్యానికి మేలు చేసే చిరు ధాన్యాలలో సజ్జలు స్పెషల్ ఫైబర్, మెగ్నీషియం పొటాషియం, జింక్ వంటి పోషకాలు సజ్జలలో పుష్కలంగా ఉంటాయి. అన్ని చిరు ధాన్యాలలో కెల్ల అధిక పోషకాలు సజ్జలలో ఉంటాయి..వీటిని ఆహారంలో చేర్చుకోవడం వలన జీర్ణశక్తి మెరుగుపడుతుంది. సజ్జలను ఆహారంలో చేర్చుకుంటే మల బద్ధకం సమస్య ఉన్నవారికి ఉపశమనం కలుగుతుంది. అలాగే గుండె సంబంధిత వ్యాధులను అరికడుతుంది గుండె జబ్బుల ప్రమాదం రాకుండా సజ్జలు కాపాడుతాయి. డయాబెటిస్ ఉన్న వారికి సజ్జలు సూపర్ ఫుడ్ రక్త ప్రసరణలో గ్లూకోజ్ ను నిదానంగా విడుదల అయ్యేలా చేస్తాయి సజ్జలు. రక్తపు చక్కర స్థాయిలను ఆకస్మికంగా పెరగకుండా సజ్జలు అరికడతాయి. ఇవి మధుమేహం వున్న వారికి లేదా మధుమేహం బారిన పడే అవకాశాలు ఉన్న వ్యక్తులకు మంచి ఆహారం. సజ్జలు మధుమేహం బారిన పడకుండా కాపాడతాయి. సజ్జలను అన్నంగా, సజ్జల జావగా, ఇడ్లీ, దోశ వంటివి చేసుకుని కూడా తీసుకోవచ్చు. ముఖ్యమైన సిరి ధాన్యం కొర్రలు ఇక చిరుధాన్యాలలో మరో ముఖ్యమైన ఆహారంగా కొర్రలు చెప్పవచ్చు. కొర్రలలో ప్రోటీన్, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు మరియు ఖనిజాలు సమపాళ్ళలో ఉండి ఆహారంలో భాగంగా తీసుకున్న వారికి మేలు చేస్తాయి. కొర్రలతో తినేవారికి బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. మధుమేహం,ఊబకాయం లాంటివి అస్సలు దరిచేరవు. ఊబకాయం, డయాబెటిస్ కు కొర్రలతో చెక్ బరువుని తగ్గించడంలో సహాయపడుతుంది. కోలన్ క్యాన్సర్ తో పాటు చాలా రకాల క్యాన్సర్ లను రాకుండా అరికడుతుంది .రక్తంలో చక్కెర స్థాయిలను అరికడుతుంది.

మార్కెట్

తగ్గనున్న వంటనూనెల ధరలు!
క్రూడ్‌పై దిగుమతి సుంకాన్ని 10 శాతం తగ్గించిన కేంద్రం

న్యూఢిల్లీ : వంటనూనెల ధరలు మరింత తగ్గబోతున్నాయి. క్రూడ్ పామాయిల్, క్రూడ్ సోయబిన్ ఆయిల్, క్రూడ్ సన్‌ఫ్లవర్ నూనెలపై దిగుమతి సుంకాన్ని 10 శాతం వరకు తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. దీంతో దేశీయంగా వంటనూనెల రిటైల్ ధరలు మరింత తగ్గనున్నాయి. ఈ మూడు వంటనూనెలపై గతంలో 20 శాతం దిగుమతి సుంకాన్ని వసూలు చేసిన కేంద్రం..తాజాగా దీనిని 10 శాతానికి దించింది. దేశీయంగా వినియోగిస్తున్న వంటనూనెల్లో 50 శాతం దిగుమతులపై ఆధారపడుతున్నది. 2023–24 ఆర్థిక సంవత్సరంలో భారత్‌లో 159.6 లక్షల టన్నుల వంటనూనెలను దిగుమతి చేసుకున్నది. వీటి విలువ రూ.1.32 లక్షల కోట్లు. వంటనూనెల దిగుమతులపై తగ్గించిన దిగుమతి సుంకం వెంటనే అమలులోకి వచ్చిందని తెలిపింది. ఈ మూడు వంటనూనెలపై దిగుమతి సుంకం(బేసిక్ కస్టమ్ డ్యూటీ, ఇతర చార్జీలు) కలుపుకొని మొత్తంగా 27.5 శాతం వసూలు చేస్తుండగా, తాజా నిర్ణయంతో 16.5 శాతానికి దిగొచ్చింది. కానీ, రిఫైన్డ్ ఆయిల్‌పై వసూలు చేస్తున్న 32.5 శాతం దిగుమతి సుంకాన్ని యథాతథంగా ఉంచింది. వంటనూనెలపై దిగుమతి సుంకాన్ని తగ్గిస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని ఇండియన్ విజిటేబుల్ ఆయిల్ ప్రొడ్యుసర్స్ అసోసియేషన్ స్వాగతించింది. పెంచమంటే..తగ్గించారు.. దిగుమతి చేసుకునే వంటనూనెలపై దిగుమతి సుంకాన్ని పెంచాలని కోరితే..కేంద్ర ప్రభుత్వం మాత్రం తగ్గించిందని ఎస్ఈఏ ప్రెసిడెంట్ మెహతా అస్థానా ఆందోళన వ్యక్తంచేశారు. దేశీయ ప్రాసెసింగ్ సంస్థలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో దిగుమతి సుంకాన్ని 40 శాతానికి పెంచాలని గతంలోనే కేంద్రాన్ని కోరినప్పటికీ ప్రస్తుతం దీనిని 10 శాతానికి దించడం సబబుకాదని విమర్శించారు.

జూన్‌లో బ్యాంకులు పది రోజులు బంద్..!
ఏయే రోజుల్లో సెలవులు ఉన్నాయంటే..?

%దీఘఅని ఎశీశ్రీఱుఘుఎం ఱఅ జీబఅవ% ఎ జూన్ మాసంలో పది రోజుల పాటు బ్యాంకులు మూతపడనున్నాయి. ఈ మేరకు సెలవుల జాబితాను ఆర్‌బీఐ విడుదల చేసింది. ప్రతి నెలా బ్యాంకులకు సెలవులు ఉండే విషయం తెలిసిందే. ఏవైనా ఆర్థిక సంబంధిత పనుల కోసం వెళ్లేవారు ఏయే రోజుల్లో బ్యాంకులు పని చేస్తాయో.. సెలవులుంటాయో తెలుసుకోవడం మంచిది. సాధారణ సెలవులు, ప్రత్యేక రోజులు, పండుగలు కలుపుకొని 12 రోజుల సెలవులు రానున్నాయి. బ్యాంకులు మూసి ఉన్నా మొబైల్, ఇంటర్‌నెట్ బ్యాంక్, యూపీఐ సర్వీసులు నిరంతరాయంగా పని చేయనున్నాయి. డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేసేందుకు వీలుంటుంది. నగదు ఉపసంహరణ కోసం ఏటీఎంలు అందుబాటులో ఉండనున్నాయి. పలు బ్యాంకులు క్యాష్ డిపాజిట్ కోసం మెషిన్స్ సైతం అందుబాటులోకి తీసుకువచ్చాయి. వీటితో అకౌంట్‌లో డబ్బులు చేసుకునే వీలున్నది. పలుసేవల కోసం బ్యాంకులకు వెళ్లే అవసరం ఉంటుంది. అలాంటి సమాచారం సెలవుల గురించి సమాచారం ఉంటే.. ముందస్తుగానే పనులు చేసుకునే వీలు కలుగుతుంది.

బ్యాంకుల సెలవుల జాబితా..

జూన్ 1 : ఆదివారం సందర్భంగా హాలీడే. జూన్ 6 : బక్రీద్ నేథ్యంలో కేరళలో బ్యాంకులకు హాలీడే. జూన్ 7 : బక్రీద్ సందర్భంగా దేశవ్యాప్తంగా సెలవు. గుజరాత్, సిక్కి, కేరళ, అరుణాచల్‌ప్రదేశ్‌లో బ్యాంకులు ఓపెన్. జూన్ 8 : ఆదివారం సందర్భంగా సెలవు. జూన్ 11 : సంత్ కబీర్ జయంతి. సిక్కిం, మేఘాలయలో బ్యాంకులు బంద్. జూన్ 14 : రెండోశనివారం సందర్భంగా హాలీడే. జూన్ 15 : ఆదివారం సందర్భంగా సెలవు. జూన్ 22 : ఆదివారం సందర్భంగా హాలీడే. జూన్ 27 : జగన్నాథ రథయాత్ర సందర్భంగా ఒడిశా, మణిపూర్‌లో సెలవులు. జూన్ 28 : నాల్గో శనివారం సందర్భంగా దేశవ్యాప్తంగా బ్యాంకులు బంద్. జూన్ 29 : ఆదివారం సందర్భంగా హాలీడే. జూన్ 30 : శాంతి దినోత్సవం సందర్భంగా మిజోరాంలో హాలీడే.

ఎస్బీఐ అమృత్ వృష్టి.. ఆకర్షణీయ వడ్డీతో ప్రత్యేక ఫిక్స్‌డ్ డిపాజిట్

ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) ఈ నెల 1 నుంచి తమ పాపులర్ ఫిక్స్‌డ్ డిపాజిట్ (ఎఫ్‌డీ) పథకం అమృత్ కలశ్‌ను ఆపేసింది. అయితే మరో ప్రత్యేక ఎఫ్‌డీ అమృత్ వృష్టిని కొనసాగిస్తున్నది. ఇందులో డిపాజిట్‌దారులకు మరింత వడ్డీ ఆదాయం లభిస్తుండటం విశేషం. దీని కాలపరిమితి 444 రోజులు. రెగ్యులర్ ఇన్వెస్టర్లకు వార్షిక వడ్డీరేటు 7.25 శాతం వర్తిస్తుంది. సీనియర్ సిటిజన్లకు మాత్రం 7.75 శాతం వడ్డీ వస్తుంది. ఇక 80 ఏండ్లు దాటినవారికైతే ఇది 7.85 శాతంగా ఉండటం గమనార్హం.

ప్యాట్రన్స్, వుయ్–కేర్

ఎస్బీఐ పరిచయం చేసిన కొత్త టర్మ్ డిపాజిట్ సదుపాయమే ఈ 'ప్యాట్రన్స్'. 80 ఏండ్లు, ఆపై వయసు కలిగినవారికే ఈ ప్రత్యేక ఎఫ్‌డీ అందుబాటులో ఉంటుంది. దీనిపై వార్షిక వడ్డీరేటు గరిష్ఠంగా 10 శాతం అందుకోవచ్చు. అలాగే 'వుయ్–కేర్' పేరిట 5–10 ఏండ్ల ఎఫ్‌డీలకు సీనియర్ సిటిజన్ల కోసం 7.50 శాతం వడ్డీనిస్తున్నది.

దర్శకత్వంలోకి నేహాశర్మ

చిరుత సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పింది నేహా శర్మ. ఈ సినిమా తర్వాత నేహా శర్మ పలు తెలుగు, హిందీ సినిమాల్లో నటించినా ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఇంప్రెస్ చేయలేకపోయాయి. అయితే నేహా శర్మ సినిమాలతో బ్రేక్ అందుకోలేకపోయినా ఏ మాత్రం నిరాశ చెందకుండా సోషల్ మీడియా ద్వారా అభిమానులతో టచ్‌లో ఉంటూ అందరిలో జోష్ నింపుతోంది. కాగా ఈ భామకు సంబంధించిన ఆసక్తికర వార్త ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. ఈ బ్యూటీ- ఇక డైరెక్టర్‌గా తన లక్‌ను పరీక్షించుకు నేందుకు రెడీ అవుతుంది. బాలీవుడ్ స్టార్ యాక్టర్ అజయ్ దేవ్‌గన్ నిర్మించనున్న పీరియాడిక్ క్రియేచర్ డ్రామాకు నేహాశర్మ దర్శకత్వం వహించనుందన్న వార్త ఇప్పుడు టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగ్రా మారింది. ఓ లీడింగ్ ఓటీ- టీ- ఎ÷-లాట్‌ఫాం భాగస్వామ్యంతో 1945 బ్యాక్ డ్రాప్‌లో సాగే కథ నేపథ్యంలో రాబోయే సినిమాను నేహాశర్మ డైరెక్ట్ చేయనుందంటూ బీటౌన్‌లో కథనాలు రౌండప్ చేస్తున్నాయి.మరి అజయ్ దేవ్‌గన్ టీ-ం ఎలాంటి కథను రెడీ చేసిందనేది ప్రస్తుతానికి సస్పెన్స్‌లో ఉండగా.. గ్లామర్ డాళ్ నేహా శర్మ దర్శకత్వం వహిస్తుందన్న వార్తలతో సినిమాపై క్యూరియాసిటీ- అమాంతం పెరిగిపోతుంది. సిద్ధాంత్ చతుర్వేది, మోహిత్ రైనా లీడ్ రోల్స్‌లో నటించనున్న ఈ మూవీ ప్రీ ప్రొడక్షన్ పనులు కొనసాగుతున్నాయి. ఈ ఏడాది అక్టోబర్ నుంచి రెగ్యులర్ షూటింగ్ షురూ కానున్నట్టు- సమాచారం. మేకర్స్ ఈ చిత్రాన్ని 2026లో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారట. ఇక హీరోయిన్‌గా సరైన బ్రేక్ అందుకోలేకపోయిన నేహాశర్మ దర్శకురాలిగా మంచి సక్సెస్ అందుకోవాలని అందరూ విష్ చేస్తున్నారు.

ఓటీటీలోకి విజయ్ కొడుకు తొలి సినిమా..

సందీప్ కిషన్ 'సిగ్మా' స్ట్రీమింగ్ ఎప్పుడంటే?

తమిళ స్టార్ హీరో విజయ్ తనయుడు జాసన్ సంజయ్ దర్శకుడిగా పరిచయమైన చిత్రం 'సిగ్మా'. టాలీవుడ్ నటుడు సందీప్ కిషన్ హీరోగా నటించిన ఈ సినిమా అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదలైంది. అయితే, ప్రేక్షకుల నుంచి ఆశించిన స్థాయిలో స్పందన రాబట్టలేకపోయింది. ఇప్పుడు ఈ చిత్రం డిజిటల్ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. తాజాగా ఈ సినిమా ఓటీటీ విడుదల తేదీ ఖరారైంది. 'సిగ్మా' సినిమా ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో అక్టోబర్ 30 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని నెట్‌ఫ్లిక్స్ అధికారికంగా ప్రకటించింది. తమిళంతో పాటు తెలుగు భాషల్లోనూ ఈ సినిమాను వీక్షించవచ్చని వెల్లడించింది. దీంతో థియేటర్లలో ఈ చిత్రాన్ని చూడలేకపోయిన ప్రేక్షకులు ఓటీటీలో చూసేందుకు ఆసక్తి చూపుతున్నారు. సినిమా థియేటర్లలో విడుదలైనప్పుడు ఆశించిన స్థాయిలో విజయాన్ని అందుకోకపోయినా, ఓటీటీలో మాత్రం మంచి రెస్పాన్స్ వచ్చే అవకాశాలు ఉంటాయి. ముఖ్యంగా కొత్త కథాంశాలు, విభిన్నమైన సినిమాలను ఇంట్లోనే చూసేందుకు ఇష్టపడే ప్రేక్షకులకు 'సిగ్మా' మరో ఎంపికగా నిలవనుంది. తమిళ అగ్ర కథానాయకుడు విజయ్ తనయుడు జాసన్ సంజయ్ ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయమయ్యారు. ఆయన తొలి చిత్రమే కావడంతో విడుదలకు ముందు నుంచే 'సిగ్మా'పై కొంత ఆసక్తి నెలకొంది. సందీప్ కిషన్ ప్రధాన పాత్రలో నటించడంతో తెలుగు ప్రేక్షకుల్లోనూ ఈ సినిమాపై అంచనాలు ఏర్పడ్డాయి. ఈ చిత్రాన్ని లైకా ప్రొడక్షన్స్ నిర్మించింది. ఫరియా అబ్దుల్లా కథానాయికగా నటించగా, తమన్ సంగీతాన్ని అందించారు. నటీనటులు, సాంకేతిక బృందం కలయికతో రూపొందిన ఈ చిత్రం థియేటర్లలో మాత్రం ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయింది. కొన్ని సినిమాలు థియేటర్లలో పెద్దగా ఆదరణ పొందకపోయినా, డిజిటల్ వేదికల్లో ప్రేక్షకుల నుంచి మంచి స్పందన అందుకున్న సందర్భాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో 'సిగ్మా'కు కూడా ఓటీటీ విడుదల కీలకంగా మారింది. సినిమా కథ, నటీనటుల ప్రదర్శన, దర్శకుడిగా జాసన్ సంజయ్ పనితీరుపై ప్రేక్షకులు తమ అభిప్రాయాలను వెల్లడించే అవకాశం ఉంది.అక్టోబర్ 30 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో అందుబాటులోకి రానున్న 'సిగ్మా' తెలుగు, తమిళ ప్రేక్షకులను ఎంతవరకు ఆకట్టుకుంటుందో చూడాలి.

శ్రీవారిని దర్శించుకున్న నాగచైతన్య దంపతులు

తిరుమల శ్రీవారిని సినీ ప్రముఖులు దర్శించుకున్నారు. గురువారం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో అక్కినేని నాగచైతన్య, శోభిత దంపతులు స్వామివారి సేవలో పాల్గొన్నారు. తితిదే అధికారులు వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు- చేశారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో నాగచైతన్య దంపతులకు పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. సినీ దర్శకుడు తివిక్రమ్ శ్రీవారిని దర్శించుకున్నారు.



విశ్వంభర మరోమారు వాయిదా

వచ్చే ఏడాదికి మార్చినట్లు చిరు వెల్లడి

మెగాస్టార్ చిరంజీవి హీరోగా రూపొందుతున్న చిత్రం 'విశ్వంభర' సినిమాకు వశిష్ఠ దర్శకత్వం వహిస్తుండగా, చిత్రంపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఈ చిత్రం ఇప్పటికే చాలా సార్లు వాయిదా పడింది. వాస్తవానికి 2025 సంక్రాంతికే ఈ సినిమా రిలీజ్ కావల్సి ఉన్నా సమ్మర్‌కి పోస్ట్ పోన్ చేశారు. అయితే ఇప్పటికే మూవీకి సంబంధించి విడుదలైన గ్లింప్స్ కి నెగిటివ్ రెస్పాన్స్ వచ్చింది. ముఖ్యంగా వి.ఎఫ్.ఎక్స్ గురించి చాలా నెగిటివ్ కామెంట్స్ వినిపించాయి. దీంతో నిర్మాతలు క్వాలిటీ- విషయంలో కాంప్రమైజ్ కాకూడదు అని భావించి మూవీని అత్యద్భుతంగా తీర్చిదిద్దుతున్నారు. క్వాలిటీ- ఔట్‌పుట్ తోనే సినిమాని జనాల్లోకి వదలాలని భావించారు చిత్ర బృందం. కొద్ది సేపటి క్రితం యూవీ క్రియేషన్ చిన్న వీడియోని విడుదల చేయగా, ఇందులో చిరంజీవి ఆసక్తికర విషయాలు తెలియజేశారు. మూవీ ఆలస్యానికి కారణం మీకు అత్యున్నత ప్రమాణాలతో, బెస్ట్ క్వాలిటీతో మూవీని మన ముందుకు తీసుకురావాలనే చిత్ర బృందం ఇంత సమయం తీసుకుంటుందని చిరంజీవి అన్నారు. ఇది చందమామ కథలాగా సాగిపోయే అద్భుతమై కథ. చిన్న పిల్లలతో పాటు- పెద్దవాళ్లలో ఉండే చిన్న పిల్లలకి ఈ సినిమా బాగా నచ్చుతుంది అని చిరంజీవి అన్నారు. ఇక మూవీని 2026 సమ్మర్‌కి విడుదల చేయనున్నట్టు చిరంజీవి స్వయంగా చెప్పుకొచ్చారు. మూవీ విషయానికి వస్తే.. ఈ చిత్రం భారత పురాణాల ఆధారంగా రూపొందుతున్న ఫాంటసీ యాక్షన్ అడ్వెంచర్. 'మన పురాణాల ప్రకారం మొత్తం 14 లోకాలు ఉన్నాయని చెబుతారు. యమలోకం, పాతాళం, స్వర్గం వంటి వాటి వరకు సినిమాల్లో చాలామంది చూపించారు. కానీ 'విశ్వంభర'లో ఆ 14 లోకాలకు మూలమైన 'సత్యలోకాన్ని' చూపించబోతున్నాం అని ఇటీవల దర్శకుడు చెప్పుకొచ్చారు. ఈ కథలో కథానాయకుడు ఆ లోకానికి ఎలా వెళ్తాడు? అక్కడి నుంచి కథానాయికను భూమిపైకి ఎలా తీసుకొస్తాడు? అన్న అంశం చుట్టూ సినిమా ఉంటుందని చెప్పాడు. ఇది ఒక రకమైన మిస్టిక్ యాత్రగా ఉంటుందని సమాచారం. ఈ సినిమా కోసం భారీ బడ్జెట్‌తో అద్భుతమైన సెట్స్ వేసి చిత్రీకరణ జరుపుతున్నట్టు- చిత్రబృందం వెల్లడించింది. ప్రతీ సన్నివేశం గొప్ప విజువల్ ఎఫెక్ట్స్‌తో కూడి ఉండేలా డిజైన్ చేస్తున్నారు. అందుకే ఇది చిరంజీవి కెరీర్‌లోనే అత్యంత విజువల్‌గా రిచ్ సినిమా అవుతుందని భావిస్తున్నారు. చిరంజీవికి జోడీగా త్రిష నటించగా, మరో కీలక పాత్రలో ఆషికా రంగనాథ్ కనిపించనున్నారు. యూవీ క్రియేషన్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నప్పటికీ, ఇది పాన్ ఇండియా స్థాయిలో తెలుగుతో పాటు- ఇతర భాషలలో కూడా విడుదల కానుంది.

హోటల్‌కు రమ్మన్న రాజకీయ నాయకుడు

మళయాల నటి ఆన్ జార్జ్ సంచలన ఆరోపణలు

మలయాళం ఫిల్మ్ ఇండస్ట్రీలో మహిళలపై లైంగిక వేధింపుల ఆరోపణలు ఇటీవలే తీవ్ర కలకలం రేపుతున్న విషయం తెలిసిందే. హేమ కమిటీ- నివేదిక తర్వాత పలువురు తారలు తమకు ఎదురైన అనుభవాలను ఒక్కొక్కటికగా బయట పెడుతున్నారు. తాజాగా మరో నటి , మాజీ జర్నలిస్ట్ రిని ఆన్ జార్జ్ ఓ యువ రాజకీయ నాయకుడిపై చేసిన ఆరోపణలు తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఓ యువ రాజకీయ నాయకుడు తన పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడంటూ రిని ఆన్ జార్జ్ ఆరోపించింది. ఫైవ్‌స్టార్ హోటల్‌లో రూమ్ బుక్ చేశాను రమ్మంటూ అభ్యంతరకరమైన సందేశాలు పంపిస్తూ వేధిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేసింది. ఈ మేరకు ఓ ఇంటర్వ్యూలో ఈ ఆరోపణలు చేసింది. అయితే, ఆ యువ నాయకుడు ఎవరన్నది మాత్రం చెప్పలేదు. పేరు, పార్టీ వంటి వివరాలు చెప్పేందుకు ఆమె నిరాకరించింది. అయితే, నటి ఆరోపణలతో కాంగ్రెస్ పార్టీని లక్ష్యంగా చేసుకుని కేరళలోని బీజేపీ తీవ్ర ఆరోపణలు చేసింది. ఆ యువ రాజకీయ నాయకుడు కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే రాహుల్ మంకూటిల్‌గా తెలిపింది. నటి ఆరోపణలతో పాలక్కాడ్ జిల్లాలోని ఎమ్మెల్యే కార్యాలయం వెలుపల నిరసనకు దిగింది.

Printed, Published & Owned by Dr. JBL, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S), RNI NO. APTEL/2006/19056